www.prajapaksham.in

PRAJAPAKSHAM ★★

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

సంపుటి 08, సంచిక: 134 | సోమవారం | 14-04-2025 | మహబూబ్‌నగర్ Published from: Mahabubnagar, Hyderabad, Khammam, Karimnagar పేజీలు: 12+8 | వెల రూ. 5.00





# జనరల్
STATE & REGIONAL NEWS

## నేడు జై భీమ్ ర్యాలీ
### పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి జూపల్లి కృష్ణారావు



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని సోమవారం బషీరాబాగ్‌లోని బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం నుండి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించే జైభీమ్ ర్యాలీ పోస్టర్‌ను హైదరాబాద్‌లో మంత్రి జూపల్లి కృష్ణారావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి, అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ డాక్టర్ మీసాల మల్లేశం, గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ వెంకటేష్ చౌహాన్, బిఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్, మాదిగ యూత్ జెఎసి రాష్ట్ర అధ్యక్షుడు నక్క మహేష్, మాదిగ జెఎసి నాయకుడు దేవరకొండ నరేష్, జోగు గణేష్, గుర్రం కోటేష్, ఆసిఫ్, మీసాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆ..ఎంపి పేరు చెప్పాలి

కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో కెటిఆర్‌కు మంత్రి పొన్నం సవాల్

### కెటిఆర్‌కు మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** కంచ గచ్చిబౌలి భూములకు సంబంధించి బిజెపి ఎంపి వెనకుండి ప్రభుత్వాన్ని నడిపిస్తున్నాడని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆరోపణలపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దమ్ముంటే ఆ..ఎంపి పేరు చెప్పాలని కెటిఆర్‌ను ఆయన ప్రశ్నించారు. ఉస్మానియా యూనివర్సిటీలో ఆదివారం జరిగిన బాబు జగ్జీవన్‌రామ్, జ్యోతి రావుపూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకల ముగింపు కార్యక్రమంలో మంత్రి పొన్నంప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. కంచ గచ్చిబౌలి భూములకు సంబంధించి ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. బిఆర్ఎస్, బిజెపి చేస్తున్న విమర్శలను ఈ సందర్భంగా తిప్పికొట్టారు. మాజీ మంత్రి కెటిఆర్ ఆరోపణలు అర్థరహితమని కొట్టిపారేశారు. కెటిఆర్ మాట్లాడేది ఆయనకే అర్థం కావడంలేదని అన్నారు. రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వస్తామని కెటిఆర్ కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. కంచ గచ్చిబౌలి భూములకు సంబంధించి బిజెపి ఎంపి వెనకుండి ప్రభుత్వాన్ని నడిపిస్తున్నాడన్న కెటిఆర్ ఆరోపణలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి నేతలు అవివేకంతో ఇష్టారీతిన మాట్లాడుతున్నారని మంత్రి పొన్నం విమర్శించారు. సిఎం మార్పుపై ప్రకటనలు చేస్తూ, వారి అవివేకాన్ని బయటపెట్టుకుంటున్నారని అన్నారు. ఒకవేళ సిఎంను మార్చాలని అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ ఎప్పుడో ప్రకటన చేసేవారని మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు. అంతకు ముందు సామాజిక సాధికారత ఉత్సవాల్లో భాగంగా విద్యార్థులకు పెట్టిన పలు విభాగాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఓయు విసి కుమార్ మొలుగరం, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ దేవసేన, ఒయు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నరేష్‌రెడ్డి, ఓఎస్డి ప్రొఫెసర్ జితేందర్ నాయక్, యుజిసి డీన్ ప్రొఫెసర్ లావణ్య పాల్గొన్నారు.

# సంక్షేమం, అభివృద్ధిలో..
# తెలంగాణ దేశానికి ఆదర్శం

పేదలకు సన్నబియ్యం అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే

రాజీవ్ యువ వికాసం పథకానికి రూ.9వేలు కోట్లు మంజూరు

### డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క



**ప్రజాపక్షం/మధిర :** సంక్షేమ పథకాలు, అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని, అన్ని రాష్ట్రాలు తెలంగాణ వైపు చూస్తున్నాయని డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క అన్నారు. ఆదివారం మధిర పర్యటనలో భాగంగా తన క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత పాలకులు 8లక్షల కోట్ల అప్పులతో రాష్ట్రాన్ని అప్పగిస్తే వాటన్నింటినీ సరిచేసుకుంటూ ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో తెలంగాణ ప్రభుత్వం ఎక్కడా వెనుకడుగు వేయడంలేదన్నారు. గత పాలకులు సన్నబియ్యం పంపిణీకి మంగళం పాడారని, గత ఉగాది నుంచి రాష్ట్రంలో 90లక్షల రేషన్ కార్డులు ఉన్న కుటుంబాలకు 2.85కోట్లు మంది లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని వివరించారు. ఇవే కాకుండా కొత్తగా రాబోతున్న రేషన్‌కార్డులతో కలిపి రాష్ట్రంలో ఒక కోటి రేషన్‌కార్డుదారులకు 3.10కోట్ల మంది లబ్ధిదారులకు సన్నబియ్యం అందించే కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. నిరుపేదలకు సన్నబియ్యం అందించేందుకు ప్రజా ప్రభుత్వం ప్రతి సంవత్సరం 13,523 కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు. పేద ప్రజల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న నిబద్ధత, అంకిత భావాన్ని ఈ పథకం తెలుపుతుందని అన్నారు. అదేవిధంగా సన్న బియ్యం సాగు చేసే రైతులకు బోనస్ కింద రాష్ట్ర ప్రభుత్వం రూ.2,675కోట్లు, రైతు రుణ మాఫీ కోసం 21వేల కోట్లు, రైతు భరోసాకు రూ.18వేల కోట్లు, వ్యవసాయ పంపుసెట్లకు 24గంటల ఉచిత విద్యుత్ కోసం రూ.12,500 కోట్లు ఖర్చు చేస్తుందని వివరించారు. అలాగే ఇప్పటికే 56వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని, మరో 30వేల ఉద్యోగాలు భర్తీ చేయనున్నట్లు తెలిపారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేసి జాబ్ క్యాలెండర్ విడుదల చేశామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాలు రాని నిరుద్యోగుల కోసం రూ.9వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం పథకంతో కొత్త స్వయం ఉపాధి పథకాలను చేపట్టినట్లు తెలిపారు.

జూన్ 2 నుండి 9 తేదీ వరకు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాల్లో శాంక్షన్ లెటర్లు ఇచ్చే కార్యక్రమం పూర్తి చేస్తామని తెలిపారు. నిరుద్యోగ యువత రాజీవ్ యువవికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ సిఎం కోరారు. ఈ సమావేశంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, హస్తకళల బోర్డు చైర్మన్ నాయుడు సత్యం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి

### మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి



**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి :** విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మహాత్మాగాంధీ యూనివర్సిటీలో జరుగుతున్న మహనీయుల జయంతి ఉత్సవాల 3వ రోజు ఆదివారం '21వ శతాబ్దంలో సామాజిక న్యాయ పునఃపరిశీలన' అనే అంశంపై జరిగిన సింపోసియం కార్యక్రమంలో హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ఆచార్యులు ఇ.వెంకటేశంలో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాజ్యాంగ మౌళిక లక్ష్యమైన స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం సాధనకు మహనీయుల భావజాలాన్ని పోరాట మార్గం ద్వారా పొందాలన్నారు.

సమాజంలో అనేక అపసవ్య ధోరణులలో మౌనం కాకుండా ప్రశ్నలుగా విద్యార్థులు ముందుకు రావాలన్నారు. ప్రపంచీకరణ, వినిమయతత్వం, పెట్టుబడిదారీ మాయాజాలంలో బతుకులు నానాటికీ దిగజారుతున్న క్రమం, సమాంతరంగా సామాజిక సంరక్షణ, ప్రోత్సాహకాలైన రిజర్వేషన్లు ఇతరత్రా పథకాలలో కోత మరింత దుర్బలత్వంలోకి నెట్టే అంశాలుగా గుర్తించాలన్నారు.

దక్షత, బాధ్యత, జవాబుదారీతనంతో పాలనను అందించే ప్రభుత్వాలను ఎన్నుకోవడంలో విద్యావంతుల పాత్ర కీలకమని, ప్రజాస్వామ్యంలో ప్రజలే నిజమైన హక్కుదారులన్న సత్యాన్ని గ్రామ గ్రామానికి చేర్చాల్సిన బాధ్యత అందరిపై ఉందని, అంబేద్కర్ స్ఫూర్తిగా అధ్యయనం, పోరాటాలు సమాంతరంగా ఉండాలని శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆచార్యులు ఇ.వెంకటేశం మాట్లాడుతూ పేదరికం కేవలం ఆర్థిక కోణంలో కాకుండా సామాజిక కోణంలో పరిశీలించి తగు పథకాలను రూపొందించాలని, సామాజిక పెట్టుబడి, మౌళిక వసతులు, ఆర్థిక వృద్ధి, పునఃపంపిణీ వనరుల సంపద అనే ఐదు అంశాలపై దృష్టి సారించాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఉపకులపతి ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్, సభాధ్యక్షులు కె.ప్రేమ్‌సాగర్, ఉత్సవాల కమిటీ చైర్మన్ కొప్పుల అంజిరెడ్డి, సభ్యులు మద్దిలేటి, శ్రీదేవి, అరుణప్రియ, కళబ్యూణి, వై.ప్రశాంతి, మారం వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అబద్ధాలు చెబుతున్న మంత్రి శ్రీధర్‌బాబు

### బిజెఎల్‌పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** హెచ్‌సియు భూముల అంశానికి సంబంధించి రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని బిజెఎల్‌పి నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి విమర్శించారు. బిజెఎల్‌పి కార్యాలయంలో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ హెచ్‌యుసి భూములపై రుణం తీసుకురావడానికి రూ.170కోట్లు కమీషన్ ఇచ్చారని ఆరోపించారు. నిన్న (శనివారం) నిన్నకాక మొన్న కూడా రూ.2వేల బాండ్స్ ద్వారా రుణాలు తెచ్చారన్నారు. మధ్యలో ఓ కంపెనీ వచ్చి వ్యాల్యూయేషన్ ఎకరాకు రూ.74కోట్ల నుండి రూ.53 కోట్లకు తగ్గించిందన్నారు. ప్రజాధనం రూ.170 కోట్ల కమీషన్ ఎలా ఇచ్చారో మంత్రి శ్రీధర్ బాబు చెప్పాలన్నారు. హెచ్‌సియు భూముల వ్యవహారంలో కెటిఆర్ హస్తం ఉన్నట్లు తమకు అనుమానంగా ఉందని ఆరోపించారు. అప్పు తీసుకోలేదని శ్రీధర్ బాబు పచ్చి అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. వెంటనే శ్రీధర్ బాబు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. మద్రాస్ చీకటి ఒప్పందంలో భాగంగానే బిఆర్ఎస్ కాంగ్రెస్, బిఆర్ఎస్ కలిసి బిజకెపిని బద్నాం చేయాలని చూస్తున్నాయని మహేశ్వర్‌రెడ్డి విమర్శించారు. హెచ్‌సియు భూములు అమ్ముకుంటున్న సిఎం రేవంత్ రెడ్డికి సహకరిస్తున్న బిజెపి ఎంపి ఎవరో చెప్పాలని ఏలేటి మహేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు.

# మరో సిలికాన్ వ్యాలీగా సైబరాబాద్

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** సైబరాబాద్ భవిష్యత్‌లో మరో సిలికాన్ వ్యాలీగా రూపాంతరం చెందనుందని నీటిపారుదల, పౌర సరఫరాల శాఖల మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. రోజు రోజుకూ విస్తరిస్తున్న హైదరాబాద్ నగరానికి అనుగుణంగా రియల్ ఎస్టేట్ రంగం విస్తరించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. సైబరాబాద్‌లోని నోవాటెల్‌లో ఆదివారం జరిగిన సైబరాబాద్ బిల్డర్స్ అసోసియేషన్ ప్రథమ వార్షికోత్సవ సభకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ రంగానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పూర్తిగా అండదండలందిస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. హైదరాబాద్, సైబరాబాద్‌లతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా విస్తరిస్తున్న నిర్మాణారంగానికి అనుగుణంగా ప్రభుత్వం చేయూతనందించనుందని తెలిపారు. రియల్ ఎస్టేట్ రంగం మందగించిందన్న ప్రచారం అవాస్తమని, హైదరాబాద్ నుండి సైబరాబాద్ వరకు జరుగుతున్న అభివృద్ధిలో నిర్మాణారంగంలో ఉన్న వారికి చేయూతనందించడమే ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి రాష్ట్రంలో అధికారంలో ఉండగా నిర్మాణరంగాన్ని ఏ విధంగా ప్రోత్సాహించిందో అన్నది జగద్వితమేనన్నారు. హైదరాబాద్‌లోని అంతర్జాతీయ రాజీవ్‌గాంధీ విమానాశ్రయం మొదలుకొని ఔటర్ రింగ్‌రోడ్, పి.వి నరసింహారావు ఎక్స్‌ప్రెస్ హైవే, మెట్రో రైలు నెట్ వర్క్ లతో పాటు మహానగరం ప్రజల దాహార్తిని తీర్చేందుకు గాను కృష్ణా, గోదావరి జలాశయాలను హైదరాబాద్‌కు తరలించింది కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే అన్నది విస్మరించ కూడదన్నారు. శరవేగంతో అభివృద్ధి చెందుతున్న మహానగరంలో అంతర్జాతీయ స్థాయిలో మౌలిక సదుపాయాల కల్పనకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఆధ్యాత్మిక సంస్కృతికి హైదరాబాద్ పెట్టింది పేరు అని, ఇక్కడ వ్యాపారాభివృద్ధికి ప్రపంచం నలుమూలల నుండి పారిశ్రామిక అభివృద్ధికి పెట్టుబడులు పెట్టేందుకు తరలి వస్తున్న దృష్ట్యా శాంతిభద్రతలు పరిరక్షణతో పాటు సామాజిక సమతుల్యత దెబ్బ తినకుండా ఉండేందుకు ప్రభుత్వం ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకుంటుందని చెప్పారు.

ఇంతటి మహానగరంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి గాను కృష్ణా, గోదావరి జలాలను రప్పించడానికి నిరంతరం శ్రమిస్తున్నామని ఇక్కడ తాగు నీటికి ఎటువంటి ఇబ్బంది ఉండబోదని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. అదే సమయంలో అమెజాన్, గూగుల్ వంటి అంతర్జాతీయ దిగ్గజాలు ఇక్కడ పెట్టుబడులు పెట్టాడాన్ని స్వాగతిస్తున్నామని, అయితే పెరుగుతున్న జనాభాకనుగుణంగా ట్రాఫిక్ రద్దీ నియంత్రణ చర్యలకు ఉపక్రమించినట్లు ఆయన తెలిపారు.

# రాధాకృష్ణ పలుకుల్లాలేవు..
# మోదీ పలుకులా ఉంది

### టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఎబిఎన్ టీవి ఛానల్‌లో ఆర్‌కె. పలుకులో రాహుల్ గాంధీ మీద వచ్చిన వ్యాసం కాంగ్రెస్ కార్యకర్తల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉందని టిపిసిసి అధ్యక్షుడు బి.మహేష్‌కుమార్‌గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎబిఎన్‌లో రాహుల్‌గాంధీ మీద వచ్చిన కథనంపై ఆయన స్పందించారు. ఈ మేరకు గాంధీభవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహేష్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ.. ఛానల్‌లో రాహుల్‌గాంధీపై వచ్చిన వ్యాసం ఆర్‌కె. పలుకులా కనిపించలేదని.. మోదీ పలుకులా కనిపించిందని ఎద్దేవ చేశారు. రాహుల్ గాంధీ తీరును రాధాకృష్ణ అర్థం చేసుకోకపోవడం బాధాకరమని అన్నారు. ఆర్‌కె. పలుకు ప్రామాణికం, ఆయనంటే తమకు గౌరవమేనన్నారు. ఆర్‌కె. వ్యాసంలో రాహుల్ గాంధీ మీద ఎందుకు అలా రాశారో అర్థం కావడం లేదన్నారు. పెద్దన్నలా రాహుల్ గాంధీకి వెన్నుదన్నులా నిలవాల్సిందిపోయి ఇలా చేయడం శ్రేయస్కరం కాదని హితవు పలికారు. సమాజ శ్రేయస్సు కోసం వ్యాసాలు రాసే ఆర్‌కె. రాహుల్ గాంధీ మీద ఇలాంటి రాతలు రాయడం, ఆర్‌కెతో ఏ శక్తులు రాయించారో దేవుడికే తెలియాలన్నారు. రాహుల్ గాంధీ మీద ఎవరి లబ్ధి కోసం వ్యాసం రాశారో తెలియదన్నారు. నెహ్రూ అంటే ఇండిపెండెంట్ ఇంటిగ్రేషన్ తరహాలో అభివృద్ధి పనులు చేశారన్నారు. 'గరీబ్ హఠావో' నినాదంతో ఇందిరా గాంధీ అభివృద్ధి పనులు చేశారని చెప్పారు. సోషల్ జస్టిస్ పేరుతో రాహుల్ గాంధీ కొట్లాడితే ఎక్కడ మిస్టేక్ జరిగిందో అర్థం కావడం లేదన్నారు. రాహుల్ గాంధీ కార్పొరేట్స్ సెక్టార్‌కి వ్యతిరేకం కాదన్నారు. కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతం సమానత్వం అని తెలిపారు. జీసస్ క్రైస్ట్ కంటే ఎక్కువ రాహుల్ గాంధీ మీద రాళ్ళు పడ్డ సమానత్వం కోసం కృషి చేస్తున్నారని గుర్తు చేశారు. రాహుల్ గాంధీకి పెద్దన్నలా సూచనలు చేయాల్సింది పోయి ఇలాంటి రాతలు రాయడం బాధాకరమన్నారు. ఆర్‌కె. వ్యాసం వెనక ఎవరున్నారో తెలియదు.. ఎవరి మెప్పు కోసం రాశారో ఆయన అంతరాత్మకు తెలియాలి అని అన్నారు. ఆర్‌కె. వ్యాసంతో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త మనోభావాలు దెబ్బతిన్నాయన్నారు. అణగారిన వర్గాల కోసం కుల సర్వే రాహుల్ గాంధీ కలలు కనడం తప్పా అని ప్రశ్నించారు. 42 శాతం రిజర్వేషన్ల కోసం కృషి చేసే రాహుల్ గాంధీ ఎలా తక్కువగా కనపడుతున్నారు అని నిలదీశారు. బిసిల రిజర్వేషన్లకు అడ్డుపడే మోదీ ఎందులో ఎక్కువగా కనిపిస్తున్నారో అర్థ కావడంలేదన్నారు. రాహుల్ గాంధీ జీవితం త్యాగాలమయమన్నారు. ప్రధాని పదవిని తిరస్కరించిన రాహుల్ కుటుంబం ఎందులో తక్కువగా కనిపిస్తుందో మీకే తెలియాలి అని పేర్కొన్నారు.

# వనజీవి రామయ్య జీవితం
# స్ఫూర్తిదాయకం



### మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** కోటి మొక్కలకుపైగా నాటి తన ఇంటిపేరునే వనజీవిగా మార్చుకున్న రామయ్య జీవితం స్ఫూర్తిదాయకమని రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఎంపి రామసహాయం రఘురాంరెడ్డితో కలిసి ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో గల పద్మశ్రీ వనజీవి రామయ్య పార్థివ దేహానికి నివాళులర్పించారు. అలాగే కుటుంబ సభ్యులను ఓదార్చి.. ప్రగాఢ సానుభూతిని వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు... వనజీవి రామయ్య మృతి చాలా దురదృష్టకరం, బాధాకరమని అన్నారు. రామయ్య మనకు కనిపించనంత దూరమయ్యారన్నారు. భౌతికంగా ఆయన మన మధ్యలో లేకపోయినప్పటికీ చేసిన సేవలు కలకాలం గుర్తుండిపోతాయన్నారు. ప్రభుత్వ పక్షాన, స్థానిక శాసనసభ్యునిగా తన పక్షాన వనజీవి ఆత్మ శాంతించాలని ఆ భగవంతుడిని కోరుకున్నారు. రామయ్య చేపట్టిన కార్యక్రమాలు యావత్తు దేశ ప్రజలు గౌరవించతగ్గవన్నారు. ఆర్థిక పరిస్థితులు సహకరించకపోయినా, ఒక పూట తిన్న,తినకపోయినా మొక్కలు పెంపకం కోసం పాటుపడ్డారన్నారు. గ్రామంలోనే కాకుండా చుట్టుపక్కల అటవీ భూములు, ప్రభుత్వ భూములు, ఎక్కడైతే మొక్కను నాటొచ్చో, ఆప్రాంతాల్లో మొక్కలు నాటి పచ్చదనం సృష్టించారన్నారు. వనజీవి రామయ్యకు చిరకాల కోరికలు ఉన్నాయని కటుంబ సభ్యులు తెలిపారని, సాధ్యాసాధ్యాలు పరిశీలించి, సిఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడి వాటన్నింటినీ నెరవేర్చడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీదత్, రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్‌రెడ్డి, సిపిఐ జిల్లా సహాయకార్యదర్శి దండి సురేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్ది మల్లారెడ్డి, ధరావత్ రామ్మూర్తినాయక్, పలు పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# సన్నబియ్యం పంపిణీ నిరుపేదలకు కొండంత భరోసా

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రేషన్ కార్డుల సన్న బియ్యం పంపిణీ నిరుపేదలకు లబ్ధిదారులకు ఆర్థికంగా కొండంత భరోసాను ఇస్తున్నది. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో ఇంత కాలం అక్రమార్కుల పాలైన ప్రజాధనం సద్వినియోగం కానుంది. మరోవైపు రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం లభించడం ద్వారా మార్కెట్‌లో కూడా సన్న బియ్యం ధరలు దిగివచ్చే అవకాశం ఉంది. తద్వారా రేషన్ కార్డులు లేని వారు సైతం మార్కెట్‌లో తక్కువ ధరలకు సన్న బియ్యం అందుబాటులోకి వచ్చి ప్రయోజనం చేకూరనుంది. ఒక మాటలో చెప్పాలంటే సన్నబియ్యం పంపిణీ నిర్ణయం పేద, సామాన్య, మధ్య తరగతి ప్రజలకు మూడు విధాలుగా ప్రయోజనం చేకూర్చే 'ట్రిబుల్ షూటర్'గా మారనుందనడంలో సందేహం లేదు. రాష్ట్రంలో గత ఏడాది కాలంగా ఎప్పుడూ లేని విధంగా బియ్యం ధరలకు రెక్కలు వచ్చాయి.



ముఖ్యంగా సన్న బియ్యం ధరలు ప్రస్తుతం ఆకాశంలో విహరిస్తున్నాయి. ఇందుకు దొడ్డు బియ్యానికి ఆదరణ తగ్గడమే కారణం. మరోవైపు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి రేషన్ కార్డుల ద్వారా లబ్దిదారులకు ఒక్కరికి 6 కిలోల చొప్పున ఉచితంగా దొడ్డు బియ్యం అందిస్తున్నప్పటికీ వాటిని 20 శాతం మంది కూడా వినియోగించడం లేదు. అలా రేషన్ దుకాణాల్లో తీసుకోగానే ఇలా కిలో రూ.10ల చొప్పున బ్లాక్ మార్కెటీర్ల చేతుల్లోకి మారుతున్నాయి. తిరిగి లబిద్దారులు సన్న బియ్యాన్ని కిలో రూ. 50 నుంచి రూ. 70లు వెచ్చించి కొనుగోలు చేస్తున్నారు. దీంతో దొడ్డు బియ్యాన్ని కోనుగోలు చేసి సన్న బియ్యంగా మారుస్తున్న అక్రమార్కులు కోట్లాది రూపాయలకు పడగలెత్తుతున్నారు. కాగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అప్పు లు చేసి మరీ సబ్సిడీ రూపంలో వేల కోట్ల రూపాయలను వెచ్చిస్తుండడంతో వాటి భారం తిరిగి ప్రజలపైనే పడుతోంది. ఇదే క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం పంపిణీ నిర్ణయం సర్వ రోగ నివారణకు ఓ మందులా మారిందని ప్రజలలో చర్చ జరుగుతున్నది.

| రాష్ట్రంలో రేషన్‌కార్డులు, లబ్ధిదారుల వివరాలు: | |
|---|---|
| మొత్తం రేషన్ కార్డుల సంఖ్య | 89.96 లక్షలు |
| లబ్ధిదారుల సంఖ్య | 2.82 కోట్లు |
| ప్రతినెల బియ్యం పంపిణీ | 179246.506 మెట్రిక్ టన్నులు |
| రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో రేషన్ కార్డుల సంఖ్య | 35.43 లక్షలు |
| లబ్ధిదారుల సంఖ్య | 89.95 లక్షలు |
| అందిస్తున్న బియ్యం | 7,1519.098 మెట్రిక్ టన్నులు |
| కేంద్ర ప్రభుత్వం పరిధిలో రేషన్ కార్డులు | 54.66 లక్షలు |
| లబ్ధిదారుల సంఖ్య | 191.696 లక్షలు |
| ప్రతి నెల ఇస్తున్న బియ్యం | 107,710,010 మెట్రిక్ టన్నులు |

**ప్రభుత్వ నిర్ణయం పేదలకు ఆర్థిక భరోసా**

రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చాలీచాలని కూలీలతో జీవితాలను నెట్టుకువస్తున్న అసంఘటిత కార్మికులతో పాటు నిరుపేదలకు ఆర్థిక భరోసా కానుంది. రేషన్ కార్డు ద్వారా ప్రతినెల సగటున ఓ కుటుంబ 20 నుంచి 30 కిలోల పైచిలుకే ఉచితంగా బియ్యం పొందుతున్నారు. అయితే ఈ బియ్యం తినే పరిస్థితుల్లో లేకపోతుండడంతో తప్పని పరిస్థితుల్లో వారు బహిరంగ మార్కెట్ నుంచి కిలోకు రూ.50 నుంచి రూ.70వరకు వెచ్చిస్తున్నారు. సగటున ఓ కుటుంబానికి నెలకు 25 కిలోల బియ్యం అవసరమైన రూ.1250ల నుంచి రూ.1800వరకు ఖర్చు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఉచితంగా సన్నబియ్యం ఇస్తుండడంతో ఈ డబ్బులన్నీ పేదల కుటుంబానికి ఆదా కానున్నాయి. తద్వారా ప్రతి కుటుంబానికి ప్రతి ఏటా రూ.15 వేల నుంచి రూ.20 వేల వరకు డబ్బులు మిగలనున్నాయి.

**రైతులకు సైతం మేలు**

సన్నబియ్యం పంపిణీ పథకంతో రైతులకు సైతం మేలు కలగనుంది. రాష్ట్రంలో 95 శాతం మంది రైతులకు రేషన్ కార్డులు ఉన్నాయని, అయితే ఇంత కాలం లబ్ధిదారులకు దొడ్డు బియ్యం పంపిణీ చేస్తుండడంతో దొడ్డు వడ్లు పండించే రైతులు తమ తిండి కోసం ప్రత్యేకంగా సన్న రకం వడ్లను పండించుకునేవారు. సన్న వడ్లను సాగు చేసేవారు కొంత పంటను తమ కోసం ఉంచుకునేవారు. అయితే ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయనుండడంతో ఇక మీదట పూర్తి పంటను నిర్భయంగా అమ్ముకోవచ్చని రైతులు అంటున్నారు. అంతేకాకుండా సన్న వడ్లకు ప్రభుత్వం క్వింటాల్‌కు రూ.500 బోనస్‌ను అందజేస్తుండడంతో వారికి డబుల్ దమాకా కానుంది.

**దిగిరానున్న బియ్యం ధరలు**

ప్రభుత్వం తీసుకున్న సన్నబియ్యం పంపిణీతో రాష్ట్రంలో బహిరంగ మార్కెట్‌లో సన్నబియ్యం ధరలు దిగిరానున్నాయి. రాష్ట్రంలో అందరూ సన్నబియ్యం వైపు మొగ్గు చూపడంతో మిల్లర్లు, బియ్యం దుకాణం దారులు కృత్రిమ కొరత సృష్టించి ధరలను ఒక్కసారిగా పెంచేశారు. రాష్ట్ర జనాభాలో 80 శాతం మందికి రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా సన్న బియ్యం అందిస్తున్న నేపథ్యంలో మార్కెట్లో ఒక్కసారిగా సన్న బియ్యానికి డిమాండ్ తగ్గిపోనుంది. దీంతో ధరలు సైతం తగ్గుముఖం పట్టనున్నాయని ప్రజలు, వ్యాపారస్తులు అభిప్రాయపడుతున్నారు.

కిషన్‌చందర్ రచనలు-1
రూ॥ 200/-
పేజీలు: 220

నవచేతన పబ్లిషింగ్ హౌస్
ప్రతులకు:
నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ(నాగోల్),
హైదరాబాద్-68, ఫోన్: 29884454/53
Email ID: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
అబిడ్స్, బండ్లగూడ,
హిమాయత్‌నగర్ (హైదరాబాద్)
హన్మకొండ.

www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★★

సాహిత్యానికీ పరిమితులా!
సన్నబియ్యం పంపిణీ
నిరుపేదలకు కొండంత భరోసా
రాధాకృష్ణ పలుకుల్లా లేవు..
మోదీ పలుకులా ఉంది
లోపలి పేజీల్లో

సంపుటి 08, సంచిక: 134 | సోమవారం | 14-04-2025 | మహబూబ్‌నగర్ | Published from: Mahabubnagar, Hyderabad, Khammam, Karimnagar | పేజీలు: 12+8 | వెల రూ. 5.00



## భారీ విస్ఫోటనం

ఎపిలోని అనకాపల్లి బాణసంచా కేంద్రంలో పేలుడు

### 8 మంది దుర్మరణం

మరో 8 మందికి తీవ్రగాయాలు

మృతుల కుటుంబాలకు రూ.15 లక్షల పరిహారం

**కోటవురట్ల :** బాణసంచా తయారీ కేంద్రంలో జరిగిన భారీ పేలుడుకు 8 మంది దుర్మరణం చెందారు. మరో 8 మంది గాయపడ్డారు. ఈ దుర్ఘటన అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం కైలాసపట్నం గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం జరిగింది. గ్రామ శివారులో ఉన్న ఈ ఫ్యాక్టరీలో చాలాకాలంగా మందుగుండు సామగ్రి తయారు చేస్తున్నారు. వైద్య సిబ్బంది, పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కైలాసపట్నం గ్రామ శివారులో విజయలక్ష్మి ఫైర్‌వర్క్స్ పేరుతో కొంతకాలంగా మందు గుండు సామగ్రి తయారు చేస్తున్నారు. ఇందులో 15 మందికి పైగా కార్మికులు పనిచేస్తారు. యధావిధిగా ఆదివారం కూడా కార్మికులు బాణసంచా తయారు చేస్తుండగా భారీ విస్ఫోటనం సంభవించింది. ఈ ప్రమాదంలో తరువాయి 6లో

# 100 ఏళ్లు వినియోగించేలా భూ భారతి

## నేడు పోర్టల్‌ను ప్రారంభించనున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

- చట్టం విధివిధానాలు కూడా విడుదల
- మూడు జిల్లాల్లోని మూడు మండలాల్లో అమలులోకి
- సామాన్య రైతులకూ అర్థమయ్యేలా సరళంగా, పారదర్శకంగా పోర్టల్
- అధికారులకు సిఎం సూచన
- భూ సమస్యలు త్వరితగతిన పరిష్కారమయ్యేలా అత్యాధునికంగా పోర్టల్ రూపకల్పన
- భూ భారతి నిర్వహణ బాధ్యతను విశ్వసనీయ సంస్థకు అప్పగింత



ప్రజాపక్షం/హైదరాబాద్

రాబోయే వందేళ్ల వరకు వినియోగించుకునేందుకు వీలుగా ''భూ భారతి'' వెబ్‌సైట్ ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో 'భూ భారతి' చట్టం అమలుపైన అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిఎం సలహాదారు వేం.నరేందర్ రెడ్డి, నల్లగొండ ఎంపి రఘువీర్‌రెడ్డి, భూపరిపాలన ప్రధాన కమిషనర్ నవీన్‌మిట్టల్, సిఎంఒఎస్‌డి వేముల శ్రీనివాసులు, రెవెన్యూ శాఖ కార్యదర్శి జ్యోతి బుద్ధప్రకాష్, సిసిఎల్‌ఎ కార్యదర్శి మకరంద్ తదితరులు హాజరయ్యారు. భూ భారతి చట్టం అమలుతీరు, ఈ చట్టం అములపై ప్రజలలో అవగాహనను పెంచే విషయమై సిఎం చర్చించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ సామాన్య రైతులకు కూడా అర్థమైయ్యేలా 'భూ భారతి వెబ్ సైట్' సరళంగా, పారదర్శకంగా ఉండాలని అధికారుకలు సూచించారు. భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా అత్యాధునికంగా భూ భారతి వెబ్ సైట్‌ను రూపొందించాలని, భద్రతా పరమైన తరువాయి 6లో



'భూభారతి చట్టం' 2029 శాసనసభ ఎన్నికలకు మాకు రిఫరెండం లాంటిది. ధరణి తరహా రాత్రికి రాత్రే ఇద్దరు వ్యక్తులతో కలిసి చట్టాన్ని రూపొందించలేదు. ప్రజలు, మేథావులు, రెవెన్యూ, రైతుల అభిప్రాయాలు,సూచనలను దృష్టిలో పెట్టుకుని చట్టాన్ని రూపొందించాం. ధరణి ముసుగులో జరిగిన భూ అక్రమాలపై ఫోరెన్సిక్ ఆడిట్ చేయిస్తాం.
– మంత్రి పొంగులేటి

## భూ భారతి చట్టం భూముల భద్రత కోసమే

- భూముల పరిరక్షణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే
- ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు
- జూన్ 2 నాటికి సమస్యలను దాదాపు పరిష్కరిస్తాం
- పోర్టల్‌కు సంబంధించి ఆధునిక సాంకేతిక అభివృద్ధికి మూడు వారాల్లోగా టెండర్లు ఆహ్వానిస్తాం
- మే మొదటివారంలో గ్రామ రెవెన్యూ పాలన అధికారులను నియమిస్తాం
- మీడియా 'చిట్‌చాట్'లో రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

ప్రజాపక్షం/హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న 'భూభారతి' చట్టం ద్వారా ప్రజల భూములకు పూర్తి పరిరక్షిస్తామని రెవెన్యూ,గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భరోస నిచ్చారు.ప్రయోగాత్మకంగా ఈనెల 15 నుంచి నుంచి మూడు మండలాల్లో అమలు చేయబోతున్నామని, ఇందులో వచ్చిన ఫిర్యాదులు, ప్రజా సమస్యలను దాదాపుగా జూన్ 2వ తేదీ వరకు పరిష్కరిస్తామని, ప్రజాస్పందన, స్థానిక సూచనలు, క్షేత్రస్థాయి పరిస్థితులకు అనుగుణంగా అవసరతమైతే 'భూ భారతి'లో మార్పులు,చేర్పులు చేసి, ఆ తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తామని ప్రకటించారు. హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన చాంబర్‌లో జర్నలిస్టులతో ఆదివారం ఇష్టాగోష్టిగా మాట్లాడారు. రాష్ట్రంలో అందరి భూములకు భద్రత కల్పించడమే 'భూ భారతి చట్టం, భూభారతి పోర్టల్' ప్రధాన ధ్యేయమన్నారు. రాష్ట్రంలో రైతుల భూముల పరిరక్షణ బాధ్యత ఈ ప్రభుత్వానిదేనని,ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో తొలుత మూడు జిల్లాలలోని మూడు మండలాలలో ప్రయోగాత్మకంగా భూభారతి చట్టాన్ని అమలు తరువాయి 6లో

## 2 రోజులు వర్షాలు

ప్రజాపక్షం/హైదరాబాద్

రాష్ట్రంలో రెండురోజులు పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. ఆగ్నేయ మధ్యప్రదేశ్, పరిసర ప్రాంతాల్లో విదర్భ మీదుగా తెలంగాణ మధ్య ప్రాంతాల వరకు ఉపరితల ఆవర్తనం నుంచి ద్రోణి సగటున సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తు వరకు కొనసాగుతుందని చెప్పారు. కోస్తాంధ్ర, యానాం, మధ్య ప్రాంతాలు, పరిసర ప్రాంతాల్లో ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తు వరకు కొనసాగుతోందన్నారు. ఈ క్రమంలో తెలంగాణలో రాబోయే రోజుల్లో తేలికపాటి తరువాయి 6లో



05 భారత్ అమ్ముల పొదిలోకి లేజర్ వెపన్ సిస్టమ్..!
- విజయవంతంగా పరీక్షించిన డిఆర్‌డిఒ



05 ఆస్తి వివాదంలో దత్తత దస్తావేజును రద్దుచేసిన 'సుప్రీం'
- అలహాబాద్ హైకోర్టు ఉత్తర్వుపై జోక్యానికి నిరాకరణ
- కుమార్తెలను వారసత్వం నుంచి బహిష్కరించాలనే ఉద్దేశంతోనే దత్తత చర్యలు



05 మయన్మార్ సహా మూడు దేశాల్లో భూకంపం

12 డిండితోనే మునుగోడు సస్యశ్యామలం

## కాల్పులు విరమించాలి

- కగార్ పేరుతో ఎన్‌కౌంటర్ సరికాదు
- కేంద్ర ప్రభుత్వం నక్సల్స్‌తో చర్చలు జరపాలి
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని డిమాండ్
- బిజెపి దుష్ట పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపు

ప్రజాపక్షం/వరంగల్ ప్రతినిధి

కేంద్రం కాల్పులు విరమించి, మావోయిస్టులతో చర్చలు జరుపాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు పిలుపునిచ్చారు. ఆదివారం ఉమ్మడి వరంగల్ జిల్లా రాష్ట్ర సమితి సభ్యుల సమావేశం వరంగల్ శివనగర్ లోని సిపిఐ వరంగల్ జిల్లా కార్యాలయం తమ్మెర భవన్ లో నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టుల ఎన్ కౌంటర్ సరికాదని అన్నారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పెట్టుబడిదారి వర్గాలకు, కార్పొరేట్ శక్తులకు మేలు జరిగిందే తప్ప పేదలకు ఒరిగింది ఏమీ లేదన్నారు. కార్పొరేట్ వర్గాలకు వేలకోట్ల రాయితీ ఇస్తూ, పేదలపై పెను భారాలు మోపారని అన్నారు. ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తూ కార్పొరేట్ శక్తులకు అప్పనంగా అప్పగిస్తూ ప్రభుత్వ సంస్థలను నిర్వీర్యం చేస్తున్నారని ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించే విపక్షాలపై ఈడి, సిబిఐ, ఇసిలను ప్రయోగిస్తూ తరువాయి 6లో




## ఎస్‌సి వర్గీకరణకు నేడు జిఒ జారీ

- అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని విడుదల
- మొదటి కాపీ సిఎం రేవంత్‌రెడ్డికి అందజేత
- చట్టం అమలుచేస్తున్న మొదటిరాష్ట్రంగా తెలంగాణ అవతరణ
- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రకటన
- ఎస్‌సి వర్గీకరణపై మంత్రివర్గ ఉపసంఘం భేటీ

ప్రజాపక్షం/హైదరాబాద్



డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని సోమవారం నుంచి ప్రభుత్వం ఎస్‌సి వర్గీకరణ చట్టాన్ని అమలు చేయనుందని, ఎస్‌సి వర్గీకరణ మంత్రివర్గ ఉప సంఘం ఛైర్మన్, నీటి పారుదల, పౌర సరఫరాల మంత్రి కెప్టెన్ ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. ఇందుకు సంబంధించి నేడు (సోమవారం) ప్రభుత్వం జిఓను జారీ చేయనుందని, జిఓ మొదటి కాఫీ ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డికి అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. సచివాలయంలో ఎస్‌సి వర్గీకరణ మంత్రి వర్గ ఉప సంఘం తుది సమావేశం అదివారం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఉపకమిటీ సమావేశంలో వైస్ చైర్మన్ ,మంత్రి దామోదర్ రాజ నరసింహ, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, వన్‌మ్యాన్ కమిషన్‌కు నాయకత్వం వహించిన రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అక్తర్, సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, లా సెక్రటరీ తిరుపతి,ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 14 నుంచి ఎస్‌సి వర్గీకరణచట్టం అమల్లోకి రానుందని, ఇందుకు సంబంధించి సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన తర్వాత దేశంలోనే ఎస్‌సి ఉపవర్గీకరణను అమలు చేసిన మొట్టమొదటి రాష్ట్రంగా తెలంగాణ అవతరించనుందని తెలిపారు. జస్టిస్ షమీమ్ అక్తర్ కమిషన్ సిఫార్సుల ఆధారంగా అమలు మార్గ దర్శకాలను కమిటీ క్షుణ్ణంగా సమీక్షించి, జిఓ జారీ చేయడానికి తుది ఆమోదం తెలిపిందని ఆయన వెల్లడించారు. షెడ్యూల్ కులాలకు ప్రస్తుతం ఉన్న 15శాతం రిజర్వేషన్లను హేతుబద్ధీకరించడం ఈ చట్టం లక్ష్యమని చెప్పారు. ఇందులోభాగంగా 59 ఎస్‌సి ఉపకులాలను మూడు గ్రూపులుగా విభజించడం ద్వారా పరస్పర వెనుక బాటుతనం ఆధారంగా 3.288 శాతంగా ఉన్న అత్యంత వెనుకబడిన 15 కులాలను గ్రూప్ I, తరువాయి 6లో



## రైతు సంక్షేమ చట్టాలు సాధించేవరకూ విశ్రమించం

తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్యపద్మ

నాగపట్నంకు బయలుదేరిన ప్రచారజాత

ప్రజాపక్షం/హైదరాబాద్

రైతు సంక్షేమమే లక్ష్యంగా అమలు కావాల్సిన అన్ని చట్టాలను సాధించుకునే వరకు అఖిలభారత కిసాన్ సభ (ఎఐకెస్) విశ్రమించబోదని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ అన్నారు. అఖిల భారత కిసాన్ సభ అవిర్భావ దినోత్సం సందర్భంగా హైదరాబాద్‌లోని రాష్ట్ర కార్యాలయం వద్ద ఆదివారం ఎఐకెస్ జెండాను పశ్యపద్మ ఎగురవేశారు. అనంతరం తమిళనాడులోని నాగపట్నంలో ఈ నెల 15 నుంచి 17 తేదీ వరకు మూడు రోజుల పాటు జరగనున్న అఖిల భాతర కిసాన్ మహాసభ 30వ జాతీయ మహాసభలను జయప్రదం కాంక్షిస్తూ తెలంగాణ రాష్ట్ర రైతు నంఘం ఆధ్వర్యంలో తరువాయి 6లో

## మంత్రిగా నాకు అర్హత లేదా?



- బరాబర్ పదవి ఇవ్వాల్సిందే
- మునుగోడు అభివృద్ధి కోసమే కోరుతున్నా
- సహనం, ఓపిక పరీక్షించొద్దు
- కొందరు అడ్డుపుల్ల వేస్తున్నారు
- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు

ప్రజాపక్షం/చండూరు

అధిష్టానం ఇచ్చిన మాట ప్రకారం నాకు బరాబర్ మంత్రి పదవి ఇవ్వాల్సిందేనని మునుగోడు ఎంఎల్‌ఎ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదివారం నల్లగొండ జిల్లా చండూరులో జరిగిన చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక మండలి పదవి బాధ్యతల ప్రమాణస్వీకార కార్యక్రమానికి ఎమ్మెల్సీ సత్యంతో కలిసి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక మండలి చైర్మన్ దోటి నారాయణ ,వైస్ చైర్మన్ పోలు వెంకట్‌రెడ్డి డైరెక్టర్ల ప్రమాణస్వీకారం అనంతరం రాజగోపాల్‌రెడ్డి వారికి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలక మండలి సభ్యులు రైతులకు అండగా ఉండి రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. మునగోడు అభివృద్దే ధ్యేయంగా ఎక్కడ రాజీ పడకుండా నిర్విరామంగా పోరాటం చేస్తూ అభివృద్ధి చేస్తున్నాని అన్నారు. మంత్రి పదవి తరువాయి 6లో

## 150 పనిదినాలు రూ.400 కూలీ

ఉపాధి హామీ పథకం పనిదినాలు, వేతనం పెంపుపై పార్లమెంటుకు స్థాయి సంఘం సిఫార్సు



**న్యూఢిల్లీ :** ఉపాధిహామీ పథకం (మహాత్మాగాంధీ జాతీయ గ్రామీన ఉపాధి హామీ పథకం) సమర్థవంతమైన పనిచేస్తోందా? అనే విషయాన్ని మదింపు చేసేందుకు ఒక స్వతంత్ర సర్వే నిర్వహించాలని పార్లమెంటరీ స్థాయీ సంఘం తన నివేదికలో సిఫార్సు చేసింది. ఉపాధిహామీ పథకం కింద గ్రామీణ ప్రాంతాలలో కూలీలకు ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం100 రోజులు పనిహామీ ఇస్తోంది. ఐతే ఈ పనిహామీని 150 రోజులకు పెంచాలని స్థాయీసంఘం తన నివేదికలో పార్లమెంటుకు సిఫార్సు చేసింది. అదేవిధంగా రోజువారీ ఖర్చులు పెరిగాయనీ, ధరలు పెరిగాయనీ, అందుకు అనుగుణంగా వేతనాన్ని కూడా రోజుకు రూ.400లకు పెంచాలని తరువాయి 6లో

# సాహితీ విహారి

# సాహిత్యానికీ పరిమితులా!


సాహిత్యానికి కూడా పరిమితులు ఉంటాయా? ప్రత్యేకించి సామాజిక మార్పుకు శక్తివంతమైన సాధనంగా ఉపయోగపడే సాహిత్యం, ఈ క్రమంలోనే అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నదా? ఈ ప్రశ్నలకు సమాధానం 'అవును'. సాహిత్యం చాలా వరకూ అణగారిన వర్గాలకు లేదా విద్యకు నోచుకోనివారికి అంతగా అందుబాటులో ఉండదు. చాలా మందికి సాహిత్యాన్ని చదవడానికిగానీ లేదా ఆయా రచనలతో మమేకం కావడానికిగానీ అవకాశాలు లేకపోవచ్చు. కాబట్టి, సామాజిక మార్పును కోరే ప్రగతిశీల సాహిత్యం కూడా కొన్ని సందర్భాల్లో వారికి చేరకపోవచ్చు. మరో సమస్య ఆధిపత్య వ్యవస్థల తీరు. సాహిత్యాన్ని కూడా ఎక్కువగా ఆధిపత్య వ్యవస్థలే నేడు శాసిస్తున్నాయి. చైతన్యవంతమైన సాహిత్యం పేరుతో, వ్యక్తిగత ప్రయోజనాలు, లక్ష్యాలు, వాటిని చేరుకునే మార్గాలపై రచనలు వస్తున్నాయే తప్ప, సామమాజిక రుగ్మతులను ప్రశ్నించేవి చాలా తక్కువ. సంఘటిత శక్తిగా అణగారిన వర్గాలు ఎదిగే అవకాశాలు దాదాపుగా లేవనే చెప్పాలి. ఆధిపత్య వ్యవస్థలు సహజంగానే అణచివేత వైఖరులు బలోపేతం చేస్తాయి. కనీసం యథాతథ స్థితిని కొనసాగించడానికి ఇష్టపడతాయి. మూసరరాతలను శాశ్వతం చచేయడానికి, ఆధిపత్య కథనాలను బలోపేతం చేయడానికి ఈ వ్యవస్థలు నిరంతరం ప్రయత్నిస్తునే ఉంటాయి. ఆ చట్రం నుంచి బయటపడడానికి సైద్ధాంతిక విలువలు ఉండాలి. కర్తవ్యం పట్ల నిబద్ధత కావాలి. ఎంత మంది రచయితలకు ఈ లక్షణాలు ఉంటాయనేది ప్రశ్న. సామూహిక చర్యను ప్రేరేపించే సామర్థ్యం వేటలో సాహిత్యం కొన్ని పరిధుల్లో చిక్కుకొని పరిమితం కావచ్చు, సామూహిక సమీకరణకు స్ఫూర్తిదాయకంగా ఉంటుందా లేదా అన్నది పాఠకుల వ్యక్తిగత అభిప్రాయాలు, వారు స్వీకరించే విధానాలపై ఆధారపడి ఉంటుంది.సాహిత్యం వ్యక్తిగత మార్పును ప్రేరేపించగలిగినప్పటికీ, విస్తృత సామాజిక మార్పును నడిపించడానికి అది సరిపోకపోవచ్చు. అంతేగాక, సాహిత్యం అమూర్తంగా లేదా స్పష్టతలేకుండా ఉండవచ్చు. ఉదాహరణకు పాఠకులు తీసుకోవాల్సిన నిర్దిష్ట చర్యలు లేదా పరిష్కారాలను అందించడంలో సాహిత్య ప్రక్రియలు విఫలమవుతూ తరచు విఫలమవుతూ ఉంటాయి. సాహిత్యం అవగాహనను పెంచుతుంది... సహానుభూతిని ప్రేరేపిస్తుంది.... కానీ, పాఠకులకు అవసరమైన వ్యూహరచన సాధనంగా ఉపయోగపడే అవకాశాలు తక్కువ. మీడియా లేదా జనాదరణ పొందిన మాధ్యమాలలో వస్తున్న ఇతర కథనాలతో సాహిత్యం పోటీపడాల్సి రావచ్చు. ఈ పోటీ కథనాలు సాహిత్యం ప్రభావాన్ని తగ్గిస్తాయి. సామాజిక మార్పు సందేశాలను వినడం కష్టతరం చేస్తాయి. మరోవైపు, సాహిత్యం శక్తి గతిశీలత ద్వారా ప్రభావితమవుతుంది.




ఆధిపత్య సమూహాలు కథనాన్ని నియంత్రిస్తాయి. ప్రత్యామ్నాయ దృక్పథాలను అడ్డగిస్తాయి. ఇది ఆధిపత్య వ్యవస్థలను సవాలు చేసే లేదా సామాజిక మార్పును ప్రోత్సహించే సాహిత్య సామర్థ్యాన్ని పరిమితం చేస్తుంది. కొన్నిసార్లు సాహిత్యాన్ని దాని సందర్భం ద్వారా పరిమితం చేయాల్సి రావచ్చు. సామాజిక మార్పు సందేశాలు అవి రాసిన సమయం, ప్రదేశం ద్వారా ప్రభావితమవుతాయి. దీని వలన సాహిత్యం అన్ని సమయాల్లో... అన్ని ప్రాంతాల్లో ఒకే రీతిలో ఉండే అవకాశం లేదు. వివిధ సందర్భాలలో తత్సంబంధితంగా లేదా ప్రభావవంతంగా నిలవడం కష్టమవుతుంది. అయితే, కొన్ని పరిమితులు... మరికొన్ని సవాళ్లు ఉన్నప్పటికీ, సమాజానికి సాహిత్యం అవసరం ఎంతైనా ఉంది. ఇది కాదనలేని నిజం. ఒక రకంగా సమాజానికి సాహిత్యమే తరచు మార్గదర్శకం చేస్తుంది. సామాజిక మార్పుకు శక్తివంతమైన సాధనంగా ఉంటుంది. ఎప్పటికప్పుడు ఎదురయ్యే సమస్యలను అధిగమించి ముందుకు సాగుతూ ఉంటుందే తప్ప ఎప్పుడూ... ఎక్కడా నిలిచిపోదు.. అణగారిన వర్గాలు, విద్య అందుబాటులోని లేని వారికి కూడా అర్థమయ్యే రీతిలో వచ్చే సాహిత్యం మంచి ఫలితాలనిస్తుంది. కేవలం తమ మేధోశక్తిని ప్రదర్శించుకోవడానికి పడికట్టు పదాలతో, సంక్లిష్టమైన వ్యక్తీకరణ విధానాలతో సాహిత్యాన్ని సామాన్యుడికి దూరం చేసే విధానాలకు తెరపడాలి. అదే సమయంలో, సామాజిక మార్పును నడిపించడానికి సాహిత్యాన్ని క్రియాశీలత, విద్య, సమాజ నిర్వహణ వంటి ఇతర సాధనాలతో కలిపి ఉపయోగించాల్సిన అవసరం ఉంది. పాఠకులను కూడా సామాజిక మార్పు ప్రయత్నాలలో భాగస్వాములను చేయాలి. అందుకు, సాహిత్యాన్ని వారికి దగ్గర చేయాలి. ఈ మార్పులో అన్ని వర్గాల వారూ పాల్గొనడాన్ని సులభతరం చేస్తూ, వారికి నిర్దిష్ట చర్యలను సూచించాలి. వారి సమస్యలకు విస్పష్టమైన పరిష్కారాలను అందించాలి. నిజమైన రచయిత ఎప్పుడూ సామాజిక స్పృహను కలిగి ఉండాలి. అనేక రకాలుగా అణగారిన స్వరాలను తన అక్షరాల ద్వారా వినిపించగలగాలి. తన సాహిత్యం ద్వారా ఆధిపత్య కథనాలను సవాలు చేయాలి. ప్రత్యామ్నాయ దృక్పథాలను ప్రోత్సహించాలి. అప్పుడే పరిమితుల శృంఖలాలు ఛేదించుకొని, సంప్రదాయ కట్టుబాట్లను తెంచుకొని ప్రగతిపథంలో సాహిత్యం పరుగులు తీస్తుంది. పరిమితులు లేదా అడ్డంకులను అధిగమించి, సాహిత్యం విశ్వవ్యాపితం కావాలంటే, రచయితలకు చిత్తశుద్ధి ఉండాలి. మూస విధానాలను కట్టిపెట్టి, సామాజిక మార్పుపై దృష్టిపెట్టి సాహిత్యాన్ని సృష్టించాలి. శక్తి గతిశీలత గురించి తెలుసుకోవడం కూడా రచయిత ప్రధాన కర్తవ్యం. అంతేగాక, అవి కథనాన్ని ఎలా ప్రభావితం చేస్తాయో గ్రహించాలి. మరింత సమగ్రమైన, సమానమైన కథనాలను చెప్పడాన్ని చెప్పగలగాలి. సమాజంలోని అన్ని వర్గాలను ప్రగతిపథంవైపు అడుగులు వేసేలా ప్రోత్సహించడానికి కృషి జరగాలి. పరిమితులకు లొంగిపోయి, సాహిత్యానికి పరిధులు గీసుకొని, అందులోనే కొట్టుమిట్టాడే రచయితకు, తరతరాలుగా అణచివేతకు గురవుతున్నప్పటికీ నోరు తెరచి ప్రశ్నించలేని అణగారిన వర్గాలకు తేడా ఉండాలికదా? సవాళ్లను, పరిమితులను గురించి తెలుసుకవడమేకాదు.. వాటిని అధిగమించడానికి కృషి చేయాలి. అప్పుడే సామాజిక మార్పును నడిపించడానికి, న్యాయపరమైన, సమానమైన సమాజాన్ని ప్రోత్సహించడానికి సాహిత్యం ఒక శక్తివంతమైన సాధనంగా ఉపయోగపడుతుంది. అప్పుడే స్వరం లేని వారి స్వరమై సాహిత్యం ప్రకాశిస్తుంది. రచయితలు ఎప్పుడూ జ్వలించే హృదయాలతో, ప్రకాశవంతమైన ఆలోచనలతో ముందుకు సాగాలి. న్యాయం తరఫున నిలబడాలి. వారి రచనల స్వరాలు వ్యవస్థలను ప్రశ్నించాలి. ఆ ప్రశ్నలు స్పష్టంగా ప్రతిధ్వనించాలి. హక్కుల కోసం ప్రతి ఒక్కరూ చేయిచేయి కలిపి పోరాడే వాతావరణాన్ని సృష్టించే బాధ్యత రచయిత తీసుకోవాలి. సమానత్వం, స్వేచ్ఛ, ఎల్లలులేని హక్కుల కోసం పోరాడే ఆయుధంగా మారాలి. ఆధిపత్య శక్తులను. వ్యవస్థలను ధైర్యంగా ఢీకొట్టాలి... తరతరాల అణచివేత తెచ్చిపెట్టిన భయాందోళల నుంచి సామాన్యుడిని బయటకుతీసుకొచ్చి, అరాచకాలను ఎదుర్కొనే శక్తిసామర్థ్యాలను వారిలో పాదుగొలపాలి. ఇలాంటి రచయితలే సమస్యలకు ఎదురెళతారు. తమ సిద్ధాంతాలపై దృఢంగా నిలబడతారు. సమాజ పురోగతికి దోహదపడతారు. సాహిత్యం ఆయుధంగా సామాజిక మార్పులో తనదైన పాత్ర పోషించడానికి తమ భవిష్యత్తును పణంగా పెట్టిన రచయితలు ఉన్నారు. అయితే, వారి సంఖ్య పరిమితం కాకూడదు. సాహిత్యానికి కూడా ఎల్లలు ఉన్నాయని, పరిమితులకు లోబడే ముదుకు సాగుతుందని వాదిస్తూ కూర్చునేవారికంటే, మార్పును తీసుకొచ్చే ప్రయత్నాలు చేసేవారే సమాజానికి అవసరం. సామాజిక రుగ్మతల ఊబిలో కూరుకుపోయి... కట్టుబాట్ల ఒరవడిలో కొట్టుకుపోయి... మార్పులను ఆలోచించడానికి భయపడిపోయే రచయితల వల్ల ఎవరికి ప్రయోజనం? కలాలను కత్తుల్లాగా ఉపయోగిస్తేనే కదా రచయిత పదాల సత్తువ, ఇజాల నిజాలు బయటపడేది. ఏదిఏమైనా సాహిత్యానికి కొన్ని పరిమితులు... మరికొని సమస్యలు లేకపోలేదు. వాటిని అధిగమించడమే నిజమైన సాహిత్యం అనిపించుకుంటుంది. పరిమితుల ఎల్లలు రచయితలకు ప్రతిబంధకాలు కాకూడదు. సామాజిక కట్టుబాట్లు వారి సాహితీ ప్రస్థానాన్ని నిరోధించకూడదు. అప్పుడే నిజమైన రచయిత ఉద్భవిస్తాడు. సమాజానికి ఉపయోగపడతాడు.

సత్యశ్రీ

# 'ది బ్రదర్స్ కరమజోవ్' రాతప్రతి భద్రం




రష్యన్ రచయిత ఫ్యోడర్ దోస్తోవ్‌స్కీ రాసిన చివరి నవల 'ది బ్రదర్స్ కరమజోవ్' రాతప్రతి ఇది. దీనిని రాయడానికి సుమారు రెండు సంవత్సరాలు పట్టింది. 1878లో మొదలుపెట్టి, 1880లో ఈ నవలను పూర్తి చేశాడు దోస్తోవ్‌స్కీ. ఈ పుస్తకం పూర్తచేసిన నాలుగు నెలల్లోనే అతను కన్నుమూశాడు. ఒక రచన కోసం రచయిత ప్రసవ వేదన పడతాడని ఎందుకంటారో 'ది బ్రదర్స్ కరమజోవ్' రాతప్రతిని చూస్తే స్పష్టమవుతుంది. లెక్కలేనన్ని కొట్టివేతలు... సూచికలు... ఫుట్‌నోట్లతో గజిబిజిగా కనిపిస్తున్న ఈ పేజీ, ఇప్పటికీ భద్రంగా ఉన్న రాతప్రతిలోనిదే. ప్రతి అక్షరాన్ని రాయడానికి రచయిత ఎంతగా తపన చెందాడో ఈ రాతప్రతి చెప్పకనే చెప్తున్నది. అంతటి మేధోమేధనం జరిగింది కాబట్టే 'ది బ్రదర్స్ కరమజోవ్' ప్రపంచ సాహిత్యంలో అత్యున్నత స్థానాన్ని సంపాదించిన రచనల్లో ఒకటిగా వెలుగుతున్నది.



# తెలుగుకు అవమానం!

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో తెలుగు అడుగడుగునా అవమానంపాలవుతున్నది. పాఠశాలల నుంచి అసెంబ్లీ వరకూ ఈ చులకన భావం స్పష్టంగా కనిపిస్తున్నది. తెలంగాణ మంత్రి సీతక్కకు ఇంగ్లీషు, ఉర్దూ అర్థం కావడం లేదంటూ ఎంఐఎం అక్బరుద్దీన్ ఒవైసీ చేసిన వ్యాఖ్యలపై ఇప్పుడు సర్వత్రా చర్చ జరుగుతున్నది. తమిళనాడు, కేరళ వంటి రాష్ట్రాలు అమలు చేస్తున్న రీతిలోనే తెలుగు రాష్ట్రాల్లో మాతృభాష పరిరక్షణ చర్యలు చేపట్టాల్సిన అవసరాన్ని నొక్కిచెప్తున్నది. మాతృ భాష తెలుగులో మాట్లాడినందుకు పాఠశాలలో పిల్లలకు శిక్షలు వేస్తున్న యాజమాన్యాలు ఉండడం దురదృష్టకరం. తెలుగు తరగతిలో తప్ప తెలుగును మరెక్కడా మాట్లాడడానికి వీల్లేదని యాజమాన్యాలు హుకుం జారీ చేయడం కొత్తకాదు. దశాబ్దాలుగా ఈ తీరును మార్చడానికి ఎవరూ ప్రయత్నించడం లేదు. పలు విద్యా సంస్థలు పాశ్చాత్య మోజులో పడి తెలుగు తల్లికి మాయని మచ్చ తీసుకురావడం దుర్భదష్టకరం. తెలుగు మాధ్యమంలో విద్యార్జన చేసిన వారి కన్నా ఇంగ్లీష్ మీడియంలో చదివిన విద్యార్థులకే ఎక్కువగా ఉపాధి అవకాశాలు లభిస్తుండడంతో విద్యా సంస్థలలో ఇంగ్లీష్ మీడియంలో బోధనకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. వాస్తవానికి దేశంలోని విద్యా సంస్థలలో అనేక సంవత్సరాల క్రితమే త్రిభాషా సూత్రాన్ని ప్రవేశపెట్టారు. మాతృభాషను, అనుసంధాన భాష ఇంగ్లీష్ను, జాతీయ అధికార భాష హిందీని లేదా మరొక భారతీయ భాషను పాఠశాలల్లో బోధించాలని అప్పట్లో సూచించారు. ఇతర రాష్ట్రాల సంగతి అలా ఉంచితే ఈ సూత్రాన్ని మన రాష్ట్రంలోని పాఠశాలల్లోనే ఎక్కువగా అమలు పరుస్తున్నారు. కాని కొన్ని చోట్ల తెలుగుకు ప్రాధాన్యాన్ని క్రమంగా తగ్గిస్తున్నట్లు కనిపిస్తున్నది. అధికార భాషా సంఘం అనేది కొనసాగుతున్నప్పటికీ అది సూచనలు, సలహాలు ఇవ్వగలదే గాని ఆదేశాలు జారీ చేయలేదు. మన పొరుగు రాష్ట్రాలలో ఆయా మాతృభాషలలోనే అధికార కార్యకలాపాలన్నీ సాగుతున్నాయి. నిజానికి తెలుగు భాష ఎంతో తియ్యనైనది. సులభంగా అర్థం అవుతుంది. అందుకే ప్రముఖ తమిళ కవి సుబ్రహ్మణ్య భారతి ఒక సందర్భంలో 'సుందర తెలుంగు' అని పేర్కొన్నారు. ఏ మాండలికంలో మాట్లాడినా అందులో ఉండే కమ్మదనం ఎంతో గొప్పది. ఇకనైనా పరిస్థితి మారి, ఉభయ తెలుగు రాష్ట్రాల్లో తెలుగుకు గౌరవం దక్కుతుందని ఆశిద్దాం.

# 'బోటు షికారే 'ఎలీస్' కథకు ప్రేరణ!




లూయిస్ కారోల్ (అసలు పేరు చార్లెస్ లట్విడ్జ్ డాడ్సన్) రచించిన 'ఎలీస్ ఇన్ వండర్‌ల్యాండ్' నవల ఎంత విజయవంతమైందో ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. అయితే, ఒక బోటు షికారు ఈ కథకు ప్రేరణగా నిలిచిందనే విషయం చాలా కొద్దిమందికి మాత్రమే తెలిసి ఉంటుంది. 1862 జులై 4వ తేదీ రోజు, ప్రముఖ గణిత శాస్త్రజ్ఞుడు కారోల్ తన స్నేహితుడు, క్రైస్ట్‌చర్చ్ డీన్ రాబిన్సన్ డక్‌వర్త్‌తో కలిసి థేమ్స్ నదిలో బోటు షికారుకు వెళ్లాడు. వారితో డక్‌వర్త్ ముగ్గురు కుమార్తెలు, లోరినా, ఎడిత్, ఎలీస్ లిడెల్ కూడా ఉన్నారు. ప్రయాణ సమయంలో, తనకు ఏదైనా కథ చెప్పని అలీస్ అడగడంతో, ఒక బాలిక ప్రమాదవశాత్తు కుందేలు బొరియలో పడిపోవడం, ఆ తర్వాత అక్కడ ఆమె చేసిన విన్యాసాలను వర్ణిస్తూ ఒక కథ చెప్పాడు. ఈ కథ అలీస్‌ను అమితంగా ఆకట్టుకుంది. తనలాంటి ఎంతో మంది చదవడానికి వీలుగా ఆ కథను రాయమని కోరింది. అందుకు సమ్మతించిన కారోల్ 'ఎలీస్ అడ్వెంచర్స్ అండర్ గ్రౌండ్' పేరుతో రాసిన పెద్దకథను 1864లో పూర్తి చేసి, దాని రాత ప్రతిని అలీస్‌కు అందించాడు. అందులో బొమ్మలు కూడా అతనే స్వయంగా వేశాడు. స్నేహితులు, సన్నిహితుల కోరిక మీద అతను ఆ కథను మరింత విస్తరించి, 1865లో 'అలీస్ అడ్వెంచర్స్ ఇన్ వండర్‌ల్యాండ్' పేరుతో నవల రూపంలో తీసుకొచ్చాడు. ఆ పుస్తకానికి జాన్ టెన్నియల్ బొమ్మలు వేశాడు. చాలా తక్కువ కాలంలోనే ఈ పుస్తకం విపరీతమైన ప్రాచుర్యం పొందింది. చాలా మంది దీనిని 'సంప్రదాయ సాహిత్యం'గా పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా కనీసం 50 భాషల్లోకి ఈ పుస్తకం అనువాదమైంది. ఎన్నో సినిమాలు.. నాటకాలు.. పాటలకు ఎలీస్ అడ్వెంటర్స్ కథ స్ఫూర్తిదాయకమైంది. అందులోని చాలా పాత్రలు కారొల్ నిజ జీవితంలో తారసపడిన వ్యక్తుల నుంచి తీసుకున్నవే. అందుకే, ఆ పుస్తకం అంతటి విజయవంతమైంది.




# ధిక్కరణ సాహిత్యం

ఇటీవల కాలంలో ధిక్కరణ సాహిత్యం నెమ్మదినెమ్మదిగా బలపడుతున్నది. అధిక శాతం మంది ఆర్థిక, రాజకీయ, కుల, మత, ప్రాంతీయ తత్వాలకు అధిక ప్రాధాన్యం ఇస్తుండగా, కొంత మంది సామాజిక రుగ్మతలను ఎండగడుతున్నారు. ప్రతి రంగంలోనూ నెలకొన్న అసమానతలను ప్రశ్నిస్తున్నారు. శతాబ్దాలుగా వేళ్లూనుకున్న మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా గళం విప్పుతున్నారు. దోపిడీకి అనుకూలించే అంశాలపై ధిక్కరణ ధోరణి ప్రదర్శిస్తున్నారు. దేశంలో జరుగుతున్న అమానవీయ విధానాలకు వ్యతిరేకంగా అక్షర యుద్ధం సాగిస్తున్నారు. ఇలాంటి రచయితల సంఖ్య తక్కువే కావచ్చు. రాశి పరంగానూ నామమాత్రంగా కనిపిస్తుండవచ్చు. కానీ, క్రమానుగతంగా బలాన్ని సంతరించుకుంటున్నది. ఎంతో మంది యువ కవులు ఈ బాటలో నడుస్తున్నారు. చాలా మంది ధిక్కరణ సాహిత్యం అంటే విప్లవ సాహిత్యం మాత్రమేనని అనుకుంటారు. విప్లవం అంటే రక్తపాతం లేదా హింస అనే భావన వేళ్లూనుకుంది. కాబట్టి ధిక్కకరణ సాహిత్యాన్ని సాయుధ పోరాటాలకు ప్రతీకలుగా పేర్కోవడం పరిపాటి. కానీ, నిజానికి ధిక్కారం అంటే అణచివేతను ప్రతిఘటించడం. అన్యాయాన్ని ఎదిరించడం. దోపిడీని నిరసించడం. తరతరాలుగా సాగుతున్న అన్ని రకాల ఆధిపత్య ధోరణులను తిరస్కరించడం. ఒక్క మాటలో చెప్పాలంటే, ప్రశ్నించడమే ధిక్కారం. మంచిని మంచిగా చూపెడుతూ, చెడును ఎండగట్టడమే ధిక్కారం. సమస్యను సమస్యగా వివరించడం జర్నలిజం అనిపించుకుంటుంది. ఆ సమస్య లోతులను అధ్యయనం చేసి, నివారణ మార్గాలను వివరించేది సాహిత్యమవుతుంది. ప్రస్తుత సమాజ తీరుతెన్నులు భవిష్యత్ తరాలపై ఎలాంటి ప్రభావం చూపుతాయో ఆలోచించగల దార్శనికుడే నిజమైన రచయిత అవుతాడు. సమాజానికి ఎంతో కొంత మేలు చేస్తాడు. ఎక్కువ మంది రచయితల్లో ఈ లక్షణం కొరవడడం శోచనీయం. అదే సమయంలో కొంత మంది యువ రచయితలు ధిక్కార బావుటాను రెపరెపలాడించడం ఆశాజనకమైన వాతావరణాన్ని సృష్టిస్తున్నది. సమాజం అనుభవిస్తున్న ఎన్నో సమస్యలకు, కష్టనష్టాలకు పాలకుల విధానాలే ప్రధాన కారణమన్నది బహిరంగ రహస్యం. కులమతాల మూఢత్వాలను పెంచిపోషిస్తున్నది కూడా పాలకులే. పాలకుల విధానాలను బహిర్గతం చేయడం జర్నలిజం కర్తవ్యం. వాటి మూలాలను పెకళించే విధానాలను సూచించడం సాహిత్యం బాధ్యత. ఈ బాధ్యతను స్వీకరించినప్పుడే, ధిక్కరణ సాహిత్యం పుట్టుకొస్తుంది. సమాజాన్ని రుజు మార్గంలో నడిపిస్తుంది.




ఈ వారం కవితలు

## శీర్షిక. సంకల్పం

చేరలేని గమ్యం అంటూ ఏదీ ఉండదులే,
మనలో సంకల్పం మెండుగా ఉంటే,
అలసత్వానికి తిలోదకాలిచ్చి,
ఆత్మస్థైర్యాన్ని ఎదపై నిలుపుకుంటే,

ఝరి ఝంఝానిల గర్జనలో జ్వలితమైన ఆశలు,
సురసంగీత సుగంధమై సురలోకమౌ వాసి,
సముద్ర గంభీర శంఖధ్వని సంనాదమైనట్లు,
మనోదీపంలో మెరియుచును విజయ కాంతి జ్యోతి.

రాము కోలా.దెందుకూరు
ఖమ్మం.9849001201

## జార్జిరెక్క విప్పిన రెవల్యూషన్...!

ఏప్రిల్ 14 జార్జిరెడ్డి 53వ వర్ధంతి సందర్భంగా



అది తూర్పు దిక్కు
వియత్నాం విప్లవహోరు
గాలులు విస్తున్న కాలం!

లాటిన్ అమెరికా
జాతీయోద్యమాల అగ్ని పర్వతాలు
వెదజల్లే లావా వేడిగాలులు..!

హిమగిరిరులను
మరిగిస్తున్న కాలం
సహారా ఎడారిదేశాల
నల్ల బానిసలు
నైలు నది కెరటాలై
సామ్రాజ్య పునాదులను
పెకలించి వేస్తున్న
ఝంఝానిల షడ్జ ద్యానాలు
విద్యాచనంలో
మర్మోగుతున్న రోజులు..!

పాలస్తీనా విమోచనోద్యమం
ఉష్ణరక్త కాసారపు
భుగ భుగలు పిడితప్రజల
రక్తనాళాలను ఉరుకలు
వేయించుతున్న కాలం..!

ఘనీభవించిన
ఓల్గాను త్రోసి రాజంటూ
పరవళ్ళు తొక్కుతున్న
యాంగ్జినది నురగలు
మెరిసే మిలమిలలు
గంగ గోదావరిల పై
ప్రతిబింభిస్తున్న కాలం!

దేశాల స్వతంత్రాలూ
జాతులవిమోచనాలూ
ప్రజల విప్లవాలు కలిసి
ప్రతిపక్షం కూటమిగా
చెట్టాపట్టలేసుకొని
దళారి పంతుల భూగోళంపై
పెను తుఫాన్లు సృష్టిస్తున్న
ప్రళయకాలం
విచిన చల్లని పైరగాలులకు
కలకత్తా విశ్వవిద్యాలయ
ప్రాంగణపు విద్యావస్థ
ఎర్రగులబీలతో విరబూసిన
నక్సల్బరీ వసంతం..!

శ్రీకాకుళం కొండల్లో
గోదావరిలోయలు
తెలంగాణ మాగాణాల
పయనించి ఉస్మానియాలోని
సామాజిక విజ్ఞాన పరులు
ముక్క పుటలను సోకాయి!

సువాసనల కైపునుంచి
తేలుకోక ముందే
ప్యారిస్ విశ్వవిద్యాలయ లలో
రెక్కవిప్పిన రివల్యూషన్
చప్పుళ్ళు ప్రతిబింబించాయి
ఆందీస్ కొండల
అమేజాన్ జలపాతలలో
ఎలెక్ట్రిక్ ట్రైన్ మీద దూకినా
చేగువేరా చైతన్య దీపం
జార్జి హృదయ పోరలపై
పరివర్తన చెంది
కాంతులీని ఈ మెదడు
క్యాంపస్ లో
ప్రగతిశీల దీపాలను
వెలిగించే యజ్ఞాన్ని తలపెట్టింది
వసతిభవనాల వెంట
జీనా హైతో మర్నాసికో
కదమ్ కదమ్ పర్ లడ్న సీకో
వీరగంధం పూసింది
తరగతి గది అనుభౌతిక
శాస్త్రమందు గోల్డ్ మెడల్
గతి తార్కిక భౌతికవాదంలో
పాండిత్యం పొందింది!

వేదవాదులు
నిలువెల్లా మండిపోయారు
ఆధర్మం నిప్పులు కురిపించింది
హిందుత్వం విష కక్కింది
చీకటిలో బతికేందుకు మతోన్మాద గబ్బిలాలు
వెలుతురు మీద పగపడ్డాయి
జ్ఞాన దీపాన్ని ఆర్పాలని
గోసులు బిగించాయి
మట్టి పెట్టాలని
కత్తి కట్టారు
ఏప్రిల్ 14న
వెలుతురు మీద
చీకటి దాడి చేసింది
అక్కడికక్కడే ఆ మెదడు
ఆలోచించడం మానలేదు.
అది విస్ఫోటనం చెల్లింది
ఆవిస్ఫోటన'జ్ఞాన్ని పరమాణు పులుగా రూపాంతరంచెంది !
అనంతశక్తిని విడుదల చేసింది
అది ఎక్స్ E=MC2 అను
భూతిక సూత్రం వంటి
సామాజిక శక్తి
తెలంగాణ సాయుధ పోరాట
జగిత్యాల జగిత్యాయాత్ర
మారుమ్రోగి
ఇంద్రవెల్లి దండకారణంలో
ప్రజా ఉద్యమానికి
నీవుఅందించిన జ్ఞాన దీపం
ఆరిపోలేదు
లక్షకాంతి పుంజాలను
నిత్యనూతనంగా విరజిమ్ముతుంది

శోభరమేష్
8978656327



# జాతీయం
NATIONAL & GENERAL NEWS


## దేశ సేవకు మొదటి అడుగు ఓటింగ్



**రాంచీ :** దేశ సేవ దిశగా మొదటి అడుగు ఓటింగ్ అని ప్రధాన ఎన్నికల కమిషనర్ (సిఇసి) జ్ఞానేశ్ కుమార్ ఆదివారం ఉద్ఘాటించారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా అర్హులైన ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆయన ఉద్బోధించారు. జ్ఞానేశ్ కుమార్ రాంచీలో మీడియా సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగిస్తూ, 'దేశ సేవ దిశగా మొదటి అడుగు ఓటింగ్. ఓటు వేయాడానికి ఎవరైనా ఓటర్ జాబితాలో ఓటర్‌గా తన పేరు నమోదు చేయించుకోవాలి. 18 సంవత్సరాలు నిండిన అర్హుడైన ఏ భారత పౌరునీ వదలి వేయరాదు' అని స్పష్టం చేశారు. జార్ఖండ్‌లో మూడు రోజుల పర్యటన నిమిత్తం సిఇసి జ్ఞానేశ్ కుమార్ శుక్రవారం రాంచీ చేరుకున్నారు. కుమార్ అంతకుముందు రాంచీ శివార్లలోని దసమ్ వద్ద బూత్ స్థాయి అధికారులు (బిఎల్‌ఓలు)తో చర్చలు జరిపారు. కుమార్ శనివారం రామ్‌గఢ్‌లో ఎన్నికల అధికారులు, వాలంటీర్లతో ముఖాముఖి జరిపారు.

# ఇది 'ప్రజాస్వామ్యంపై దాడి'

### నేషనల్ హెరాల్డ్ కేసులో స్థిరాస్తుల స్వాధీనానికి ఈడి నోటీసులు...
### కాంగ్రెస్‌పార్టీని స్తంభింపజేసే కుట్ర
### రాజ్యసభ ఎంపి, ప్రముఖ న్యాయవాది కపిల్‌సిబాల్ కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ :** కేంద్ర ప్రభుత్వానికి సారథ్యం వహిస్తున్న బిజెపిపై ప్రముఖ న్యాయవాది, రాజ్యసభ ఎంపి కపిల్‌సిబాల్ ఆదివారం నాడు విమర్శలదాడికి దిగారు. కాంగ్రెస్ పార్టీని స్తంభింపజేయడానికి ప్రభుత్వం దర్యాప్తు సంస్థలను ఉపయోగించుకుంటున్నదని కపిల్‌సిబాల్ ఆరోపించారు. నేషనల్ హెరాల్డ్ కేసులో స్థిరాస్తులను స్వాధీనం చేసుకోవడానికి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడి) నోటీసులు జారీ చేయడం 'ప్రజాస్వామ్యంపై దాడి' అని నిందించారు. మేం 'ప్రజాస్వామ్యానికి తల్లి' అని పెదవులకే పరిమితం చేసిన బిజెపి వాస్తవానికి 'నియంతృత్వానికి తండ్రి'లా వ్యవహరిస్తున్నారు. వారు (బిజెపి) ప్రతిపక్షాన్ని నిర్మూలించేందుకు 'హిందుముస్లిం అజెండాపై రాజకీయాలు చేయదలిచారు' అని ఇక్కడ జరిగిన ఒక ప్రెస్ కాన్ఫరెన్స్‌లో కపిల్‌సిబాల్ మాట్లాడారు.మనీల్యాండరింగ్ దర్యాప్తుకు సంబంధించి కాంగ్రెస్ నియంత్రణలోని నేషనల్ హెరాల్డ్ న్యూస్ పేపర్, అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఎజెఎల్)కు చెందిన రూ.661కోట్ల విలువైన స్థిరాస్తులను స్వాధీనం చేసుకునేందుకు ఈడి నోటీసులు జారీ చేసిన మరుసటి రోజున కపిల్ సిబాల్ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.ఈ ఆస్తుల స్వాధీనంలో భాగంగా ఢిల్లీలోని ఐటిఒ (5A, బహదూర్ షా జఫార్ మార్గ్) వద్ద ఉన్నటువంటి హెరాల్డ్ ఆఫీస్‌కు, ముంబయ్‌లోని బాంద్రా (ఇ) ప్రాంతం (ప్లాట్ నెంబర్ 21, సర్వే నెంబర్ 341లో, ఉత్తర్‌ప్రదేశ్‌లోని లక్నో వద్ద ఉన్న బిశ్వేశ్వర్ నాథ్ రోడ్‌లోని (ప్రాపర్టీ నెంబర్ 1) భవనానికి శుక్రవారం నోటీసులను అతికించారు. ఇడి అతికించిన ఈ నోటీసులు ప్రధానంగా ఆస్తులను ఖాళీచేయాలని కోరుతున్నాయి, కపిల్‌సిబాల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నడుస్తున్న న్యూస్ పేపర్ ఆస్తులను స్వాధీనం చేసుకోవడానికి నోటీసులు జారీచేయడ కాంగ్రెస్ పార్టీని స్తంభింపచేయాలను కుట్రలో భాగమేనన్నారు. కాంగ్రెస్ పార్టీ నడుపుతున్న కార్యాలయాలను స్తంభింపజేయడం కోసమే ప్రభుత్వం ఈ చర్యను అనుసరించిందని కపిల్‌సిబాల్ చెప్పారు. నేరం ఏమిటి ? మీరు 13సంవత్సరాలు ఎందుకు నిరీక్షించారు? మీరు ఎందుకు ప్రాపర్టీని లాక్కోవాలని చూస్తున్నారు? మీరు కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన అన్ని ఆస్తులను స్తంభింపజేయగడం ద్వారా వారి కార్యకలాపాలు కొనసాగకుండా చేయాలనుకుంటున్నారా? వారు చెబుతున్నట్లుగా రూ. 600కోట్ల విలువైన ఆస్తులే దేశం మొత్తం ఉన్నాయా? ఎలాంటి ఆఫీసు నుంచి వారి కార్యకలాపాలు నడవకుండా కాంగ్రెస్ పార్టీని స్తంభింపజేయాలనుకుంటున్నారా? అని సీనియర్ అడ్వకేట్, రాజ్యసభ ఎంపి కపిల్ సిబాల్ చెప్పారు. దర్యాప్తు సంస్థలను ఉపయోగించి ప్రభుత్వం ప్రతిపక్షాన్ని నాశనం చేయాలను కోవడం బాధాకరమని సిబాల్ తెలిపారు. నేషనల్ హెరాల్డ్ న్యూస్‌పేపర్ అనేది స్వాతంత్ర్య సమరయోధుల మద్దతుతో నెలకొల్పబడింది, వారు ఆ పత్రికలో వాటాదారులుగా ఉండటం స్వాతంత్ర్యానికి సంబంధించిన స్వేచ్ఛను వ్యాప్తి చేసేందుకే స్వాతంత్ర్య సమరయోధులు అందులో వాటాలు పెట్టారు. భారతదేశం కలిసికట్టుగా ముందుకు సాగుతోందన్న సందేశం దాని ద్వారా పంపబడిందని కపిల్ సిబాల్ గుర్తుచేశారు. బిజెపిపై విమర్శల దాడికి దిగిన కపిల్ సిబాల్ మాట్లాడుతూ వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు సహా వారు తమ రాజకీయ ప్రత్యర్థులను పనిచేయకుండా కష్టాలలోకి నెట్టివేయడమే లక్ష్యంగా ముందుకు సాగడం విడ్డూరంగా ఉందన్నారు.బిజెపి నేత సుబ్రమణ్య స్వామి 2014, జూన్ 26న కాంగ్రెస్‌పై నేరారోపణలు మోపుతూ ఢిల్లీలోని పాటియాలా హౌస్ కోర్టులో ఒక ప్రైవేట్ ఫిర్యాదును దాఖలు చేశారు. దీంతో 2021న ఈడి తన విచారణను ప్రారంభించింది. ఈ కేసులో ప్రముఖ రాజకీయ దిగ్గజాలు నేరపూరిత కుట్రకు పాల్పడ్డారని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ హైలెట్ చేసింది. ఈ కేసుకు సంబంధించి కాంగ్రెస్ పార్టీకి చెందిన మొదటి కుటుంబంగా సోనియాగాంధీ, ఆమె కుమారుడు రాహుల్ గాంధీ, దీనిలోభాగంగా దివంగత కాంగ్రెస్ పార్టీ నేతలు మోతీలాల్ ఓరా, ఆస్కార్ ఫెర్నాండేజ్, సుమన్ దూబే, శామ్‌పిత్రోడా, యంగ్ ఇండియా అనే ఒక ప్రైవేట్ కంపెనీ ఈ మోసాలకు పాల్పడినట్లు ఈడి తన ఫిర్యాదులో పేర్కొంది. అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఎజెఎల్)కు చెందిన రూ.2,000కోట్లకు పైగా విలువైన ఆస్తులను మనీ ల్యాండరింగ్ పథకంలో భాగంగా తరలించేందుకు యంగ్ ఇండియా ప్రైవేట్ సంస్థ భాగస్వామి అయిందని ఈడి తెలియజేసింది. నేషనల్ న్యూస్ హెరాల్డ్ ప్లాట్ ఫారానికి సంబంధించినది ఈ ఎజెఎల్ పబ్లిషర్. ఇది యంగ్ ఇండియన్ అనే ప్రైవేట్ లిమిటెడ్‌కు సంబంధించినది.

### ఆస్తి వివాదంలో దత్తత దస్తావేజును
# రద్దుచేసిన 'సుప్రీం'

### అలహాబాద్ హైకోర్టు ఉత్తర్వుపై జోక్యానికి నిరాకరణ
### కుమార్తెలను వారసత్వంనుంచి బహిష్కరించాలనే ఉద్దేశంతోనే దత్తత చర్యలు



**న్యూఢిల్లీ :** ఒక ఆస్తి తగాదా కేసులో ఒక వ్యక్తి దత్తత దస్తావేజును కొట్టివేస్తూ అలహాబాద్ హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వుపై జోక్యం చేసుకోవడానికి సుప్రీకోర్టు నిరాకరించింది. ఇది వారి తండ్రి ఎస్టేట్‌కు సంబంధించి కుమార్తెలకు హక్కుగా ఉన్న బలమైన వారసత్వాన్ని తిరస్కరించడం ఒక గణితపరమైన చర్యగా అత్యున్నత న్యాయస్థానం పే ర్కొంది. 1983లో దాఖలుచేసిన దత్తత దస్తావేజు చెల్లుబాటు ప్రశ్నను నిర్ణయించడంలో తలెత్తిన నా లుగు దశాబ్దాలకు పైగా జాప్యానికి హైకోర్ట్ క్షమాపణ చెప్పింది. బిడ్డను దత్తత తీసుకునే వ్యక్తి తప్పనిసరిగా తన భార్య అనుమతిని తీసుకోవాలనే తప్పనిసరి నిబంధన ఏమీలేదని తెలిపింది. శివ్‌కుమార్ దేవి, హర్మూనియా ఉత్తర్‌ప్రదేశ్ నివాసి ప్రస్తుతం మరణించిన భువనేశ్వర్‌సింగ్ కుమార్తెలు. పిటిషనర్ అశోక్‌కుమార్ సమర్పించిన పిటిషన్‌లో ఒక వేడుకలో తనను సింగ్ జన్యుపరమైన తండ్రి సుబేదార్‌సింగ్ నుంచి దత్తత తీసుకున్నారని తెలిపారు. దానికి సంబంధించిన ఒక ఫోటోను కోర్టుకు సమర్పించారు.అశోక్‌కుమార్ వారసత్వంగా వచ్చిన భువనేశ్వర్‌సింగ్‌పై కోర్టులో దావా వేశారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సూర్యకాంత్, ఎన్.కోటీశ్వర్ సింగ్‌ల తో కూడిన డివిజన్ బెంచ్ 1967 ఆగస్టు 9నాటి చెల్లుబాటు ఆమోదాన్నిహైకోర్టు తిరస్కరిస్తూ ఇచ్చి న ఆదేశాలను వ్యతిరేకిస్తూ 2024, డిసెంబరు 11న అశోక్‌కుమార్ దాఖలు చేసిన పిటిషన్‌ను తిరస్కరించింది.

తప్పనిసరి పాటించాల్సిన విధానాలను కూడా అనుసరించకపోవడాన్ని సర్వోన్న త న్యాయస్థానం సుప్రీంకోర్టు తప్పుపట్టింది. విచారణ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్ మాట్లాడుతూ 'ఆర్థిక వారసత్వం నుంచి కుమార్తెలను బహిష్కరించడానికి గ్రామీణ ప్రాంతాలలో అనుసరిస్తున్న పద్ధతి మాకు తెలుసు. ఈ దత్త ప్రక్రియలు ఎలా ఉన్నాయనే దానిపై మాకు అవగాహన ఉంది. దత్తత దస్తావేజును కోర్టు కొట్టివేయడం తప్పుపట్టాల్సిందేమీ లేదు' అని అన్నారు.కోర్టు అథారిటీలతో పాటు హైకోర్టు కూడా సరియైన విధానంలోనే తిరస్కరించిందని ధర్మాసనం ఇటీవల జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది.

### ఎక్సైజ్ సుంకం పెంచి ప్రభుత్వం
# దోపిడీ చేస్తోంది

### మోదీ సర్కార్‌పై కాంగ్రెస్ ధ్వజం



**న్యూఢిల్లీ :** పెట్రోల్, డీజిల్ పై ఎక్సైజ్ సుంకాన్ని పెంచడం ద్వారా ప్రభుత్వం ప్రజలను 'దోపిడీ' చేస్తోందని కాంగ్రెస్ ఆరోపించింది. జవాబుదారీతనంగా ఉండాలని సూచించింది. ప్రభుత్వ విధానాలు ప్రైవేట్ కంపెనీలకు ఎలా ప్రయోజనం చేకూర్చాయో కాంగ్ ఆడిట్ చేయాలని డిమాండ్ చేసింది. ఉద్దేశపూర్వక నిర్లక్ష్యమా లేదా కుట్ర జరిగిందా అని కోణంలో సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ (సివిసి), సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ) దర్యాప్తు చేయాలని ప్రతిపక్ష పార్టీ డిమాండ్ చేసింది. ప్రజల సొమ్ము దోచుకుంటున్నారని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ ఎక్స్‌లో పేర్కొన్నారు. ఒక వైపు మోదీ ప్రభుత్వం పన్ను భారాన్ని పెంచుతూ ప్రజల జేబులు గుంజుతుండగా, మరోవైపు ప్రైవేట్, ప్రభుత్వ చమురు కంపెనీలు లాభాలు ఆర్జిస్తున్నాయని, ఇది బహిరంగ ఆర్థిక దోపిడీ అని ఆయన మండిపడ్డారు. నిజం ఏమిటంటే..... మే 2014లో, పెట్రోల్ పై ఎక్సైజ్ సుంకం రూ. 9.20, డీజిల్ పై రూ. 3.46 ఉండగా, మోదీ ప్రభుత్వంలో పెట్రోల్‌పై రూ. 19.90, డీజిల్ పై రూ. 15.80గా ఉందని, ఈ పెంపు ఇది 357%, 54% అని ఆయన హిందీలో పోస్ట్ చేశారు. గత పదకొండు సంవత్సరాలలో పెట్రోలియం రంగం నుండి ప్రభుత్వం రూ. 39.54 లక్షల కోట్లు సంపాదించిందని కాంగ్రెస్ నాయకుడు పేర్కొన్నారు. అయినప్పటికీ అది ప్రజలకు ఎటువంటి ఉపశమనం కలిగించలేదన్నారు. మే 2014లో ముడి చమురు బ్యారెల్‌కు 108 యుఎస్‌డిగా ఉండేదిదని, నేడు అది 65.31 యుఎస్‌డిగా గా ఉందన్నారు. అంటే 40% చౌకగా ఉందని, అయినప్పటికీ పెట్రోల్, డీజిల్ ధరలు యుపిఎ కాలం కంటే ఎక్కువగా ఉన్నాయని రమేష్ ఆరోపించారు. '2014లో ఢిల్లీలో పెట్రోల్ రూ. 71.41గా, డీజిల్ లీటరుకు రూ. 55.49గా ఉండేది. నేడు అదే పెట్రోల్ రూ. 94.77గా, డీజిల్ లీటరుకు రూ. 87.67గా ఉంది. ప్రజలను బహిరంగంగా దోచుకుంటున్నారు. దీని వల్ల ఎవరు లాభపడుతున్నారు?' అని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వ సంస్థలతో పాటు, ప్రైవేట్ చమురు కంపెనీలు కూడా శుద్ధి, మార్కెటింగ్ ద్వారా భారీ లాభాలను ఆర్జిస్తున్నాయని, సామాన్యులు ఖరీదైన పెట్రోల్, డీజిల్ భారంతో బాధపడుతున్నారని కాంగ్రెస్ నాయకుడు అన్నారు. సమస్య చాలా తీవ్రమైనదని, ప్రభుత్వ విధానాలు ఈ ప్రైవేట్ కంపెనీలకు ఎలా ప్రయోజనం చేకూర్చాయో కాగ్ ఆడిట్ చేయాలని, ఇందులో ఉద్దేశపూర్వక నిర్లక్ష్యం లేదా కుట్ర జరిగిందా అని సివిసి, సిబిఐ దర్యాప్తు చేయాలని రమేష్ డిమాండ్ చేశారు. ప్రజా ధనాన్ని లెక్కించాల్సిన అవసరం లేదా అని ప్రశ్నిస్తూ జవాబుదారీతనం తప్పనిసరిగా ఉండాలని ఆయన ఉద్ఘాటించారు. చమురు సంస్థలు పెద్ద మొత్తంలో ప్రయోజనం పొందుతూ ప్రజలకు తక్కువమొత్తంగా ధరలు తగ్గిస్తున్నాయని మీడియా వచ్చిన కథనాలను రమేష్ షేర్ చేశారు. పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకం పెంపుపై కాంగ్రెస్ గత వారం ప్రభుత్వంపై విమర్శలు గుప్పించింది. ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ పై ఎక్సైజ్ సుంకాన్ని లీటరుకు రూ. 2 చొప్పున పెంచింది. పెట్రోల్ పై ఎక్సైజ్ సుంకాన్ని లీటరుకు రూ. 13కి, డీజిల్ పై రూ. 10కి పెంచారు.

## బెంగాల్ హింసాత్మక ఘటనలో మరో 12 మంది అరెస్టు



**కోల్‌కతా :** పశ్చిమ బెంగాల్‌లోని ముర్షిదాబాద్ జిల్లాలో వక్ఫ్ (సవరణ) చట్టానికి వ్యతిరేకంగా జరిగిన హింసాత్మక నిరసనలకు సంబంధించి మరో 12 మందిని అరెస్టు చేసినట్లు పోలీసులు ఆదివారం తెలిపారు. ఈ ఘటనలో ముగ్గురు మరణించారన్నారు. ముస్లింలు అధికంగా నివసించే జిల్లాలో ఎక్కడా తాజా హింసాత్మక ఘటనలు జరగలేదని, భద్రతా దళాలు నిఘా ఉంచాయని వారు తెలిపారు. జిల్లాలోని సుతి, ధులియన్, సంసేర్‌గంజ్, జంగీపూర్ ప్రాంతాలలో పరిస్థితి ప్రశాంతంగా ఉందన్నారు. రాత్రంతా దాడులు నిర్వహించి మరో 12 మందిని అరెస్టు చేశామన్నారు. దీనితో ఇప్పటివరకు 150 మందిని అరెస్టు చేసినట్లు అని ఒక సీనియర్ పోలీసు అధికారి తెలిపారు. హింసాత్మక ప్రాంతాల్లో భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (బిఎన్‌ఎస్‌ఎస్) సెక్షన్ 163 కింద నిషేధాజ్ఞలు విధించామని, ఇంటర్నెట్‌ను నిలిపివేసినట్లు ఆయన తెలిపారు. భద్రతా దళాలు ప్రధాన రహదారులపై వాహనాలను తనిఖీ నిర్వహిస్తున్నాయని, సున్నితమైన ప్రాంతాల్లో గస్తీ తిరుగుతున్నాయన్నారు. హింసాత్మక ఘటనలపై దర్యాప్తు జరుగుతోందని, మరిన్ని అరెస్టులు జరిగే అవకాశం ఉందని ఆ అధికారి పేర్కొన్నారు. శుక్రవారం కొత్త చట్టానికి వ్యతిరేకంగా జరిగిన నిరసనల సందర్భంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో, ముఖ్యంగా ముర్షిదాబాద్‌లో హింస చెలరేగడంతో పోలీసు వ్యాన్‌లతో సహా అనేక వాహనాలకు ఆందోళనకారులు నిప్పు పెట్టారు, భద్రతా దళాలపై రాళ్లు రువ్వారు, రోడ్లు దిగ్బంధించారు. శనివారం కూడా కొన్ని చోట్ల అల్లర్లు జరిగినట్లు వార్తలు వచ్చాయి. ఒకవైపు హింస కొనసాగుతుండగా, శనివారం సంసేర్‌గంజ్‌లోని జాఫ్రాబాద్‌లోని ఓ ఇంట్లో ఒక వ్యక్తి, అతని కొడుకు మృతదేహాలు బహుళ కత్తిపోట్లతో కనిపించగా, వారిని హరో గోబిందో దాస్, చందన్ దాస్‌గా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. శుక్రవారం సుతిలోని సాజుర్ మోర్‌లో జరిగిన ఘర్షణల్లో బుల్లెట్ గాయాలు కావడంతో ఇజాజ్ మోమిన్ అనే 21 ఏళ్ల వ్యక్తి శనివారం మరణించాడని వారు తెలిపారు. శుక్రవారం జరిగిన హింసలో కనీసం 18 మంది పోలీసులు గాయపడ్డారు. శనివారం రాత్రి సంసేర్‌గంజ్ చేరుకున్న డిజిపి రాజీవ్ కుమార్, సీనియర్ అధికారులతో సమావేశం నిర్వహించి పరిస్థితిని సమీక్షించారు.

### మధ్య, తూర్పు భారతదేశంలో
# పిడుగుల వర్షం



### మొత్తం 126 మంది మృత్యువాత: ఐఎండి

**న్యూఢిల్లీ :** గత రెండు రోజుల్లో మధ్య, తూర్పు భారతదేశంలో పిడుగులు, వడగళ్ల వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా ఉత్తరప్రదేశ్, బీహార్‌లో పరిస్థితి బీభత్సంగా ఉంది. మొత్తంగా 126 మంది మృత్యువాతపడ్డారు. ఏప్రిల్ 10–11 తేదీలలో ఈ ప్రాంతంలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిశాయి. ఉత్తరాఖండ్ ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, తూర్పు భారతదేశంలో రానున్న కొన్ని రోజులు తీవ్రమైన వాతావరణ పరిస్థితులు, బలమైన గాలులు, వడగళ్ల తుఫాను కొనసాగుతుందని భారత వాతావరణ శాఖ (ఐఎండి) అంచనా వేసింది. ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తూ హెచ్చరిక జారీ చేయబడింది. బీహార్ రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ ప్రకారం, ఏప్రిల్ 10–11 మధ్య ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కారణంగా రాష్ట్రంలో కనీసం 82 మంది ప్రాణాలు కోల్పోయారు. ఉత్తరప్రదేశ్‌లోని వివిధ జిల్లాల్లో, ముఖ్యంగా నేపాల్ సరిహద్దు సమీపంలో కనీసం 23 మంది మరణించినట్లు ఆ రాష్ట్ర విపత్తు నిర్వహణ అధికారులు వెల్లడించారు. ఛత్తీస్‌గఢ్‌లో ఆరుగురు, జార్ఖండ్‌లో ఐదుగురు, ఒడిశాలో నలుగురు మృతి చెందారు. ఉత్తరప్రదేశ్, బీహార్, ఒడిశా వంటి తూర్పు రాష్ట్రాలతో పాటు మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ వంటి మధ్య భారత రాష్ట్రాలు పిడుగుపాటుకు గురయ్యే ప్రాంతాలలో ఉన్నాయి. కాగా, ఉత్తరప్రదేశ్, బీహార్‌తో సహా దేశంలోని తూర్పు, మధ్య ప్రాంతాలలో వర్షం, మెరుపులు, ఉరుములతో కూడిన తుఫానుల రావచ్చని ఐఎండి హెచ్చరిక జారీ చేయడంతో కొంత మేరకు మరణాలను నివారించవచ్చు. అయితే గుజరాత్ వంటి పశ్చిమ ప్రాంతాలు వేడి గాలులను ఎదుర్కొనే అవకాశం ఉంది. ఏప్రిల్ 9న, హర్యానా, ఉత్తరాఖండ, దాని పొరుగున్న ఉన్న ప్రాంతాలపై ఉరుములతో కూడిన మేఘాలు ఏర్పడి తూర్పు ఉత్తరప్రదేశ్, బీహార్ వైపు కదులుతున్నాయని, వాటితో పాటు మెరుపులు కూడా వస్తాయని ఐఎండి శాస్త్రవేత్త గుర్తించారు. గత వారం తీవ్రమైన వేడి కారణంగా ఏర్పడిన పొడి పరిస్థితులు, రాజస్థాన్, పంజాబ్‌లలో పశ్చిమ దేశాలలో ఏర్పడిన తుఫాను, తేమ ప్రవాహంతో కలిపి, మెరుపులు, ఉరుములతో కూడిన తుఫాను జనజీవనాన్ని స్తంభింపచేసినందని ఉత్తరాఖండ్‌లోని జి.బి. పంత్ వ్యవసాయ, సాంకేతిక విశ్వవిద్యాలయంలో వాతావరణ శాస్త్రవేత్త, పరిశోధనా పండితుడు దేబాషిష్ జెనా వివరించారు. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ట్రాపికల్ మెటియోరాలజీ (ఐఐటిఎం) మెరుపు గుర్తింపు నెట్‌వర్క్ ప్రకారం, 2019, 2023 మధ్య భారతదేశంలో మెరుపు దాడులు 53% పెరిగాయి. కొన్ని రాష్ట్రాల్లో పెరుగుదల 300% మించిపోయింది. మెరుపు ఘటనలలో ఇంటర్‌క్లౌడ (ఐసి), క్లౌడటు గ్రౌండ్ (సిజి) ఘటనలు రెండూ ఉన్నాయి. ఇవి 2019–20లో 13.8 మిలియన్ల నుండి 2022–23లో 20 మిలియన్లకు పెరిగాయి. సిజి మెరుపు దాడుల పెరుగుదల గురించి శాస్త్రవేత్తలు ఆందోళన చెందుతున్నారు. ఎందుకంటే ఈ ఘటనలు ప్రధానంగా ప్రాణ, ఆస్తి నష్టం కలిగించనున్నాయి. గత మూడు సంవత్సరాలలో సిజి మెరుపు దాడులు 5.16 మిలియన్ల నుండి 7.26 మిలియన్లకు పెరిగాయని తమ వద్ద ఉన్న గణాంకాలు సూచిస్తున్నాయని, ఇది పెద్ద ఆందోళన అని శ్రీవాస్తవ అన్నారు. మెరుపుల పెరుగుదల వాతావరణ మార్పుకు స్పష్టమైన సూచన అని నిపుణులు భావిస్తున్నారు. గ్లోబల్ వార్మింగ్ వల్ల వేడి తీవ్రత పెరిగి, సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు పెరిగి, హిమాలయాలు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఇతర పర్వతాలలో మంచు కరగడం వల్ల వాతావరణంలో తేమ పెరుగుతుందని భారత వాతావరణ శాఖ వాతావరణ శాస్త్ర డైరెక్టర్ జనరల్ డాక్టర్ మృత్యుంజయ్ మహాపాత్ర అన్నారు.

# మయన్మార్ సహా మూడు దేశాల్లో భూకంపం





**యాంగాన్ :** ఇటీవల భయంకరమైన భూవిలయాన్ని ఎదుర్కొన్న పొరుగుదేశం మయన్మార్ సహ పపువా న్యూగినియా, తజికిస్థాన్ దేశాలలో ఆదివారంనాడు భూప్రకంపనలు సంభవించాయి. ఈ మూడు దేశాలలో సంభవించిన భూకంపం రిచ్‌టర్ స్కేలుపై 5 నుండి 6 తీవ్రతతో నమోదైంది. సెంట్రల్ మయన్మార్‌లోని చిన్న నగరం మెయిక్టిలాలో ఆదివారం ఉదయం 5.5 తీవ్రతతో భూప్రకంపనలు సంభవించాయని అమెరికా భూభౌతిక పరిశోధనావిభాగం వెల్లడించింది. 17 రోజుల క్రితం మార్చి 28న మయన్మార్‌లో 7.7 తీవ్రతతో మయన్మార్‌లో సంభవించిన భయంకరమైన భూకంపం కారణంగా 3,649 మంది మరణించారు. ఇంకా అనేకమంది శిథిలాలకింద ఉండిపోయారని సందేహిస్తున్నారు. ఆనాటి భూకంపంలో 5,018 మంది గాయపడ్డారు. మాండలేకు దక్షిణంగా 97 కి.మీ దూరంలో ఉన్న ఉండ్విన్ టౌన్‌షిప్ ప్రాంతంలో ఆదివారం భూకంపం సంభవించింది. 20 లోతున భూకంప కేంద్రం ఆవరించి ఉందని మయన్మార్ భూభౌతిక ప్రభుత్వ విభాగం ప్రకటించగా, 7.7 కి.మీ లోతులోనే భూకంప కేంద్రం విస్తరించిందని అమెరికా భూభౌతిక పరిశోధనా విభాగం ప్రకటించింది. భూకంపానికి భయపడి తాము ఇళ్ళల్లోంచి బయటకు పరుగులు తీశామని, ఇంటిపైకప్పులు స్వల్పగా కుప్పకూలాయని, ఐతే గతంలో తరహాఅంత తీవ్రంగా తాము దీనిని అంచనావేయడంలేదని స్థానిక బాధితులు చెప్పారు. ఐతే ఈ భూకంపంవల్ల తీవ్రనష్టం వాటిల్లినట్లు సమాచారం అందలేదు. కాగా ఆఫ్ఘానిస్థాన్ సరిహద్దుల్లో ఉన్న మధ్య ఆసియా దేశం తజికిస్థాన్‌లో ఆదివారం ఉదయం 6.4 తీవ్రతతో భూకంపం వచ్చిందని ఇఎంఎస్‌సి (యూరోపియన్ మెడిటెర్రానియన్ సెస్మిలాజికల్ సెంటర్) పేర్కొంది. ఐతే తర్వాత సవరించిన అంచనాల ప్రకారం, 5.9 నుండి 6.4 తీవ్రతతో భూకంపం వచ్చిందని ఇఎంఎస్‌సి పేర్కొంది. ఓసియానా ఆస్ట్రేలియా ఖండ దేశం పపువా న్యూగినియాలో కూడా రిచ్‌టర్ స్కేలుపై 6.2 తీవ్రతతో భూకంపం సంభవించింది. రెండుసార్లు వరుసగా ఈ ప్రాంతంలో భూమి కంపించింది. కాకోపో పట్టణంలో భూమి తీవ్రంగా కంపించింది. ఐతే తీవ్ర నష్టం ఎక్కడా జరగలేదు. పపువా న్యూగినియాలో భూకంపాలు సర్వసాధారణంగా వస్తూ ఉంటాయి.

## యుపిలో దళిత వ్యక్తి దారుణహత్య




**ప్రయోగ్‌రాజ్ :** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయోగ్‌రాజ్‌లో ఓ వ్యక్తి దారుణహత్యకు గురయ్యాడు. హత్యకు పాతకక్షలే కారణమని, అన్ని మృతదేహాన్ని దహనం చేయడానికి ప్రయత్నించారని ఒక పోలీసు అధికారి తెలిపారు. శనివారం రాత్రి జిల్లాలోని కర్చన ప్రాంతంలో ఉన్న ఇటౌరా గ్రామంలో ఈ ఘటన జరిగినట్లు యమునా నగర్ డిప్యూటీ కమిషనర్ వివేక్ చంద్ర యాదవ్ తెలిపారు ఫోరెన్సిక్ బృందం ఆధారాలు సేకరిస్తోందని, ఎఫ్ఐఆర్ నమోదు చేస్తున్నట్లు ఆయ న తెలిపారు. ఆదివారం ఉదయం అసోటా గ్రామంలోని ఒక తోటలో సగం కాలిన మృతదేహం లభ్యమైనట్లు కర్చన పోలీస్ స్టేషన్ నుండి వచ్చిన బృందానికి సమాచారం అందిందని మరో సీనియర్ అధికారి తెలిపారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతుడిని దేవి శంకర్‌గా గుర్తించామని కర్చన ఎసిపి వరుణ్ కుమార్ తెలిపారు. మృ తుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం,భారతీయ న్యాయ సంహితలోని వివిధ విభాగాల కింద ఏడుగురిపై కేసు నమోదు చేశారు. మృతుడి మృతదేహాన్ని పోస్ట్‌మార్టం పరీక్ష కోసం ఆసుపత్రికి పంపినట్లు కుమార్ తెలిపారు.

**దళితుడిని హత్య చేయడం విచారకరం : మాయావతి**

ప్రయాగ్‌రాజ్‌లోని కార్చన ప్రాంతంలో దళిత వ్యక్తి హత్య 'చాలా విచారకరం, ఆందోళనకరమైనది' అని బహుజన్ సమాజ్ పార్టీ అధినేత్రి మాయావతి అన్నారు. ఉత్తరప్రదేశ్‌లో ఉన్మాదంగా నడుస్తున్న నేరస్థులు, సామాజిక వ్యతిరేకులు, భూ స్వామ్య శక్తులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేశారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ విగ్రహాన్ని అగౌరవపరిచే ఘటనలను ప్రభు త్వం తీవ్రంగా పరిగణించాలని, సమాజంలో ఉద్రిక్తత, హింసను సృష్టించే నేరస్థులపై కఠిన చర్యలు తీసుకోవాలని, తద్వారా అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఆపాలని ఆమె ఎక్స్‌లో పేర్కొన్నారు.

### భారత్ అమ్ములపొదిలోకి
# లేజర్ వెపన్ సిస్టమ్..!

### విజయవంతంగా పరీక్షించిన డిఆర్‌డిఒ



**న్యూఢిల్లీ :** భారత్ అమ్ముల పొదిలోకి సరికొత్త లేజర్ వెపన్ సిస్టమ్ చేరనున్నది. లేజర్ వెపన్ సిస్టమ్‌తో శత్రు డ్రోన్లు, క్షిపణులను కూల్చే సామర్థ్యాన్ని భారత్ సంపాదించింది. ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలులో తొలిసారిగా 30కేడబ్ల్యూ లేజర్ బేస్డ్ వెపన్ సిస్టమ్‌ని డిఆర్‌డిఒ ఆదివారం విజయవంతంగా పరీక్షించింది. అమెరికా, చైనా, రష్యా వద్ద ఈ టెక్నాలజీ ఇప్పటి వరకు మాత్రమే ఉండగా.. ఈ ఘనత సాధించిన నాలుగో దేశంగా భారత్ నిలిచింది. డిఆర్‌డిఒ చైర్మన్ డాక్టర్ సమీర్ వీ కామత్ మాట్లాడుతూ ఇది కేవలం ఆరంభం మాత్రమేనన్నారు. ఈ విజయంలో డిఆర్‌డిఒ అనేక లాబోరేటరీలు, ఇండస్ట్రీ అండ్ అకాడమిక్ ఇన్స్టిట్యూషన్స్‌తో కలిసి పని చేసినట్లు తెలిపారు. త్వరలోనే తాము గమ్యస్థానాన్ని చేరుకుంటామని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సాంకేతికత మనకు స్టార్ వార్స్‌లాంటి సామర్థ్యాన్ని ఇస్తాయన్నారు. తనకు తెలిసినంత వరకు రష్యా, అమెరికా, చైనా మాత్రమే లేజర్ ఆయుధ వ్యవస్థను ప్రదర్శించాయన్నారు. ఇజ్రాయెల్ సైతం ఈ టెక్నాలజీపై పని చేస్తోందని చెప్పారు. ఈ సందర్భంగా భారత ఫిఫ్త్ జనరేషన్ స్టెల్త్ ఎయిర్‌క్రాఫ్ట్ అడ్వాన్స్‌డ్ మీడియం కాంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ (ఎఎంసిఎ) గురించి ప్రశ్నించగా.. ఆయన స్పందిస్తూ కొత్త పాట్‌ఫామ్‌ని అభివృద్ధి చేసేందుకు పది నుంచి 15 సంవత్సరాలు పడుతుందన్నారు. సీసీఎస్ నుంచి ప్రాజెక్టుకు ఆమోదం పొందినత తర్వాత 2024లో ఈ ప్రయాణాన్ని ప్రారంభించామని.. 2035 లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఎయిరో ఇంజిన్ ప్రాజెక్టును సైతం ప్రారంభించాలని అనుకుంటున్నామన్నారు. ఈ టెక్నాలజీ క్లిష్టమైందని.. ప్రమాదాలను తగ్గించేందుకు విదేశీ కంపెనీ ఒఇఎంతో కలిపి పని చేయాలనుకుంటున్నట్లు పేర్కొన్నారు. నాల్గో తరం ఇంజిన్ కావేరి నుంచి చాలా నేర్చుకున్నామని.. కానీ, ప్రస్తుతం ఈ ఇంజిన్ టెక్నాలజీ సిక్త్ జనరేషన్‌కి మారిందన్నారు. ప్రమాదాలను తగ్గించడానికి డిఆర్‌డిఒ ఒక విదేశీ కంపెనీతో కలిసి పనిచేయాలనుకుంటుందన్న ఆయన.. రాబోయే కొన్ని నెలల్లో ఈ విషయంలో కొన్ని శుభవార్తలు వింటామని ఆశాభావం వ్యక్తం చేశారు.

### భూసేకరణలో అవకతవకలపై
# మే 8న రైతు సమావేశం

**ప్రయాగ్‌రాజ్:** భూసేకరణలో జరిగిన అవకతవకల అంశంపై మే 8న ప్రయాగ్‌రాజ్‌లో రైతు సమావేశం నిర్వహించనున్నట్లు భారతీయ కిసాన్ యూనియన్ నాయకుడు రాకేష్ టికాయత్ ప్రకటించారు. దేశంలో భూసేకరణ ఒక పెద్ద సమస్య అని ఆయన అన్నారు. భూసేకరణ పేరుతో భూమిని లాక్కుంటున్నారని మండిపడ్డారు. తహసీల్‌ల కుట్రలో భాగంగా ప్రజలు ఒకరితో ఒకరు గొడవ పడుతూనే ఉండేలా భూమిని వేర్వేరు వ్యక్తుల రిజిస్ట్రేషన్లు చేస్తున్నారని అని ఆయన ఆరోపించారు. ఆదివారం ఆయన ప్రయోగ్‌రాజ్‌లో విలేకరులతో మాట్లాడారు. రద్దు చేయబడిన మూడు కేంద్ర చట్టాలకు వ్యతిరేకంగా రైతుల ఆందోళనలో కీలక పాత్ర పోషించిన టికాయత్ భూమి కొలత కోసం అధికారులను సంప్రదించడానికి ప్రయత్నించినప్పుడు రైతులు వేధింపులను ఎదుర్కొంటున్నారని అన్నారు. ఒక వ్యాపారవేత్త భూమి కొలత కోసం దరఖాస్తు చేసుకుంటే, అతని భూమిని వెంటనే కొలుస్తారని, సామాన్యుడు దరఖాస్తు చేసుకుంటే సీరియర్ అంటూ కుంటిసాకులు చెబుతారని మండిపడ్డారు. ప్రయాగ్‌రాజ్‌లో కూడా పెద్ద ఉద్యమం అవసరమన్నారు. ప్రయాగ్‌రాజ్ జిల్లాలోని కర్చన పోలీస్ స్టేషన్ ప్రాంతంలో ఒక దళిత వ్యక్తి హత్యపై స్పందిస్తూ, ఉత్తరప్రదేశ్‌లో శాంతిభద్రతలు విఫలమయ్యాయని టికాయత్ ఆరోపించారు. ఫతేపూర్‌లో హత్యకు గురైన ముగ్గురు వ్యక్తుల కుటుంబ సభ్యులను కూడా కలుస్తానని చెప్పారు.



# ప్రపంచం
WORLD NEWS

## అమెరికా–ఇరాన్ మధ్య 19న రెండో విడత చర్చలు

**మస్కట్:** ఒమన్ రాజధాని మస్కట్‌లో ఇరాన్–అమెరికా ప్రతినిధులమధ్య నిర్మాణాత్మక చర్చలు జరిగాయి. ఇరాన్‌తో వెంటనే అణుఒప్పందం జరగాలని అమెరికా పట్టుపట్టింది. ఒమన్ విదేశాంగమంత్రి మధ్యవర్తిత్వంలో జరిగిన ఈ చర్చల్లో ఈనెల 19వ తేదీన రెండో విడత సమావేశం జరపాలని రెండు దేశాలూ అంగీకరించాయి. ట్రంప్ ఒత్తిడి మేరకు ఈ చర్చల ప్రక్రియ ప్రారంభమైంది. ఇరాన్‌వద్ద ఆరు ఆటంబాంబులు తయారు చేయడానికి సిద్ధంగా సామాగ్రి అంతా ఉందని అమెరికా ఆరోపిస్తున్నది. శాంతియుత ప్రయోజనాలకే తాము అణుశక్తిని ఉపయోగిస్తామని ఇరాన్ చెబుతున్నది. ఇరాన్‌తో ప్రత్యక్ష చర్చలకు ట్రంప్ ప్రతిపాదించగా, అందుకు ఇరాన్ తోసిపుచ్చింది. ఈ చర్చలు నిర్మాణాత్మకంగా జరిగాయని రెండు దేశాల ప్రతినిధులు చెప్పారు. అమెరికా తరపున మధ్యాసియా ప్రత్యేకదూత విట్‌కాఫ్, ఇరాన్ తరపున ఆ దేశ విదేశాంగమంత్రి ఆరాఘీ పాల్గొన్నారు. ఈ చర్చలు విఫలమైతే ఇరాన్‌పై సైనిక చర్య చేపడతామని ట్రంప్ ముందుగానే హెచ్చరిక చేశారు.

# ఉక్రేన్ సుమీ రాష్ట్రంలో రష్యాదాడి

### 34 మంది మృతి



**సుమీ:** ఉక్రేన్‌లో ఈశాన్యప్రాంత రాష్ట్రం సుమీపై ఆదివారం ఉదయం ఏడు గంటలకు రష్యా క్షిపణులతో దాడులు చేసింది. ఈ దాడుల్లో ఇద్దరు పిల్లలు సహా 34 మంది పౌరులు మరణించారు. 15 మంది పిల్లలు సహా 117 మంది గాయపడ్డారు. ఆదివారంనాటికి ఉక్రేన్‌లో రష్యా పూర్తిస్థాయి యుద్ధం ప్రారంభించి 1,144 రోజులు పూర్తయ్యాయి. ఉక్రేన్‌లో క్రైస్తవుల పవిత్ర వారోత్సవం సందర్భంగా ప్రజలు ఒకచోట గుమిగూడారు. ఈ సమయంలో దాడులు జరిగాయి. దీంతో తమదదేశ మౌలిక సదుపాయాలపై దాడులు చేయబోమని అమెరికా మధ్యవర్తిత్వంలో ఇచ్చిన వాగ్దానాన్ని రష్యా ఉల్లంఘించిందని ఉక్రేన్ అధ్యక్షుడు వి.జెలెన్స్కీ విమర్శించారు. ఈ దాడుల్లో డజన్లసంఖ్యలో ప్రజలు మరణించారనీ, యుద్ధాన్ని విరమించాలన్న ఆలోచన రష్యాకు ఏ కోశానా లేదని సోషల్ మీడియాద్వారా చేసిన పోస్టింగ్‌లో జెలెన్స్కీ విమర్శించారు. రష్యా దాడులు చేస్తూ పోతూ ఉంటే ప్రపంచం మౌనంగా చూస్తూ ఊరుకోదని, అన్నిదేశాలూ ఖండిస్తాయని అన్నారు. భారతకాలమానం ప్రకారం ఆదివారం మధ్యాహ్నం 12.45 గంటలకు ఈ దాడులు జరిగాయి. సుమీలో జరిగిన మానవ హింసాకాండపై రష్యా వెంటనే స్పందించలేదు.

**ఎఫ్–16 సహా 200 డ్రోన్లు,**
**మొత్తం 661 యుద్ధ విమానాలు కూల్చివేత**

ఇదిలా ఉండగా, గడచిన 24 గంటల్లో ఉక్రేన్‌కు చెందిన ఎఫ్–16 యుద్ధ విమానాన్నీ, మరో 200 డ్రోన్లను కూల్చివేశామని రష్యా రక్షణమంత్రిత్వశాఖ ప్రకటించిందని టాస్ వార్తాసంస్థ పేర్కొంది. డోనెట్స్క్ రిపబ్లిక్‌లోని ఎలిజవెటోవ్‌కా ప్రాంతాన్ని ఉక్రేన్ నుండి విముక్తి చేసినట్లు కూడా రష్యా రక్షణమంత్రిత్వశాఖ ప్రకటించింది. ఎనిమిది జెడామ్ గైడెడ్ బాంబులను, అమెరికాలో తయారైన ఏడు హిమార్స్ క్షిపణులను, 207 మానవ రహిత ఏరియల్ డ్రోన్స్‌ను కూల్చివేశామని తెలిపింది. ఉక్రేన్‌లో ప్రత్యేక సైనిక చర్యలు ప్రారంభమైనప్పటినుండి 661 ఉక్రేన్ యుద్ధ విమానాలను కూల్చివేసినట్లు తెలిపింది. దీంతోపాటు 283 ఉక్రేన్ హెలికాప్టర్లను, మరో 51,335 మానవ రహిత గగనతల డ్రోన్లను, 1,535 మల్టిపుల్ రాకెట్ లాంఛర్లను,23,556 పదాతిదళ గన్స్‌ను, 34,048 స్పెషల్ మిలిటరీ మోటార్ వెహికిల్స్‌ను రష్యా సేనలు ధ్వంసం చేశాయని టాస్ వార్తాసంస్థ పేర్కొంది. ఇదిలా ఉండగా రష్యా–అమెరికా మధ్య జరుగుతున్న చర్చల్లో ఇరు దేశాల సంబంధాల పునరుద్ధరణకు సంబంధించి మంచి పురోగతి సాధించామని మాస్కోలో రష్యా ప్రధాన కార్యాలయ అధికార ప్రతినిధి ద్మీత్రీ పెస్కోవ్ ఆదివారంనాడు చెప్పారు. సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో గడచిన శుక్రవారంనాడు అమెరికా–రష్యా ప్రతినిధులమధ్య జరిగిన చర్చల్లో మంచి పురోగతి సాధించామని, వీలైతే మరోసారి పుతిన్–ట్రంప్ ఇద్దరూ ఫోన్ సంభాషణ చేస్తారని చెప్పారు.

## సెర్బియాలో అస్థిరతకు విదేశీకుట్ర

### వేలాదిమందితో దేశాధ్యక్షుడి భారీ ర్యాలీ



**బెల్గ్రేడ్ :** యూరప్ మధ్య–ఆగ్నేయ ప్రాంత దేశం సెర్బియాలో వేలాదిమంది ప్రభుత్వానికి అనుకూలంగా భారీ ప్రదర్శన జరిపారు. ఈ ప్రభుత్వ అనుకూల ర్యాలీలో దేశాధ్యక్షుడు అలెగ్జాండర్ ఉసిక్ నాయకత్వంలో ఈ భారీ ర్యాలీ జరిగింది. సెర్బియాదేశాన్ని విదేశీశక్తులు అస్థిరపరచేందుకు కుట్ర చేస్తున్నాయనీ, దేశాన్ని అల్లకల్లోలం చేసేందుకు విదేశీ గూఢచారి సంస్థలు డబ్బులు ఇచ్చి దేశంలో అల్లర్లు, హింసను రేకెత్తిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. దేశంలో నూరు సంవత్సరాలు చరిత్రగల రేడియో టెలివిజన్ సర్వీసెస్ (ఆర్‌టిఎస్) ఎలక్ట్రానిక్ మీడియా ఈ కలర్ రివల్యూషన్ (విదేశీశక్తులు కుట్రతో చేసే అల్లర్లు)లో ప్రధాన భూమిక పోషించిందని దేశాధ్యక్షుడు ఉసిక్ ఆరోపించారు. గడచిన కొద్ది నెలలుగా సెర్బియాదేశమంతటా అల్లర్లు, నిరసనలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో దేశాధ్యక్షుడి సారథ్యంలో ప్రభుత్వ అనుకూల భారీ ర్యాలీ జరిగింది. దాదాపు 55,000 మంది ఈ భారీ ర్యాలీలో పాల్గొన్నట్లు ఒక పర్యవేక్షకసంస్థ పేర్కొంది. గత ఏడాది నవంబరునెల నుండీ ప్రతిరోజూ సెర్బియాలో నిరసన ప్రదర్శనలు జరుగుతున్నాయి. నోవిసాడ్ నగరంలో ఒక రైల్వే స్టేషన్ కుప్పకూలిపోవడంతో 15 మంది ప్రయాణికులు మరణించారు. ప్రభుత్వంలో తీవ్రమైన అవినీతి రాజ్యమేలుతోందని పేర్కొంటూ ప్రజలు అప్పటి నుండి అధికారంలో ఉన్న అధ్యక్షుడు ఉసిక్‌కు చెందిన ప్రోగ్రెసివ్ పార్టీపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దశాబ్దకాలంగా అధ్యక్ష పదవిలో ఉన్న ఉసిక్ అవినీతిని పెంచిపోషిస్తున్నారన్న ఆరోపణలు వచ్చాయి.

## హోలీ వీక్‌లో ఇజ్రాయెల్ దాడి

### గాజాలో ధ్వంసమైన చిట్ట చివరి ఆసుపత్రి



**గాజా :** గాజాలో ఇప్పటివరకూ సమర్థవంతంగా పనిచేస్తున్న ఏకైక చిట్టచివరి ఆసుపత్రిని కూడా ఇజ్రాయెల్ సేనలు ధ్వంసం చేశాయి. ఆదివారంనాడు జరిగిన దాడుల్లో 11 మంది పాలస్తీనియన్లు మరణించారు. ఖాన్ యూనిస్‌ను ఖాళీ చేయాలని కూడా పాలస్తీనయన్లకు ఇజ్రాయెల్ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఉత్తరగాజాలో ఆదివారం తెల్లారుజామున అల్–అహ్లి ఆసుపత్రిపై దాడులు చేయడంతో రోగులను ఆసుపత్రినుండి బయటకు తరలించారు. ఆసుపత్రిని ఖాళీ చేస్తున్న సమయంలో ఒక రోగి, ఒక బాలిక మరణించారు. జెరూసలెం డయోసీస్ ఈ ఆసుపత్రిని మానతాదృక్పథంతో నిర్వహిస్తోంది. క్రైస్తవుల పవిత్ర వారోత్సవం (పామ్ సండే లేదా మట్టల ఆదివారం)నాడు ఈ దాడులు జరిగాయి. ఐతే హమాస్ ఒక కమాండ్ కంట్రోల్ కేంద్రంగా ఉపయోగిస్తున్న స్థావరంపై తాము దాడులు చేశామని ఇజ్రాయెల్ ప్రకటించింది. చిట్టచివరి ఆసుపత్రిపై ఇజ్రాయెల్ సేనలు చేసిన దాడిని హమాస్ తీవ్రంగా ఖండించింది. ఇజ్రాయెల్ మానవత్వాన్ని మరచిపోయిందని విమర్శించింది. ఈ ఆసుపత్రిలో వందలమంది రోగులు ఉన్నారు. 2023 అక్టోబరులో కూడా ఇదే ఆసుపత్రికపై ఇజ్రాయెల్ తొలుత బాంబుదలతో గగనతల దాడి చేసింది. ఆనాడు వందలమంది మరణించారు.



## నాకు అర్హత లేదా?

(3వ పేజీ తరువాయి)

వస్తే మునుగోడును మరింత అభివృద్ధి చేద్దాం అని అనుకున్నానని కొందరూ మంత్రి పదవి రాకుండా అడ్డుపుల్ల వేస్తున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. మంత్రి పదవికి నాకు అర్హత లేదా ధర్మంగా, న్యాయంగా , పార్టీకోసం పని చేస్తున్న నాకు బరాబర్ మంత్రి పదవి ఇవవాల్సిందేనని అన్నారు. కాంగ్రేస్ అదిష్టానం ఇచ్చిన మాట ప్రకారం మంత్రి పదవి ఇస్తుంటే నల్లగొండకు చెందిన పెద్ద మనిషి జానారెడ్డి డిల్లీ పెద్దలకు లెటర్లు రాస్తున్నాడని అన్నారు. రాజగోపాల్‌రెడ్డి ఎవ్వరికి భయపడే వ్యక్తి కాడు. ఎప్పుడు ధర్మం న్యాయం వైపే ఉంటాడని అన్నారు. రాజగోపాల్‌రెడ్డికి సహనం ,ఓపిక నసిస్తే ఎంచేస్తాడో ఎవ్వరికి తెలియదని ఏదైన జరుగవచ్చునని అన్నారు. 16నెలల నుండి మంత్రివర్గ విస్తరణ జరగలేదని అన్నారు. మత్రివర్గ విస్తరణ జరిగితే పార్టీ కోసం ప్రజల కోసం పోరాడే వారికి మాత్రమే పదవులు ఇవ్వాలని అధిష్టానం దృష్టిలో నేను ఉన్నానని దాని కోసం డిల్లీ వెల్లి పైరవీలు చేయను అని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీ జెండా ఎగురబోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం, డిసిసిబి డైరెక్టర్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రేస్ మండల అద్యక్షుడు కొరిమి ఓంకారం , పట్టణ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్‌గౌడ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దోటి సుజాతవెంకటేశ్ యాదవ్ , కోడి శ్రీనివాసులు , సిపిఐ మండల కార్యదర్శి నల్పరాజు సతీష్ కుమార్ , జాజుల అంజయ్య గౌడ్, నారబోయిన రవి, బుజ్జి, జక్కలి ఐలయ్య యాదవ్ , బొల్గూరి నర్సింహ్మా, తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలు (మూడవ పేజీ తరువాయి)

నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. పలుచోట్ల ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీలకు పెరుగుతాయన్నారు. ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో అక్కడక్కడ వడగాలులు వీస్తాయన్నారు. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేశామన్నారు. ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపారు. సోమవారం కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలో వడగాలులు వీస్తాయని, ములుగు, కొత్తగూడెం, ఖమ్మంలోని పలుచోట్ల ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.

## జిఓ జారీ (మూడవ పేజీ తరువాయి)

చేర్చి వీరికి 1శాతం రిజర్వేషన్లు కల్పించడం జరిగిందని చెప్పారు. అదేవిధం గాఎస్‌సి జనాభాలో 62.74 శాతంగా ఉన్న మధ్యస్తంగా ప్రయోజనం పొందిన 18 కులాలను గ్రూప్ 2లో పొందపర్చివారికి 9 శాతం రిజర్వేషన్లను కల్పించామన్నారు. గ్రూప్ 3లో ఎస్‌సి జనాభాలో 33.963 శాతంగా ఉన్న సాపేక్షంగా మెరుగైన వర్గాలుగా ఉన్న 26 కులాలకు 5 శాతం రిజర్వేషన్లు కల్పించినట్లు మంత్రి వెల్లడించారు. తద్వారా దశబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న ఎస్ సి ఉప కులాల వర్గీకరణ రిజర్వేషన్ల డిమాండ్‌ను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నెరవేర్చిందని చెప్పారు. 2011 జనాభా లెక్కల ఆధారంగా ఎస్‌సిలకు ప్రస్తుతం 15 శాతం రిజర్వేషన్లు అమలులో ఉన్నాయని, అయితే తెలంగాణలో ఎస్‌సిజనాభా దాదాపు 17.5 శాతానికి పెరిగిందని మంత్రి పేర్కొన్నారు. 2026 జనాభా లెక్కల డెటా అందుబాటులోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రిజర్వేషన్లను పెంచే విషయాన్ని పరిశీలిస్తుందని ఆయన అన్నారు.

## కాల్పులు విరమించాలి

(మూడవ పేజీ తరువాయి)

భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. ఇటీవలే వంట గ్యాస్ ధరలను అమాంతం పెంచి పేద ప్రజలపై భారాలు మోపారని అన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటినా వాటిని నియంత్రించడంలో విఫలం అయ్యారని అన్నారు. మోదీ ప్రభుత్వం దుష్పరిపాలనకు వ్యతిరేకంగా కలిసి వచ్చే లౌకిక శక్తులతో పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ నెల 21న మోదీ ప్రభుత్వ దుష్పరిపాలనకు వ్యతిరేకంగా ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా నిరసనలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు, జనగామ జిల్లా కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి, మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి, వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, భూపాలపల్లి జిల్లా కార్యదర్శి కోరమీ రాజ్ కుమార్, ములుగు జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జున్ రావు, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు, రాష్ట్ర సమితి సభ్యులు అజయ్, పంజాల రమేష్, ఆదరి శ్రీనివాస్, ఎస్.కె భాష్మియా, నల్లు సుధాకర్ రెడ్డి, కట్టెబోయిన శ్రీనివాస్, ఎన్ అశోక్ స్టాలిన్ తదితరులుపాల్గొన్నారు.

## భూభారతి

(మూడవ పేజీ తరువాయి)

సమస్యలు రాకుండా పకడ్బందీగా ఫైర్వాల్స్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. భూ భారతి నిర్వహణ బాధ్యతను విశ్వసనీయత సంస్థకు అప్పగిస్తే బాగుంటుందని సూచించారు.

**నేడు 'భూ భారతి'ప్రారంభం**

డాక్టర్. బి.ఆర్. అంబేడ్కర్ జయంతి సందర్భంగా సోమవారం ''భూ భారతి పోర్టల్''ను ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారు. భూ భారతి చట్టానికి సంబంధించిన విధి విధానాలను కూడా సిఎం విడుదల చేయనున్నారు. ప్రయోగాత్మకంగా మూడు జిల్లాల్లోని మూడు మండలాల్లో 'భూ భారతి'ని పోర్టల్ అమలులోనికి రానుంది. ఈనెల 15 నుంచి భూ భారతి అమలులోనికి రానుంది. భూ సమస్యలకు సంబంధించి భూ బాధితుల నుంచి ప్రభుత్వం దరఖాస్తులను స్వీకరించనుంది. ఇప్పటి వరకు గత ప్రభుత్వం ప్రారంభించిన 'ధరణి' పోర్టల్‌లో పలు మార్పులు, చేర్పులు చేయడంతో పాటు, లోపాలను సవరించి,రాష్ట్ర వ్యాప్తంగా భూ భారతి పోర్టల్ అమలులో ఉంటుంది. ధరణిలో ఉన్న 33 మాడ్యూల్స్‌ను ఆరుకు కుదించారు. కాగా ధరణి చట్టంలో సాదాబైనామాల అంశం పొందుపర్చలేదు. కానీ ప్రస్తుత భూ భారతి చట్టంలో సాదాబైనామాల క్రమబద్ధీకరణ అంశాన్ని కూడా పొందరుపర్చారు. ఆయా భూ సమస్యల ఆధారంగా వాటిని పరిష్కరించే బాధ్యతను ప్రభుత్వం తహసిల్దార్ నుంచి ఆర్‌డిఒ, అదనపు కలెక్టర్, కలెక్టర్, ఆ తర్వాత సిసిఎల్‌కు ఇలా అధికార వికేంద్రీకరణ చేసింది. గ్రామ రెవెన్యూ పరిపాలన అధికారులకు మాత్రం గ్రామ స్థాయిలో సమస్యలను, పరిస్థితులను , వాస్తవ పరిస్థితులను రాసి రెవెన్యూ అధికారులకు పంపించాల్సి ఉంటుంది.

# సూడాన్‌లో ఆగని దాడులు

### స్వచ్ఛంధ సేవకులు సహా 114 మంది మృతి

**ఖార్టూమ్:** ఈశాన్య ఆఫ్రికాదేశం సూడాన్‌లో రెండు సైనిక వర్గాలమధ్య గడచిన 22 నెలలుగా జరుగుతున్న అత్యర్యుద్ధం చల్లారడలేదు. గడచిన రెండు రోజులుగా ఉత్తర డార్ఫర్ రాష్ట్ర రాజధాని ఎల్‌ఫాషర్ ప్రాంతంలో తాత్కాలిక శిబిరాలు వేసుకుని తలదాచుకున్న శరణార్థులపై ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్స్ (ఆర్‌ఎస్‌ఎఫ్) చేసిన దాడుల్లో 114 మందిపైగా పౌరులు మరణించారు. జామ్ జామ్ శరణార్థ శిబిరంపై శుక్రవారం జరిపిన దాడుల్లో 100 మంది మరణించారు. అబూ షౌక్ శరణార్థ శిబిరంపై శనివారం పొద్దుపోయాక జరిపన దాడుల్లో మరో 14 మందికిపైగా ప్రజలు మరణించారు.మరణించినవారిలో స్వచ్ఛంధసేవకులుగా వచ్చి ఆసుపత్రులు నడుపుతున్న తొమ్మిదిమంది సిబ్బంది ఉన్నారు. గత ఏడాది మే నెల నుండి ఎల్‌ఫిషర్ ప్రాంతంలో ఆర్‌ఎస్‌ఎఫ్, ఎస్‌ఎఎఫ్ వైరి సైన్యాలమధ్య ఉద్ధృతపోరాటం జరుగుతోంది. ఈ పోరాటంలో భాగంగా సామాన్య ప్రజలు మరణించారు. సూడాన్‌లోని సైనిక ప్రభుత్వంలో ఉన్న రెండు వర్గాలమధ్య 2023 ఏప్రిల్ 15వ తేదీన రంజాన్ పర్వదినం సందర్భంగా విభేదాలు తలెత్తాయి. అబ్దెల్ ఫతా అల్‌బుర్హాన్ నాయకత్వానగల సూడానీస్ ఆర్మ్‌డ్ ఫోర్సెస్ (ఎస్‌ఎఎఫ్)కు, పారామిలిటరీ ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ (ఆర్‌ఎస్‌ఎఫ్), దాని మిత్రకూటమి జంజబీట్ నాయకుడు హేమెడ్టిలతో చెలరేగిన ఘర్షణ ఈ రెండు వర్గాలమధ్య అధికారంకోసం అంతర్యుద్ధంగా మారింది. ఇంకా కొన్ని మైనరు గ్రూపులు కూడా వీటితో జతకలిశాయి. ఈ అంతర్యుద్ధం ఎడతెగకుండా కొనసాగడంవల్ల దేశరాజధాని ఖార్టూమ్ రాష్ట్రంలోనే 61,000 మంది మరణించారు. ఈ ఏడాది ఫిబ్రవరి నాటికి దేశంలో అంతర్గతంగా 80.80 లక్షలమంది యుద్ధ ప్రాంతాల నుండి ఇళ్ళువదలి సురక్షిత ప్రాంతాలకు దూరంగా పారిపోయారు. మరో 30.50 లక్షలమంది ప్రజలు దేశం విడిచి వెళ్ళిపోయారు. ప్రభుత్వస్థావరాలు, ఆయుధ కేంద్రాలపై ఆర్‌ఎస్‌ఎఫ్ కూటమి చేస్తున్న దాడులతో హింస విస్తరించింది. ఆర్‌ఎస్‌ఎఫ్ దళాలు దాడులు చేస్తూ గడచిన రెండు సంవత్సరాలుగా అనేక ప్రభుత్వ భవంతులను, స్థావరాలను తన స్వాధీనంలోకి తెచ్చుకుంది. అంతర్జాతీయ ప్రపంచం జోక్యం చేసుకుని 2023లో జెడ్డాలో సంప్రతింపులు చేసి ఒప్పందం కుదిర్చినప్పటికీ రెండు వర్గాలమధ్య అంతర్యుద్ధాన్ని నివారించలేకపోయారు.



## భారీ విస్ఫోటనం

(మూడవ పేజీ తరువాయి)

కర్మాగారంలో పనిచేస్తున్న పురం పాప, అప్పికొండ తాతబాబు, సంగతి గోవిందు, గుంపిన వేణుబాబు, సేనాపతి బాబురావు, దాడి రామలక్ష్మి, దేవ ర నిర్మల, మనోహర్ మరణించినట్లు వైద్య సిబ్బంది తెలిపారు. జల్లూరు నా గరాజు, మడగల జానకిరామ్, సంగరాతి శ్రీను, సియాధుల గోవిందుతో పా టు కొంతమందికి తీవ్ర గాయాలయ్యాయి. వారందరికీ స్థానిక సీహెచ్ సీలో ప్రాథమిక వైద్యం అందించి... మెరుగైన వైద్యం కోసం విశాఖ కేజీహెచ్‌కు త రలించారు. కర్మాగారంలో అగ్నిప్రమాదం జరిగిన సమయంలో చుట్టు పక్క రైతులు వచ్చి మంటల్లో చిక్కుకున్న కార్మికులను రక్షించడానికి ప్రయత్నించారు. మంటలు ఎగసి పడటంతో సాధ్యపడలేదు. ప్రమాద స్థలంలో మృతు ల కుటుంబ సభ్యులు ఆర్తనాదాలు అందరినీ కంటతడి పెట్టించాయి. ఘట నా స్థలాన్ని అనకాపల్లి కలెక్టర్ విజయకష్ణన్ పరిశీలించారు. క్షతగాత్రుల కు టుంబాలకు ధైర్యం చెప్పారు. ఈ ఘటనపై విచారణకు ఆదేశించారు. కా గా... మతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. అగ్నిప్రమాదంలో మరణించిన ఒక్కొక్కరికీ రూ.15 లక్షల చొప్పున ఆయా కుటుంబాలకు పరిహారంగా అందించనున్నట్లు రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. అగ్నిప్రమాదం ఘటన గురించి తెలుసుకున్న మంత్రి అనిత హుటాహుటిన ఘటనాస్థలికి వచ్చి ప్రమాదం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడుతూ అనకాపల్లి అగ్నిప్రమాదంపై స్థానికులు, అధికారులతో మాట్లాడినట్లు తెలిపారు. ప్ర మాదం జరిగిన వెంటనే అధికారులు సహాయక చర్యలు చేపట్టారన్నారు. ప్రమాదంలో ఎనిమిది మంది మతిచెందగా... ఎనిమిది మందికి గాయాలయ్యాయన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించినట్లు తెలిపారు. అగ్నిప్రమాదంపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యా ణ్, మంత్రి లోకేశ్ ఆరా తీశారన్నారు. ఈ ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరుగుతుందని చెప్పారు. బాధ్యులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గతంలో ఇలాంటి ఘటనలు జరిగితే రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్ష ల చొప్పున పరిహారం ఇచ్చేదని, సీఎం చంద్రబాబు మానవతా దక్పథంతో ఇ చ్చిన ఆదేశాలతో రూ.15 లక్షల పరిహారం ప్రకటిస్తున్నట్లు అనిత వెల్లడించా రు. మంత్రి అనిత వెంట అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్ కూడా ఉన్నారు.

**చంద్రబాబు దిగ్భ్రాంతి**

బాణసంచా తయారీ కేంద్రంలో సంభవించిన అగ్నిప్రమాద ఘటనపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హోంమంత్రి అనిత, కలెక్టర్, ఎస్పీల తో ఆయన ఫోన్‌లో మాట్లాడారు. బాధితుల పరిస్థితిని అడిగి తెలుసుకున్నా రు. క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిని సీఎంకు అధికారులు వివరించారు. మరోవైపు, స్పీకర్ అయ్యన్నపాత్రుడు... క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని నర్సీపట్నం ఆర్డీవోను ఆదేశించారు. నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి లో బెడ్లు, వెంటిలేటర్లు, సిబ్బందిని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. బాణసంచా పరిశ్రమలో జరిగిన అగ్నిప్రమాదంలో ఎనిమిది మంది మరణించడం దురదష్టకరమని మంత్రి నారా లోకేశ్ అన్నారు. బాధిత కుటుంబాల కు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. మతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## భూముల భద్రత కోసమే

(మూడవ పేజీ తరువాయి)

చేయబోతున్నామన్నారు. పోర్టల్ ప్రారంభం కాగానే ఒకేసారి భూ యజమానులందరూ తమ భూమి వివరాలు తెలుసుకునేందుకు పోర్టల్‌ను సందర్శించవద్దని, తద్వారా సాంకేతిక సమస్యతో పోర్టల్ నిలిచిపోయే ప్రమాదం ఉన్నదని సూచించారు. కొంతమంది ఉద్దేశ పూర్వకంగా పోర్టల్‌ను స్టక్ చేయాలని భావిస్తే, తగిన చర్యలు తీసుకునేందుకు తగినయంత్రాంగాన్ని కూడా సిద్ధం చేశామన్నారు.

**రెండు,మూడువారాల్లో ఆధునీక సాంకేతిక విధానానికి టెండర్లు**

'భూ భారతి ' పోర్టల్‌కు సంబంధించి ఆధునీక సాంకేతిక అభివృద్ధికి రెండు,మూడు వారాల్లో టెండర్లను ఆహ్వానిస్తామని,మొత్తంగా 9 మాసాల్లో కొత్త పోర్టల్‌ను రూపొందిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.రాబోయే 50 నుంచి 70 సంవత్సరాలను దృష్టిలో పెట్టుకుని ఆధునీక సాంకేతికత విధానాన్ని రూపొందిస్తామన్నారు. అప్పటి వరకు ప్రస్తుతం ధరణిలో కొన్ని పొరపాట్లను, ఇతర అంశాలను తొలగించి ప్రస్తుత పరిస్థితులకు అనుగణంగా అప్‌డేట్ చేశామన్నారు. వచ్చేనెల మొదటివారంలో గ్రామ రెవెన్యూ పాలనా అధికారులను నియమిస్తామన్నారు.రెవెన్యూ అధికారులకు గ్రామ స్థాయి నివేదికను రాసి పంపించాల్సి ఉంటుందని, అందుకే గ్రామ రెవెన్యూ అధికారులకు అర్హతను విధించామని వివరించారు.

**33 మాడ్యూల్స్‌ను ఆరుగా తగ్గించాం:** 'భూభారతి'లో తహసిల్దార్ స్థాయి నుంచి సిసిఎల్ వరకు సుమారు ఐదు స్థాయిలలో భూ సమస్యల పరిష్కా రానికి వీలుగా అధికారాలు వికేంద్రీకరించామని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వివరించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదుల సంఖ్య ఆధారంగా ట్రిబ్యునల్స్‌ను ఏర్పాటు చేస్తామని, భూ సమస్యలు తగ్గితే ట్రిబ్యునల్స్‌ను కూడా కుదిస్తామని వివరించారు. ధరణిలో 33 మాడ్యూల్స్ ఉంటే, ప్రస్తుతం వాటిని ఆరు మాడ్యూల్స్‌గా తగ్గించామని, మరింత సులభతరం చేశామన్నారు. భూ భారతి అమలు జరిగే మూడు మండలాల్లో తాను పర్యటించి, స్థానిక పరిస్థితులను తెలుసుకుంటానని పొంగులేటి అన్నారు. ఆయా జిల్లాలకు చెందిన మంత్రులు కూడా పర్యటిస్తారని,భూ భారతి పట్ల అవగాహన పెంచేందుకు కలెక్టర్ల ఆధ్వర్యంలో అవగాహనా సదస్సులను నిర్వహించనున్నట్టు వెల్లడించారు. ఎన్నోఏళ్లుగా పోడు సాగు చేసుకుంటున్న వారికి ప్రభుత్వం పూర్తి భద్రతను కల్పిస్తామన్నారు. పోడు భూముల అంశం కేంద్రం అటవీ చట్టం పరిధిలోనిదని, అందుకే పోడు వ్యవసాయ అంశాన్ని తాము చట్టంలో పొందుపర్చలేకపోయామని మంత్రి వివరించారు.

**ఆధార్ తరహా 'భూ ఆధార్' అమలు**

**31 నుంచి 32 శాతం పెరిగిన రిజిస్ట్రేషన్లు :** ఆధార్ తరహా భూఆధార్‌ను ప్రవేశపెడుతామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. రిజిస్ట్రేషన్ సమయంలో సర్వే మ్యాప్‌ను తప్పనిసరి చేస్తామని, ప్రజలు స్వచ్ఛందంగా ఇచ్చే మ్యాప్‌లను పరిగణలోకి తీసుకుంటామన్నారు. భూమిని సర్వేచేసి మ్యాప్ రూపొందించేందుకు ఆరువేల వకు లైసెన్స్ కలిగిన సర్వేయర్లను నియమిస్తామని,వారికి శిక్షణ ఇస్తామన్నారు. సర్వేయర్లు ఇచ్చే మ్యాప్‌లను ప్రభుత్వంలోని అధికారులు కూడా పరిశీలిస్తారన్నారు. భూ కబ్జాలపై గుర్తు తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫిర్యాదులపైన కూడా విచారణ చేపడుతామన్నారు. స్టాంప్స్, రిజిస్ట్రేషన్‌లో స్లాట్ బుకింగ్ విధానాన్ని ప్రవేశపెట్టిన తర్వాత గత ఏడాదితో పోలిస్తే ప్రస్తుతం 31 నుంచి 32 శాతం రిజిస్ట్రేషన్ల సంఖ్య పెరిగిందని తెలిపారు. గత ధరణిలోని పార్ట్ బిలో 18లక్షల ఎకరాలకు సంబంధించిన దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, ఇందులో కేవలం 6 ఎకరాలు మాత్రమే వివిధ ప్రభుత్వ శాఖల పేర్లపైన ఉన్నదని మంత్రి అన్నారు.

## సాధించే వరకు విశ్రమించబోం

(మూడవ పేజీ తరువాయి)

పశ్య పద్మ నేతృత్వంలో ప్రచార బయలు దేరి వెల్లింది. ఈ జాతాను హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యాలయం వద్ద రైతులు మాధవరెడ్డి, శ్రీశైలం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ, ఉపాధ్యక్షులు ఎం. ప్రభులింగం, రాష్ట్ర కోశాధికారి డిజి నరేంద్ర ప్రసాద్,దేవ భక్తుని సంధ్య, నిమ్మల నరసింహ,విష్ణువర్ధన్ రెడ్డి స్వరూప, సుధాకర్ గౌడ్, సుభాన్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యాదర్శి నిమ్మల నరసింహ్మాతో కూడిన ప్రచార బృందానికి ఎఐకెఎస్ జెండాను అందజేశారు. ఈనెల 15వ తేదీన నాగపట్నంలోని ఎఐకెస్ మహాసభల ప్రాంగణంలో ప్రచార జాత బృందం ఈ జెండాను జాతీయ నాయకులకు అందజేయనున్నారు. ఈ ఈ సందర్భంగా పశ్య పద్మ మాట్లాడుతూ పంటలకు మద్దతు ధరల గ్యారెంటీ చట్టం, రుణమాఫీ చట్టం,జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానం ముసాయిదా ఉపసంహరణ, పంటల బీమా పథకాన్ని రైతులకు అనుకూలంగా సవరించి అమలు చేయాలని తదితర ప్రధానమైన డిమాండ్ల పై అఖిల భారత కిసాన్ సభ పోరాడుతోందని చెప్పారు. మహత్తర రైతాంగ ఉద్యమాలు, రైతాంగ సాయుధ పోరాటాలకు నాయకత్వం వహించిందన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం, పశ్చిమబెంగాల్ లో తెభాగ రైతాంగ తిరుగుబాటు, కేరళలో పున్నప్ర రైతాంగ పోరాటం, మలబారు రైతాంగ పోరాటం, ఆయా రాష్ట్రాలలో రైతాంగ ఉద్యమాలు పోరాటాలలో అఖిల భారత కిసాన్ సభ అగ్రగామి పాత్ర నిర్వహించిందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలోమేడ్చల్ జిల్లా అధ్యక్షులు జంగయ్య యాదవ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొంతం మాధవరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు చల్లా నారాయణరెడ్డి, విష్ణువర్దన్‌రెడ్డి, సుభాన్‌రెడ్డి, సుధాకర్ గౌడ్, శ్రీశైలం, గుండాల శివుడు, శాంత లింగం, చంద్రకళ. బి.అంజమ్మ ఎండి ఫాతిమా. నత్తి పద్మ తదితరులు పాల్గొన్నారు.

**చౌటుప్పల్‌లో ప్రచార జాతకు ఘన స్వాగతం :** ఎఐకెఎస్ ప్రచార జాత బృందానికి చౌటుప్పల్లో ఘన స్వాగతం లభించింది. రైతాంగ ఉద్యమ నేతలు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చన గోని గాలయ్య, సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి, మునిసిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి ,రైతు సంఘం నాయకులు చిలువేరు అంజయ్య, రెహమాన్, టంగుటూరి రాములు, దాసరి అంజయ్య, బోయ మంకులు గుండెబోయిన భాస్కర్ ,దాసరి యాదయ్య, బెదరకోట యాదయ్య వనమాల దశరథ, ఉబ్బు దర్శన్ తదితరులు స్వాగతం పలికారు. అనంతరం అక్కడి నుంచి ప్రచార జాత బృందం బయలుదేరి వెళ్లింది. మిర్యాలగూడ, దాచేపల్లి, ఏల్చూర్, సంతమాగలూరు, నెల్లూరు, తడ, ఆరంభాకం, చంగల్పట్టు, గుమ్మడిపూడి, కడలూరు, పాండిచ్చేరి, నాగపట్నం చేరుకో నుందని పశ్య పద్మ తెలిపారు. హైదరాబాద్ వేదికంగా 29 వ జాతీయ మహాసభలు నిర్వహించుకున్న నేపథ్యంలో 30 వ మహాసభలు నిర్వహించుకుంటున్న నాగపట్నంలో ప్రచార జాత బృందం ఎఐకెఎస్ జెండాను జాతీయ న్యాయకత్వానికి అందజేస్తుందని తెలిపారు.

## రూ.400 కూలీ

(మూడవ పేజీ తరువాయి)

సూచన చేసింది. రోజురోజుకూ రూపుదిద్దుకుంటున్న కొత్త సవాళ్ళను దృష్టిలో ఉంచుకుని ఈ ఉపాధిహామీ పథకాన్ని పునర్వ్యవస్థీకరించాల్సిన ఆవశ్యకతను కూడా పార్లమెంటరీ స్థాయీసంఘం పునరుద్ఘాటించింది. ఈ మేరకు పార్లమెంటుకు స్థాయీసంఘం గతవారం ఒక నివేదిక సమర్పించింది. ఇటీవల ముగిసిన బడ్జెట్ సమావేశాల సందర్భంగా గ్రామీణాభివృద్ధి–పంచాయతీరాజ్‌పై ఏర్పాటు చేసిన పార్లమెంటరీ స్థాయీసంఘం ఈ నివేదికను పార్లమెంటుకు సమర్పించింది. కేంద్ర ప్రభుత్వ పథకాలలో తలమానికం వంటి అత్యంత కీలకమైన ఈ పథకాన్ని అమలు చేసేదశలో పనిచేసిన కార్మికులకు వేతనాలు చెల్లించడానికి నిధులను విడుదల చేయడం లేదని, కేటాయింపులు స్తంభిస్తున్నాయని స్థాయీసంఘం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ పథకం సక్రమంగా అమలు జరుగుతోందా? లేదా? అనే విషయంపై సామాజిక సంస్థలు ఎప్పటికప్పుడు తనిఖీ చేయాల్సిన అవసరం ఉందని ఉద్ఘాటించింది. ఈ స్థాయీసంఘానికి కాంగ్రెస్‌పార్టీ ఎంపి సప్తగిరి శంకర్ ఉలక నాయకత్వం వహిస్తున్నారు. ఉపాధి హామీ పొందే కార్మికులు సంతృప్తిగా ఉన్నారా?లేదా? అనే విషయంపైనే ప్రధానంగా ప్రభుత్వం దృష్టిసారించాల్సి ఉంటుందని సప్తగిరి శంకర్ ఉలక చెప్పారు. వేతనాల చెల్లింపులలో జాప్యంవల్ల కార్మికులలో తీవ్ర అసంతృప్తి నెలకుని ఉందని, ఎక్కువమంది కార్మికులు ఈ పథకాన్ని ఆశ్రయిస్తున్నారా? అనే విషయాన్ని పరిశీలించాలన్నారు. ఈ పథకంకింద ఆర్థిక అక్రమాలు జరుగుతున్నాయా? అనే విషయంపై కూడా స్వతంత్ర సర్వే విభాగం దృష్టిసారించి లోతుగా తనిఖీ చేయాలని ఆయన సిఫార్సు చేశారు. ఈ పథకం పనితీరును సమీక్షించి కొత్త మార్పులతో పునర్వ్యవస్థీకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రస్తుతం ఇస్తున్న వందరోజుల పనిహామీకి బదులుగా 150 రోజులు పనిహామీ ఇవ్వాలన్నారు. అనేకమంది ఈ మేరకు డిమాండ్ చేస్తున్నారన్నారు. వాతావరణ నియంత్రణ, ప్రకృతి వైపరీత్యాల నుండి ఉపశమనం, కరువు ఉపశమన నిబంధన కింద పని నియంత్రణను 150 రోజుల నుండి 200 రోజులుకు పెంచాలని కోరారు. అటవీ ప్రాంతాలలో నివసించే షెడ్యూల్డు తెగలవారికి ఈ పథకం కింద 150 రోజులు ఇచ్చిన హామీతోపాటు అటవీహక్కుల చట్టంకింద కూడా వేతన స్థిరత్వాన్ని 150 రోజుల నుండి 200 రోజులకు పెంచాలని కోరారు. అదేవిధంగా 2021–22 సంవత్సరంలో దాదాపు జాబ్ కార్డులను భారీసంఖ్యలో 50.31 లక్షలు తొలగించారని, ఆధార్‌కార్డులలో చిన్న చిన్న అక్షరదోషాలు, పదాల తప్పుల పేరుతో ఈ ఉపాధిహామీ జాబ్‌కార్డులు తొలగించడాన్ని అన్యాయంగా ఆయన పేర్కొన్నారు. అందువల్ల వేలాదిమంది కార్మికుల వేతనాలు పడిపోయాయనీ, అర్హులైన కార్మికులకు పని ఇచ్చేందుకు నిరాకరిస్తున్నారనిఈ తప్పులను సరిదిద్దాలని సప్తగిరి శంకర్ ఉలక కోరారు.

## కాలనీల సమస్యలు పరిష్కరిస్తా..



**ప్రజాపక్షం/ఎల్‌బి నగర్:** కాలనీల సమస్యల పరిష్కారానికి తన సహాకారం ఉంటుందని హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి అన్నారు. ఆదివారం డివిజన్‌లోని సుభ్రద నగర్ కాలనీ సంక్షేమ సంఘం సమావేశంలో పాల్గొన్నారు. కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి మాట్లాడుతూ సమస్యలు దృష్టికి తేవాలని, జిఐఎస్ సర్వే ఆధారంగానే ఇంటి పన్ను అమలు అవుతుందన్నారు. కాలనీ అధ్యక్షులు లక్ష్మ ణ స్వామి, సుబ్రహ్మణ్యం, సోమిశెట్టి నారాయణ, అప్పారావు, నాగేశ్వర రావు, ఫణి కుమార్, అధికారులు నాగయ్య ఉన్నారు.

## స్వయం ఉపాధితోనే ఆర్థికాభివృద్ధి



**ప్రజాపక్షం/ ఇబ్రహీంపట్నం:** స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి చెందాలని ఇబ్రహీంపట్నంఎంఎల్‌ఎ మల్‌రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు.ఆదివారం ఇబ్రహీంపట్నంమండల కేంద్రం మంచాల్ రోడ్డు సమీపంలో జయశ్రీ సూపర్ మార్కెట్‌ను రంగారెడ్డి ప్రారంభించారు. ఎంఎల్‌ఎ మాట్లాడుతూ నాణ్యమైన నిత్యవసర వస్తువులు అందుబాటులో పెట్టి లాభర్జనతో పాటు పేరుప్రతిష్టలుసాధించాలనియాజమాన్యానికిసూచించారు. మార్కెట్ కమిటి చైర్మన్ గురునాథ్ రెడ్డి, కరుణాకర్, యాజమాన్యం జయశ్రీశేఖర్ రెడ్డి,నాయకులు మహీపాల్,విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## ఎంఎల్‌సి మల్లన్న వ్యాఖ్యలను ఖండిస్తున్నా : ఆళ్ల రామకృష్ణ



**ప్రజాపక్షం / ఖైరతాబాద్ :** కెసిఆర్ హయాంలో తొలగించిన 26 బిసి కులాలను తిరిగి తెలంగాణ బిసి జాబితాలో చేర్చవద్దని ఎంఎల్‌సి తీన్మార్ మల్లన్న, ఇతర ప్రొఫెసర్ల వ్యాఖ్యలను ఖండిస్తున్నామని తొలగించిన 26 బిసి కులాల పోరాట సమితి అధ్యక్షులు ఆళ్ల రామకృష్ణ పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఎపిలో 70 ఏళ్లుగా తోటి పేద బిసి కులాలు తమతోపాటే నివాసమున్నాయని గుర్తుచేశారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 26 బిసి కులాలను తిరిగి బిసి జాబితాలో చేరుస్తుంటే అడ్డుకోవడం సరికాదన్నారు. ఉమ్మడిఎపిలోని బిసి జాబితాలో ఉన్న ఏ ఒక్క తెలంగాణ బిసి కులాన్ని ప్రస్తుత ఎపి ప్రభుత్వం తొలగించలేదన్నారు. 11 ఏండ్లుగా అన్ని రంగాల్లో అన్యాయానికి గురైన 26 బిసి కులాలకు ఈ విద్యాసంవత్సరం నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపైన ఉన్నదని, దీనిపై బిసి కమిషన్ తక్షణమే స్పందించాలని ఆయన కోరారు.

## ఘనంగా 'నర్తనం' రెండో వార్షికోత్సవం



**ప్రజాపక్షం / ఖైరతాబాద్ :** నర్తనం ఆర్ట్స్ రెండో వార్షికోత్సవం రవీంద్ర భారతిలో ఆదివారం సాయంత్రం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్య ప్రదర్శనలు వీక్షకులను ఎంతగానో ఆకట్టుకొన్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, ఎంఎల్‌సి వాణిదేవిలు విచ్చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి, నృత్య ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా భరతనాట్య గురువు వర్షిణిని అభినందించారు. ప్రతిభావంతులైన నృత్యకళాకారులను తీర్చిదిద్దడంలో వర్షిణి నిరంతరంగా కృషిచేస్తున్నారని ప్రశంసించారు. కార్యక్రమంలో నాట్యగురువు మంజుల రామస్వామి, కొరియోగ్రాఫర్ అనీ మాస్టర్,కూచిపూడి నాట్యకారిణి ఇంద్రనియాల్ మేఘన, టెక్నాలజి డిపి వరల్డ్ అధినేత చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రబ్యాంక్ సర్కిల్‌లో చలివేంద్రం



**ప్రజా పక్షం/ గండిపేట:** మణికొండ మున్సిపల్ పరిధిలోనిఆంధ్ర బ్యాంకు సర్కిల్ లో ఆదివారం అరుణాచల సేవ సమితి తరుపున చలివేంద్రం ప్రారంభించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతులుగా విచ్చేసిన మణికొండ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రామ కృష్ణారెడ్డి, మాట్లాడుతూ వేసవికాలంలో దారిలో పోయే ప్రజానీకానికి దాహం వేస్తూ నీటితో ఎదురుచూసే ప్రతి ఒక్కరికి ఉచితంగా మంచి నీటి సౌకర్యాన్ని కల్పించి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం చాలా అభినందనీయమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బి.ర్.స్ నేతా మాల్యాద్రి నాయుడు , బి. జె పి నేతలు బీరప్ప , రవికాంత్ రెడ్డి , నార్సింగిమార్కెట్ కమిటీ మెంబర్ లక్ష్మి శ్రీ, సత్సన్గమ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విశిష్ట గోల్డ్, డైమండ్స్ ప్రారంభం



**ప్రజాపక్షం/సరూర్‌నగర్:** కొత్తపేటలో నూతనంగా ఏర్పాటు చేసిన విశిష్ట గోల్డ్ అండ్ డైమాండ్స్ 2 స్టోర్‌ను ప్రముఖ టాలివుడ్ నటి వైష్ణవి చైతన్య ఆదివారం ప్రారంభించారు. సినీనటి సందడితో ఆ ప్రాంతమంత కోలాహలంగా మారింది. వైష్ణవి చైతన్య మాట్లాడుతూ గోల్డ్ అండ్ డైమాండ్ జ్యూవెలరీ ఎంతో అద్భుతంగా డిజైన్ చేశారన్నారు. ఇక వెడ్డింగ్ కలెక్షన్‌కు విశిష్ట కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తుందన్నారు. అనంతరం విశిష్ట అతిథి సీఈఓ, డైరెక్టర్ సిందుజా, మేనేజింగ్ డైరెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ ప్రతి ఆభరణాన్ని అత్యున్నత నైపుణ్యం కలిగిన కారిగులు శ్రద్ధతో డిజైన్‌తో పాటు ప్రత్యేకతతో చేసినట్లు వివరించారు. ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్‌గుప్తా, టీపిసిసి ప్రచార కమిటీ కో కన్వినర్, అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్‌గుప్తా, మొగుళ్లపల్లి ఉపేందర్‌గుప్తా, ఎల్.వి.కుమార్, రిషీపాల్గొన్నారు.

## నేడు అంబేద్కర్ జయంతి



**ప్రజాపక్షం/ఎల్‌బి నగర్:** డా,, బిఆర్ అంబేద్కర్ జయంతి నేపథ్యంలో ఎల్‌బి నగర్ చౌరస్తాలో ఉన్న అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలను జిహెచ్‌ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మారెడ్డి నేతృత్వంలో ఆదివారంశుద్ధి చేశారు. బిజెపి నాయకులు రాణీరుద్రమదేవి, రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడారు. బిజెపి పిలుపు మేరకుఅంబేద్కర్ జయంతి సందర్భంగా విగ్రహాలను శుభ్రం చేసి సాయంత్రం దీపాలతోటి విగ్రహాలను అలకరించి ఉత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. మాజీ ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, బండారి భాస్కర్, మునగాల హరీష్‌రెడ్డి, గుండె కిరణ్ కుమార్, నరేష్ యాదవ్, యంజాల జగన్, భీమనపల్లి సిద్ధు తదితరులు పాల్గొన్నారు.

## పాతనగరం మెట్రో కారిడార్‌లో.. జోరుగా భూ సేకరణ

### 205 ప్రభావిత ఆస్తులకు ఇప్పటికే రూ. 212 కోట్లకు చెక్కుల పంపిణీ పూర్తి

### హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రో లిమిటెడ్ ఎం.డి. ఎన్‌విఎస్ రెడ్డి







**ప్రజాపక్షం/హైదరాబాద్:**మెట్రో రైల్ విస్తరణలో భాగంగా ఎంజిబిఎస్ నుండిచంద్రాయణగుట్ట వరకు 7.5 కిలో మీటర్లమార్గంలో విస్తరణ పనులు జోరుగా సాగు తున్నాయని హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ మెట్రో లిమిటెడ్ ఎం.డి. ఎన్‌విఎస్ రెడ్డి తెలిపారు. ప్రభావిత ఆస్తులను స్వాధీనం చేసుకుని, కూల్చి వేసే కార్యక్రమం స్థానికుల పూర్తి సహాయ సహకారాలతో ముమ్మరంగా సాగుతోందన్నారు. మొత్తం ఈ మార్గంలో 1100 ప్రభావిత ఆస్తుల ఉండగా, ఇప్పటి వరకు ఈ మార్గంలో 205 ఆస్తులకు చెక్కుల పంపిణీ జరిగిందన్నారు. ఆయా ఆస్తులకు సంబంధించిన రూ. 212 కోట్ల నష్ట పరిహారం ఇప్పటికే చెల్లించడం జరిగిందని ఆయన చెప్పారు. ఈ మార్గంలో ఇరు వైపులా చిక్కు ముడులుగా ఉన్న కొన్ని క్లిష్టమైన విద్యుత్, టెలిఫోన్ కేబుళ్లను అత్యంత అప్రమత్తంగా తొలగించి తమ ఇంజనీరింగ్ సిబ్బంది మార్గాన్ని సుగమం చేశారని ఎన్‌విఎస్ రెడ్డి తెలిపారు. మెట్రో అధికారులతో పాటు, రెవిన్యూ, పోలీస్ పర్యవేక్షణలో మెట్రో మార్గం విస్తరణ పనులు చురుకుగా సాగుతున్నాయన్నారు. ప్రభావిత ఆస్తుల యజమానులుస్వచ్ఛందంగా స్పందించి, ప్రభుత్వం నిర్ణయించిన నష్టపరిహారాన్ని ఆమోదించి ముందుకు వచ్చి తమ ఆస్తుల ను మెట్రోమార్గం కోసం ఇచ్చారన్నారు. ఇప్పటికే రోడ్డు విస్తరణ కోసం పలు భవనాలు, కట్టడాలను కూల్చివేసి, వాటి వ్యర్థాల తొలగింపు ప్రక్రియ కొనసాగుతుందన్నారు. సున్నితమైన కట్టడాలకు ఎలాంటి ముప్పు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఆయన చెప్పారు. రంజాన్ సందర్భంగా విస్తరణ పనుల వేగం కొంత తగ్గినప్పటికీ, ప్రస్తుతం మళ్ళీ పుంజుకున్నాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిఆదేశాలమేరకు త్వరితంగాపాత నగర మెట్రో విస్తరణ పనులు పూర్తి చేసి, కేంద్ర ప్రభుత్వ అనుమతి రాగానేపనులు ప్రారంభిస్తామని ఎన్‌విఎస్‌రెడ్డి తెలిపారు.

## ఎఐటియుసి మహాసభలకు తరలిరండి



**ప్రజాపక్షం/శేరిలింగంపల్లి :** ప్రజా వ్యతిరేక కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఏప్రిల్ 21,22వ తేదిన రంగారెడ్డి జిల్లా, శంషాబాద్ లో తలపెట్టిన మహసభలను విజయవంతం చేయాలని బిఓసి రంగారెడ్డి జిల్లా ప్రదానకార్యదర్శి కన్యగారి నర్సింహరెడ్డి, ఏఐటీయూసీ శేరిలింగంపల్లి అధ్యక్షుడు తుపాకుల రాములు లు పిలుపునిచ్చారు. ఆదివారం శేరిలింగంపల్లి మండల పరిధీలోని హాఫిజ్‌పేట్ లెబర్ అడ్డా దగ్గర కార్మిక సంఘాల సమీక్ష సమావేశం గోడ పత్రిక అవిష్కరణ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిఓసి రంగారెడ్డి జిల్లా ప్రధానకార్యదర్శి కన్యగారి నర్సింహరెడ్డి గోడ పత్రికను అవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన ఈ పది సంవత్సరాలలో కార్మిక, మనవ హక్కులను తుంగలో తొక్కి పెట్టుబడిదారులకు మేలు చేస్తున్నాడని, కార్మిక చట్టాలను సవరణ చేసి నాలుగు చట్టాలను కోడ్‌లోకి మార్చి కార్మిక వర్గం హక్కులను నాశనం చేశాడని అవేదన వ్యక్తం చేశారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను పెట్టుబడుదారులకు అనుకూలంగా మార్చి వారికి తొత్తులుగా బిజెపి ప్రభుత్వం మారిపోయిందని, మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపె వరకు పోరాడాలని సూచించారు. స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనాల జీవోలను సవరణ చేసి కొత్త జీఒలు తావాలని డిమాండ్ చేశారు. కార్మికులకు వ్యతిరేకంగా చేపడుతున్న నిర్ణయాలకు ఏప్రిల్ 21,22లలో నిర్వహించే సభలను విజయవంతం చేయాలన్నారు. ఎఐటియుసి నాయకులు కొండ య్య, తిరుపతయ్య,శ్రీను, రాములు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిపి మండల్‌కు భారతరత్న ప్రకటించాలి

### ఎంపి ఆర్.కృష్ణయ్య



**ప్రజాపక్షం / ఖైరతాబాద్ :** బిసి రిజర్వేషన్ల పితామహుడు బిపి (బిందేశ్వర ప్రసాద్)మండల్ కు భారతరత్న బిరుదు ప్రకటించాలని కేంద్రప్రభుత్వాన్ని రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య కోరారు. బిపి మండల్ వర్ధంతి సందర్భంగా ఆదివారం హైదరాబాద్ బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో యాదవ రాజ్యాధికార సాధన సమితి (వైఆర్‌ఎస్‌ఎస్), బిసి ఐక్య వేదిక సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన బిపి మండల్ అవార్డుల ప్రదానోత్సవ సభకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి, మాట్లాడారు. బిసిలు బాగా చదువుకొని అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. చట్ట సభల్లో బిసిలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. బిసిలు తమ హక్కుల కోసం ఉద్యమిస్తూనే రాజ్యాధికారంవైపు అడుగులు వేయాలని చెప్పారు. బిసి యువతకు రాజకీయ శిక్షణా శిబిరాన్ని ఏర్పాటు చేస్తానని ఆర్.కృష్ణయ్య తెలిపారు. వైఆర్‌ఎస్‌ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు బడుగుల నాగార్జున యాదవ్, బిసి ఐక్య వేదిక చైర్మన్ భేరి రాంచందర్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బిపి మండల్ విగ్రహాలను ప్రతిష్టించాలని కోరారు. అనంతరం పలు రంగాల్లో ప్రతిభ కనబరిచిన వారికి అవార్డులు బహూకరించారు. మాజీ మంత్రి కృష్ణ యాదవ్, గడ్డం శ్రీనివాస్ యాదవ్, నీలం వెంకటేశ్, ప్రొఫెసర్ సూరజ్ మండల్, నాగరాజు, సాయన్న,తదితరులు పాల్గొన్నారు.

## 'లస్టర్, లెగసీ' సిరీస్‌ను ఆవిష్కరించిన కీర్తిలాల్స్



**ప్రజాపక్షం/హైదరాబాద్:** భారతీయ ప్రసిద్ధ జ్యువెలరీ బ్రాండ్ అయిన కీర్తిలాల్స్, ప్రకృతిసిద్ధ వజ్రాభరణాల కళాత్మకతని వేడుక చేసుకునేలా ఉండే డిజైన్‌లతో విశిష్టమైన ఆరు ప్రత్యేక సేకరణలని ప్రదర్శించే గొప్ప సిరీస్‌ని 'లస్టర్, లెగసీ బై కీర్తిలాల్స్'గా ప్రవేశపెడుతున్నట్టు ప్రకటించింది. హైదరాబాద్‌లో తన 25 సంవత్సరాల ఉజ్వలమైన ఉనికికి గుర్తుగా కీర్తిలాల్స్ సోమాజీగూడ షోరూంలో ఒక ప్రత్యేక కార్యక్రమంలో ఘనంగా ఆవిష్కరించింది. ఈ సందర్భంగా కీర్తిలాల్స్ డైరెక్టర్ సూరజ్ శాంతకుమార్ మాట్లాడుతూ ఈ మైలురాయికి గుర్తుగా, వజ్రాభరణాలపై కేరట్‌కు రూ. 20,000 వరకూ ప్రత్యేకమైన తగ్గింపును కీర్తిలాల్స్ అందిస్తుందన్నారు. ఈ లస్టర్, లెగసీ సిరీస్‌లో ఆరు అద్భుతమైన సేకరణలు ఉంటాయని, వీటిలో ప్రతి ఒక్కటీ దాని విలాసం, శోభ, కాలాతీత సౌందర్యాలకి ప్రత్యేకమైన కలిగి ఉన్నాయన్నారు. మొత్తంగా ఈ సేకరణలు అన్ని, చక్కటి ఆభరణాల భవిష్యత్ డిజైన్‌లతో కలిపి కీర్తిలాల్స్‌వారసత్వాన్నిపుణికిపుచ్చుకున్నాయన్నారు. వీటిల్లో 30,000లకు పైగా సహజసిద్ధమైన వజ్రాభరణాల అద్భుత కళాకౌశలాన్ని ప్రదర్శిస్తున్నామని, అసాధారణ రూపకల్పనల శ్రేణిని చూసేందుకు ఆభరణ ప్రేమికులకు ఇదొక అసమానమైనఅవకాశంగాచెప్పారు.కీర్తిలాల్స్ నుంచి అత్యాధునిక వజ్రాన్ని కనిపెట్టే యంత్రాన్ని ప్రవేశపెట్టామన్నారు. ఈ అత్యాధునిక సాంకేతికత కలిగిన ఈ యంత్రం, వజ్రాల కొనుగోళ్ళలో పూర్తి పారదర్శకతని, ప్రామాణికతని హామీ ఇస్తుందని, తన ఖాతాదారులకి అత్యధిక నాణ్యత కలిగిన సహజసిద్ధ వజ్రాలని మాత్రమే అందించాలన్న కీర్తిలాల్స్ నిబద్ధతని ఇది బలోపేతం చేస్తోందన్నారు. కీర్తిలాల్స్ నిబద్ధతని ప్రతిఫలిస్తూ లస్టర్, లెగసీని సమర్పిస్తున్నందుకు సాంప్రదాయాన్ని గౌరవిస్తూనే ఆవిష్కరణలని అందిపుచ్చుకుంటూ సాగిన మా యాత్ర సారాన్ని ఈ సిరీస్ ప్రతిఫలిస్తోందన్నారు.

## ఆ 26 బిసి కులాలను తెలంగాణలో చేర్చొద్దు



**ప్రజాపక్షం / ఖైరతాబాద్ :** ఎపికి చెందిన 26 బిసి కులాలను తెలంగాణలో చేర్చే నిర్ణయాన్ని బిసి కమిషన్ విరమించుకోవాలని ప్రభుత్వాన్ని ఎంఎల్‌సి తీన్మార్ మల్లన్న కోరారు. ఆదివారం హైదరాబాద్ బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో బిసి 'ఎ' కులాల హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు ఎంఎస్ నరహరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడారు. వెనుకబడిన బిసి కులాల్లోనిసంచార జాతులు అభివృద్ధి చెందాల్సిన తరుణంలో వారి నోటికాడ బుక్కను లాగేసేలా బిసి కమిషన్ నిర్ణయం ఉన్నదన్నారు. హైకోర్టు తీర్పును ప్రభుత్వం ఉల్లంఘించడం సరికాదన్నారు. బిసి కులాల మధ్య పంచాయతీ పెట్టేలా వ్యవహరించొద్దని పేర్కొన్నారు. సమావేశంలో బిసి డా.భాగయ్య, కె.రామచందర్, ప్రొఫెసర్లు సాంబయ్య, పరమేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతంలో మెడికల్ షాపుల ఏర్పాటు అభినందనీయం

### ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్‌రెడ్డి



**ప్రజాపక్షం/కొత్తూరు:** గ్రామీణ ప్రాంతాల్లో మెడికల్ షాపులను ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం కొత్తూరు మండలం కోడిచర్ల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన అమ్మ ఫార్మసి మెడికల్ షాపును ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మెడికల్ షాపులు లేకపోవడంతో ప్రజలు పట్టణ ప్రాంతాలకు పరుగులు తీయాల్సిన అవసరం ఏర్పడుతుందని, నేడు గ్రామీణ ప్రాంతాల్లో మెడికల్ షాపులను ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని అన్నారు. నిజ జీవితంలో మెడికల్ అనేది ఒకభాగమైపోందని, అందుకు పట్టణ ప్రాంతాల నుండి గ్రామీణ ప్రాంతాలకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. యువత ఒకే రంగంలో కాకుండా విభిన్న రంగాల్లో రాణించేందుకు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. అమ్మ ఫార్మసి ఏర్పాటు చేసి యాజమాని శ్రీశైలంను ప్రత్యేకంగా అభినంధించారు. ఈ కార్యక్రమంలో నేతలు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మె సత్యనారాయణ, మండల అధ్యక్షుడు మెండె క్రిష్ణ, మాజీ సర్పంచులు జంగయ్య యాదవ్, మోహన్‌రెడ్డి, సంతోష్ నాయక్, గ్రామ కమిటి అధ్యక్షుడు జంగయ్య, నాయకులు మాణిక్‌రెడ్డి, నర్సింహ్మారెడ్డి, చెన్నయ్య, రాములు, మల్లేష్, కడాల శ్రీశైలం, శ్రీనివాస్ యాదవ్, శివచారి, సాగర్, దినేష్, సుదీర్, గుట్టరాజు, కిరణ్, మహేష్‌లు పాల్గొన్నారు.

## ఆదర్శ మునిసిపాలిటీగా అభివృద్ధికి కృషి చేస్తా

### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





**ప్రజాపక్షం/కొత్తూరు:** ఆదర్శ మున్సిపాలిటిగా అభివృద్ధి చేసేందుకు అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నామని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఆదివారం కొత్తూరు మున్సిపాలిటిలోని 9వ వార్డులో నూతనంగా వేసిన సిసి రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ మున్సిపాలిటిలో నెలకొన్న సమస్యలను ఒకే సారి కాకుండా దశల వారిగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఇందుకు ప్రజలందరు సహాకరించాలని సూచించారు. ఇప్పటికే మున్సిపాలిటిలో డబుల్ లైన్ సిసి రోడ్డు వేయడంతోపాటు సెంట్రల్ లైటింగ్‌ను ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. వార్డుల్లో నెలకొన్న సమస్యలను తెలుసుకొని ప్రణాళిక బద్ధంగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఏ సమస్య ఉన్నా ప్రజలు నేరుగా తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు వివరించారు. ప్రజాశ్రేయస్సు కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం ఇస్తుందని, దీన్ని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదే విధంగా కొత్తూరు మున్సిపాలిటిలోని సాయిరెడ్డి చెరువు పునరుద్ధరణ, పూడిక తీత పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటిలో భాగంగా సాయిరెడ్డి చెరువును అభివృద్ధి చేయనున్న సే ట్రీ సంస్థను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేకంగా అభినంధించారు. సాయిరెడ్డి చెరువు శిఖం మొత్తం 33ఎకరాల విస్తీర్ణంలో ఉండగా కొత్త పట్టా భూమి ఉందని తెలిపారు. ఈ చెరువు కింద సుమారు 30ఎకరాలు ఆయకట్టు ఉంటుందని, వర్షాకాలంలో పాటు కాలువల ద్వారా వచ్చి నీరు చెరుతుందని వివరించారు. సాయిరెడ్డి చెరువును అభివృద్ధి చేసేందుకు బెంగళూరు కేంద్రంగా పని చేస్తున్న సేట్రీ సంస్థ ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. పునరుద్ధరణలో భాగంగా చెరువు ఉపరితలాన్ని 10కరాల నుండి 33ఎకరాలకు పెంచడంతోపాటు చెరువలో 300మిలీయన్ లీటర్ల వర్షపునీరు నింపేలా డిజైన్ చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. బంజారు భూమిలో ఉన్న చెరువును నీటితో కళకళలాడే విధం గా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.మున్సిపల్ కాం గ్రెస్ అధ్యక్షుడు జె.సుదర్శన్ గౌడ్, మండల అధ్యక్షులు హరినాథ్‌రెడ్డి, కాంగ్రెస్ నేతలు ఎమ్మె సత్తయ్య, జగన్ గౌడ్, చింతసాయి తేజేశ్వర్, బాతుక రాజు యాదవ్, అనిల్, రవీందర్ యాదవ్, తుప్పర రాములు, తుప్పర బాలరాజులు పాల్గొన్నారు.

### నాణ్యమైన విద్యను అందించండి

**షాద్‌నగర్:** శాస్త్ర సాంకేతికతో కూడిన నాణ్యమైన విద్యను అంధించేందుకు యాజమాన్యం కృషి చేయాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సూచించారు. ఆదివారం పట్టణంలో ఇంటర్నేషనల్ డిల్లీ పబ్లిక్ 182వ శాఖను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలంటే సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన విద్యను అంధించాలని సూచించారు. పిల్లల ఉజ్వాల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని నాణ్యమైన విద్యను అందిస్తే విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకునే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రపంచంతో పోటీ పడే విధంగా విద్యార్థులను తయారు చేయాలని, వారి బంగారు భవిష్యత్‌కు బాటలు వేయాలని సూచించారు. షాద్‌నగర్ పరిసరా ప్రాంతాల్లో పేదలు అనేకమంది ఉన్నారని, వారి దృష్టిలో పెట్టుకొని ఫీజులను పెట్టేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సంస్థ జనరల్ మేనేజర్ సునీల్ కుమార్, షాద్‌నగర్ శాఖ మేనేజర్ సచిన్, ప్రిన్సిపల్ వెంకటరమణ, అకడమిక్ అడ్వైజర్ ఇమ్రాన్, కొందుర్గు మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మార్కెట్ వైస్ చైర్మెన్ బాబర్‌ఖాన్, బాలరాజుగౌడ్, పురుషోత్తం రెడ్డి, బచ్చలి నరేష్, మధురాపూర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉర్సు ఉత్సవాల్లో ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి



**ప్రజాపక్షం/పరిగి :** పరిగి నియోజకవర్గంలోని తిమ్మాయిపల్లి గ్రామంలో ఉర్సు ఉత్సవాల్లో స్తినిక నాయకులు ప్రజాపతినిధులో కలిసి పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి పాల్గోన్నారు. ఈ సందర్భంగా దర్గా వద్ద ముస్లిం మత పెద్దలు , ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలో పాల్గోన్నారు. ఈ కార్యక్రమంలో పరిగి మార్కెట్ కమిటి చైర్మన్ పరశురాంరెడ్డి , మండల పిఎసిఎస్ చైర్మన్ యాదవరెడ్డి , విజాయకుమార్‌రెడ్డి , రాఘవేదంర్‌రెడ్డి , యాదయ్యగౌడ్ , శ్రీకాంత్‌రెడ్డి , రామేష్‌గౌడ్ , సురేష్ , ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## ట్రెస్మా మేడ్చల్ జిల్లా నూతన కమిటీ



**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి :** తెలంగాణా రాష్ట్ర గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం (ట్రెస్మా) మేడ్చల్ జిల్లా నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శుడిగా శ్రీంకాత్‌రెడ్డి, బిరు ఆంజనేయులు, కోశాధికారిగా గిరిబాబులు ఎన్నికయ్యారు. శామీర్‌పేటలో ఆదివారం జరిగాయి. ఈ సందర్భంగా ట్రెస్మా మేడ్చల్ నూతన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ముస్ముందు పలు సమస్యలు ఎదురు కాబోతున్నాయని, వాటన్నిటిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సంఘటితంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

## కుమార్తె వివాహానికి కెసిఆర్‌ను ఆహ్వానించిన ఎమ్మెల్యే బండారి



**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి :** ఈ నెల 20న జరుగనున్న తన కుమార్తె వివాహానికి రావాల్సిందిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బిఆర్‌ఎస్ పార్టీ అధినేత కెసిఆర్‌ను ఆహ్వానించారు. ఆదివారం ఎర్రవెల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో కెసిఆర్‌ను కల్సిన ఎమ్మెల్యే వివాహ పత్రికను అందచేశారు.

## అంబేద్కర్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి

తాండూరు డివిజన్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్



**ప్రజాపక్షం/తాండూరు:** రాజ్యంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను తాండూరు డివిజన్‌లో ఈ నెల 14న నిర్వహించే జయంతి వేడుకలను జయంప్రదం చేయాలని తాండూరు డివిజన్ అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి అంబేద్కర్ అభిమానులు, ప్రజలు, కుల సంఘాలు, ప్రజా సంఘాలు, కార్మిక సంఘాల, అంబేద్కర్ యువజన సంఘాలు, విద్యార్థి సంఘాల నాయుకులు పెద్దఎత్తున్న పాల్గొనాలని కోరారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాండూరు డివిజన్ అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యుడు అధ్యక్షులు శ్రీనవాస్, ఉపాధ్యక్షుడు వై.రాములు,మేట్ల ఆశన్న, బుగ్గప్ప, పి.నర్సిములు, అబ్దుల్ వాబ్, ప్రధాన కార్యదర్శి ఆనంద్‌కుమార్, సహాయ కార్యదర్శి కె చంద్రయ్య, మల్లికార్జున్, ప్రకాష్, కోశాధికారి ఎం వెంకటేష్, కమిటీ సభ్యలు అంజిలప్ప, మల్కప్ప, రత్నం, సామిదాస్, కృష్ణ, గజలప్ప, బలరాం, సిహెచ్ రవికుమార్, రాజ్‌కుమార్, నర్సింహులు, సురేష్, విజయ్‌కుమార్, చందు, సుభాష్, భూమేష్, తదితరులు ఉన్నారు.

## కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ :ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి



**ప్రజాపక్షం/దోమ:** పరిగి నియోజకరవ్గంలోని దోమ మండల పరిధిలోని వివిధ గ్రామల కు చెందిన లబ్ధిదారులకు దిర్సంపల్లి గ్రామంలో 52మంది కల్యాణలక్ష్మి షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని రాష్టంలో పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షమ పథకాలు అందచడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. రైతు రుణమాఫీ, రైతు బీమ, ఉచిత సన్నబియ్యం, ఉచితబస్సు, రూ.500లకే సిలండర్ ఇవ్వడమే అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టాడం జరుగుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పిఎసిఎస్ చర్మన్ యాదవరెడ్డి, విజయకుమార్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, యాదయ్యగౌడ్, రామేష్ ,ఆశన్న గౌడ్ ,సాయిలు పాల్గొన్నారు.

## దాహార్తి తీర్చడానికి చలివేంద్రాలు

మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్ రెడ్డి



**ప్రజాపక్షం /ఘట్‌కేసర్ :** ప్రజల దాహార్ని తీర్చడానికి చలివేంద్రాలు దోమద పడుతుందని మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని నారపల్లి చౌరస్తాలో వేసవికాలన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల సౌకర్యార్థం టీంపీజే జగదీష్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు వేసవి కాలంలో ప్రయాణాలు చేసి వారి శరీరంలో నీరు త్వరితగతిన ఆవిరవుతుందని ప్రతి రోజు ఎండతీవ్రత ఎక్కువగా ఉండటంతో ఇబ్బందులు పడుతున్న బాటసారులకు చలివేంద్రం ఏర్పాటు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రాములు గౌడ్, మన్యం సత్యనారాయణ, హరినాథ్, ప్రవీణ్, బంటి, నరేందర్, కట్ట రాజు, కుమార్, నమీన్, కొప్పుల నర్సింగ్ రావు, చందు, లక్ష్మణ్, అరుణ్ ,తదితరులు పాల్గొన్నారు.

## షిరిడిసాయి ధ్యాన మందిరం 21వ వార్సికోత్సవ వేడుకలు

ఎమ్మెల్యే రామోహన్‌రెడ్డి



**ప్రజాపక్షం/దోమ:** పరిగి పట్టణంలోని శ్రీషిరిడి సాయి ధాన్యమందిరం 21వ వార్సికోత్సవ వేడకులను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ సాయి బాబా ఆశీస్సులు ప్రజలంత సుఖసంతోషాలతో బాబా ఆశీస్సులతో ప్రజలంతా అయురారోగ్యలతో ఉండాలని ఆకాంక్షించినట్లు తెలిపారు. ధైవచింతలతో మానసిక ప్రశాంతత పెంపోదుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యాక్షుడు లాలు కృష్ణ , దేవందర్‌రెడ్డి , జగన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనిధి యూనివర్సిటీ గుర్తింపు రద్దు చేయాలి

ఎఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ధర్మేంద్ర




**ప్రజాపక్షం / ఘట్కేసర్ :** సుప్రీంకోర్టు ఎఐసియుటి నిబంధనలకు విరుద్దంగా రూ.20 కోట్ల స్కాలర్‌షిప్ టెస్ట్ అంటూ సూసెట్ 2025 నిర్వహిస్తున్న శ్రీనిధి యూనివర్సిటీని రద్దు చేయాలని ఎఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె ధర్మేంద్ర డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు (ఎఐసియుటి) నిబంధనలకు విరుద్దంగా స్కాలర్‌షిప్ టెస్ట్ సుసెట్ 2025 నిర్వహిస్తున్న శ్రీనిధి యూనివర్సిటీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని యూనివర్సిటీ ముందు ఎఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ప్లేకార్డులు పట్టుకొని నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ధర్మేంద్ర మాట్లాడుతూ శ్రీనిధి యూనివర్సిటీ 20 కోట్ల రూపాయల స్కాలర్ షిప్ టెస్టులంటూ అక్రమంగా సిఎస్ఇ,(ఎఐఎంఎల్) సిఎస్ డేటా సైన్స్, సిఎస్సి ,సైబర్ సెక్యూరిటీ, వివిధ కోర్సులకు టెస్టు నిర్వహిస్తున్నారని ఈ టెస్ట్ నిర్వహణ సుప్రీంకోర్టు జడ్జిమెంట్ 2005కు వ్యతిరేకమన్నారు. శ్రీనిధి యూనివర్సిటీ విద్యార్థులను వారి తల్లిదండ్రులను మోసం చేయడమే యూనివర్సిటీ ప్రధాన అజెండాగా పెట్టుకున్నారన్నారు. పరీక్ష రాయడానికి ప్రతి విద్యార్థి నుండి 1000రూపాయలు పరీక్ష రుసుముగా స్వీకరించడం సిగ్గు చేటు అని మనరాష్ట్రంలో ఉన్న అన్ని ప్రైవేట్ యూనివర్సిటీలు గ్రూపుగా ఏర్పాడి పరీక్ష నిర్వహణ ఏజెన్సీ ద్వారా ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహించి తద్వారా సీట్లు కేటాయించాలని ఉన్నత న్యా స్థానం చెబుతున్నా శ్రీనిధి యాజమాన్యం మా త్రం నిబంధనలను ఉల్లంఘించడం చట్ట విరుద్ధమని అన్నారు. శ్రీనిధి యూనివర్సిటీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని టెస్టును నిలుపుదల చేయాలని అక్రమంగా ఇంజనీరింగ్ కోర్సులకు లక్షల రూపాయల డోనేషన్లు వసూళ్లు చేస్తున్న శ్రీనిధి పై విచారణ జరిపి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, ఎఐవైఎఫ్ మేడ్చ౧ల్ జిల్లా అధ్యక్షులు కార్యదర్శి సల్మాన్ బేగ్, టి సత్యప్రసాద్, రాష్ట్ర సమితి సభ్యులు శేఖర్, వెంకటేశ్వర్, కళ్యాణ్, రాజు, మహేష్, ప్రీతం, రాజేష్, మహేందర్,వంశి, అరుణ్, అవినాష్ , ఎండి అజీమ్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు అప్రమత్తంగా ఉండాలి

ఎస్‌పి నారాయణరెడ్డి



**ప్రజాపక్షం/ వికారాబాద్‌ప్రతినిధి:** జిల్లా వ్యప్తంగా నాసిరకం పత్తి విత్తనాల దందాకు తెరలేసింది. వానాకాలం సీజన్‌కు ముందే పలు గ్రామాల్లో ఏంజెట్లను నియమించుకొని వారి ద్వారా విక్రయాలు చేపట్టారు. నిరుద్యోగయువకులకు డబ్బులు అశ చూపి నకిలీ విత్తనాలను రైతులక అంటకడుతున్నారు. తాండూర్ నియోజకవర్గంలోని బాగాయిపల్లి చౌరస్తాలో 22క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తానాలను టాస్క్ ఫోర్స్, యాలాల పోలీసులు పట్టుకున్నారు. ప్లాస్టింక్ సంచులను పరిశీలించగా రూ.44లక్షల విలువైన 22క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలు బయటపడ్డాయి. ఇందులో ఆంధ్రప్రదేశ్‌లోని అన్నామయ్య జిల్లా కురుబల కొట మండల అంగళ్ల గ్రామనికి చెందిన నన్నపనేని శివనాగేశ్వరావు, గుంటురు జిల్లా చేబ్రోలుకు చెందిన దాసరి శ్రీనివాస్‌రావు, కొత్తకోటకు చెందిన నారాయణరెడ్డి నకిలి విత్తనాలను దుకాణాలు, రైతులకు విక్రయిండానికి వచ్చినట్లు పోలీసులు విచారణలో తేలింది. రాష్ట సహరిహద్దు ఉన్న కర్ణాటక రాష్టం నుంచి నకిలి విత్తనా దందా జోరుగా సాగుతుంది. హైదరాబాద్ బీజాపూర్ జాతీయ రహదారిపై కొండగల్ కు 45కిలోమిటర్ల దూరంలో కర్ణాటక కు చెందిన గుర్మిట్కల్ పట్టణంలో ఉంది. అక్కడ ఎరువుల వ్యాపారి నకిలి విత్తనాల దందా చేస్తున్నాట్లు తెలిసిందే . కర్ణాటక లోని జిన్నింగ్ మిల్లు నుంచి తక్కువ దరకు నాసిరకం పత్తి విత్తనాలు కొనుగోలు చేస్తాడు. వాటిని బ్రాండెడ్ కంపెనీల కవర్లలో ప్యాకింగ్ చేసి గ్రామాలకు సరాఫర చేస్తున్నాట్లు తగంలో అతనిపై కేసులు నమోదయ్యాయి. నకిలీ విత్తనాలను వికారాబాద్ జిల్లాలోని దౌల్తాబాద్ మండలలో ఏజెట్లు ఉన్నాట్లు తెలుస్తుంది. రెండేళ్ల క్రితం కొడంగల్ మండలంలో నందిగామ గ్రామశివారులో ఓ రైతు పొలం వద్ద 25కిలోల నకిలీ పత్తి నలు ఉన్నట్లు టాస్క్‌ఫోర్స్ అధికారుల గుర్తించారు. గోకఫస్లాబాద్ గ్రామనికి చెందిన వ్యక్తి వద్ద కొనుగోలు చేసినట్లు తెలిపారు. సోదలు నిర్వహించి 14క్వింటాళ్ల నాసిరకం పత్తి విత్తనాలు దొరికాయి. మరో రెండు నెలల్లో వానాకాలం సీజన్ ప్రారంభం కానుంది, ఈ తరుణంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని నణ్యమైన విత్తనాలు కొనుగోలు చేయాలని వ్యవసాయశాఖ అధికారులు కోరుతున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి జైలుకు పంపించిన ఇలాంటి సంఘటనులు జిల్లా వ్యప్తంగా మళ్లీ పునరావతం అవుతున్నాయి. ప్రతి ఏడాది అధికారుల దాడులు చేసిన నకిలీని అరికట్టలేకపోఉతున్నారు. వ్యవసాయాధికారులు ,పోలిసులు కఠిన చర్యలు తీసుకొని నకిలీ విత్తనాలను అరికట్టాలని రైతులు కోరుతున్నారు. నకిలీ విత్తనాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని ఏ మ త్రం అనుమానం వచ్చిన వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని జిల్లా ఎస్‌పినారాయణరెడ్డి తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తులు, అనుమతి లేని డీలర్ల వద్ద విత్తనాలు కొనుగోఉలు చేయరాదని సూచించారు. అధీకృత డీలర్ వద్దే కొనుగోలు చేసి రశీదు పోందలని జిల్లా ఎస్‌పి నారాయణరెడ్డి రైతులకు సూచించారు.

# రాజకీయ మనుగడ కోసం విద్వేషాలను రెచ్చగొడుతున్న బిజెపి

హరివర్ధన్ రెడ్డి, కూన శ్రీశైలం గౌడ్




**ప్రజాపక్షం/ నిజాంపేట్:** రాజకీయ మనుగడ కోసమే బిజెపి పార్టీ విద్వేషాలను రెచ్చగొడుతుందని మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌లు అన్నారు. ఎఐసిసి అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పదవ రోజు భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర కాంగ్రెస్ నేత కొలను శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొలను రాజశేఖర్ రెడ్డిల ఆధ్వర్యంలో కార్పొరేషన్‌లోని 26, 30, 31, 32, 33 డివిజన్‌లలో పాదయాత్ర చేస్తూ కాంగ్రెస్ నాయకులు, నాయకులు పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌లు విచ్చేసి డాక్టర్ బాబాసాహెబ్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలు పురవీధులలో తిరిగారు. ఈ సందర్భంగా హరివర్ధన్ రెడ్డి, కూన శ్రీశైలం గౌడ్‌లు మాట్లాడుతూ మహాత్మా గాంధీ వారసత్వాన్ని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌లను అవమానపర్చడం అంటే యావత్ దేశ ప్రజలను అవమానించినట్లేనని, బిజెపి పార్టీ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ, ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తుందని మండిపడ్డారు. రాజకీయ మనుగడ కోసం బిజెపి పార్టీ విద్వేషాలను రెచ్చగొడుతుందని ఆరోపించారు. బిజెపి అసమర్థ పాలన పై ప్రజలకు అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతోనే బస్తీ నుండి బజారు వరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. డివిజన్ స్థాయి, మండల, బూత్ స్థాయి పార్టీ నాయకులు, కార్యకర్తలు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని వారు సూచించారు. ప్రతి కార్యకర్త ఇంటింటికి తిరుగుతూ స్వాతంత్ర్య పోరాటంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలను మరియు స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం పార్టీ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని తెలిపారు. కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి నర్సిరెడ్డి భూపతిరెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్‌లు ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, జగదీష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, మదుసూదన్ రెడ్డి, కొలను జీవన్ రెడ్డి, హరియా నాయక్, రాజిరెడ్డి, ఇందిరా, జ్యోతి, వాసు, మదుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ రావు, మల్లికార్జున్, నారాయణ రెడ్డి, రాజేందర్, శ్రీనివాస రాజు, గిరీష్, దినేష్, గౌస్, కిషోర్, మార్తమ్మ, ఆంజనేయ వర్మ, రమేశ్, సత్యనారాయణ రెడ్డి, అశోక్, రఫత్, పవన్, శివకుమార్, మహిపాల్, రాము, సత్తిరెడ్డి, బాస్కర్ రెడ్డి, సురేశ్, జీవి రెడ్డి, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## కాలుష్య భూతం నుంచి ఆరోగ్యాలు కాపాడండి




**ప్రజాపక్షం/ నిజాంపేట్ :** కాలుష్య భూతం నుండి ప్రజల ఆరోగ్యాలను కాపాడండి మహాప్రభు అంటూ మల్లంపేట్, బొల్లారం చౌరస్తాలో బాచుపల్లి పలు కాలనీల వాసులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి నుండి మల్లంపేట్‌కి వెళ్లే మార్గంలో బొల్లారం చౌరస్తాలో రసాయన పరిశ్రమల నుండి కాపాడాలని కోరుతూ ర్యాలీ నిర్వహించి టెంట్ వేసుకుని నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి హరితవనం కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో పలు కాలనీల ప్రజలు భైటాయించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ బొల్లారం, పటాన్ చెరు, పాశ మైలారం, కాజిపల్లి, జీడిమెట్ల తదితర పారిశ్రామిక వాడల నుండి అనేక రసాయన పరిశ్రమలు వెదజల్లుతున్న కాలుష్యంతో బాచుపల్లి, నిజాంపేట్, మల్లంపేట్, బౌరంపేట్ తదితర ప్రాంతాల ప్రజలు నానా ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని, ఎన్నిసార్లు పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకి విన్నవించినా ఫలితం లేకుండా పోతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్చి తొమ్మిదిన భారీ ర్యాలీ చేశామని, మార్చి 15న ప్రజల నుండి సంతకాలను సేకరించి పిసిబి అధికారులకు మెమోరాండం అందజేశామని ఎట్టకేలకు పలు హామీలను ఇచ్చిన పిసిబి అధికారులు వాటిని నిలబెట్టుకోవడంలో విఫలమయ్యారని అన్నారు. ప్రతి రోజు ఇరవైనాలుగు గంటల పాటు పెట్రోలింగ్ ద్వారా గస్తీ నిర్వహించి బాధ్యులను పట్టుకుని శిక్షిస్తామని, తనిఖీలో దొరికిన పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకుంటామని, నిబంధనలకు విరుద్ధంగా కాలుష్యం వదులుతున్న పరిశ్రమల జాబితాను విడుదల చేస్తామని, వాటిని దూరప్రాంతాలకు తరలించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిన పిసిబి కనీసం పట్టించుకున్న పాపాన పోలేరని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైఆ అధికారులు స్పందించి కాలనీలకు కాలుష్యం రాకుండా, ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనలను మరింతగా ఉధృతం చేస్తామని హెచ్చరించారు. బాచుపల్లికి చెందిన పలు కాలనీల వాసులు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభకు వేలాదిగా తరలిరావాలి

తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి



**ప్రజాపక్షం/తాండూరు:** వరంగల్‌లో బిఆర్‌ఎస్ పార్టీ ఈ నెల 27న నిర్వహించ తలపెట్టిన పార్టీ రజతోత్సవ సభకు తాండూరు నియోజకవర్గం నుండి కార్యకర్తలు వేలాదిగా తరలి రావాలని తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం తాండూరులోని తన నివాసంలో వరంగర్ సభకు సంబంధించిన పోస్టర్‌ను పార్టీ నాయకులతో కలసి పైలెట్ రోహిత్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి రోహిత్ రెడ్డి మాట్లాడుతూ వరంగల్ సభను విజయవంతం చేద్దామని, తాండూరు నియోజకవర్గం నుండి భారి కార్యకర్తలు తరలి రావాలని, సొంత వాహాలనాలతో పాటు బస్సుల్లో వెళ్ళి సభను విజయవంతం చేద్దామని సూచించారు. ఈ నెల 27న నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో బిఆర్‌ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించాలని సూచించారు. నిత్యం ప్రజా సమస్యలపై పోరాడాలని, మళ్ళి వచ్చేది మన ప్రభుత్వమేనని, కెసిఆర్ మళ్ళి సిఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. తాండూరు నియోజకవర్గంలోని తాండూరు, యాలాల, పెద్దేముల్, బషీరాబాద్ మండలాలకు చెందిన పార్టీ ముఖ్య నాయకులతో సన్నాహకన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మహిళ నాయకురాలు శకుంతల, మండల పార్టీ అధ్యక్షులు రవిందర్‌రెడ్డి,నాయకులు శివకుమార్, రమేష్‌కుమార్, పార్టీ సీనియర్ నాయకులు విజయ్‌కుమార్, పట్లోళ నర్సిములు తదితరులు పాల్గోన్నారు.

### మహ్మదీయ ఆహ్లీ హదీస్ మాజీద్‌ను సందర్శించిన పైలైట్ రోహిత్‌రెడ్డి

తాండూరు పట్టణ పరిధి ఖాన్ కాలనీలో ముస్లిం వెల్ఫేర్ నాయకుల ఆహ్వానం మేరకు మహ్మదియా అహ్లీ హదిస్ మాజీద్‌ను మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి సందర్శించారు. ఆదివారం నిర్వహించిన హిద్ మిలాప్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు అప్పు,మాజీ కౌన్సిలర్‌లు, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఆర్‌టిసి బస్సు కిందపడి యువకుడి మృతి



**హైదరాబాద్ :** ట్రాఫిక్ పోలీసులను తప్పించుకునే క్రమంలో ఆర్‌టిసి బస్సు కింద యువకుడు పడి మృతిచెందిన సంఘటన ఆదివారం మధ్యాహ్నం బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఐడిపిఎల్ వద్ద చోటుచేసుకుంది. యువకుడి మృతిచెందడంతో అతడి బంధువులు, వాహనదారులు ఆందోళన చేయడంతో పోలీసులు లాఠీచార్జ్ చేశారు. దీంతో బాలానగర్ ప్రాంతంలో ఒక్కసారిగా ఉద్రిక్తత పరిస్థితి ఏర్పడింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, కోనసీమ జిల్లా, ముమ్మిడివరం మండలం, గేదలంక గ్రామానికి చెందిన జోష్‌బాబు (35) భార్య ఇద్దరు పిల్లలతో కలిసి కుత్బుల్లాపూర్, షాపూర్, రొడామెస్త్రీ నగర్‌లో ఉంటూ కార్పెంటర్ పనిచేస్తున్నాడు. తన సోదరుడు ఫణికుమార్ పంజాగుట్టకు రమ్మని చెప్పడంతో బైక్‌పై ఇంటి నుంచి సోదరుడి వద్దకు బయలు దేరాడు. బాధితుడు బైక్ వస్తుండగా ఐడిపిఎల్ వద్ద ట్రాఫిక్ పోలీసులు ఛాలాన్లు తనిఖీ చేస్తున్నారు. జోష్‌బాబు వారి వద్దకు రాగానే ట్రాఫిక్ కానిస్టేబుల్ గోపాల్ షర్ట్ కాలర్ పట్టుకుని గుంజడంతో ఒక్కసారిగా అదుపు తప్పి కిందపడిపోయాడు. అదే సమయంతో ఆర్‌టిసి బస్సు జోష్ బాబు తలపై నుంచి వెళ్లడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. విషయం తెలుసుకున్న జోష్ బాబు బంధువులు, వాహనదారులు ట్రాఫిక్ పోలీసుల నిర్లక్ష్యం వల్లే వ్యక్తి మృతిచెందాడని ఆందోళనకు దిగారు. దీంతో ప్రమాదానికి కారణమైన ట్రాఫిక్ కానిస్టేబుల్ అక్కడి నుంచి పరారయ్యాడు. ట్రాఫిక్ పోలీసుల నిర్లక్ష్యంతోనే వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడని ఆరోపిస్తూ వాహనదారులు, బాధిత కుటుంబసభ్యులు రహదారిపైనే ఆందోళనకు దిగారు. దీంతో నర్సాపూర్ వెళ్లే రహదారిలో జీడిమెట్ల నుంచి బాలానగర్ వరకు వాహానాలు నిలిచిపోయి భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.


## వచ్చే ఎన్నికల్లో కుప్ప కూలనున్న కాంగ్రెస్ ప్రభుత్వం : కెటిఆర్



**ప్రజపక్షం/మల్కాజిగిరి :** విసిగి పోయిన ప్రజలు రేవం త్‌రెడ్డి సారథ్యంలో కొనసాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ వంచన, మోస పూరిత మాటలతో ప్రజలు మరో సారి మోసపోవద్దని మాజీ మంత్రి, బిఆర్‌ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ కె.తారక రామారావు అన్నారు. గత 15 నె లల కాంగ్రెస్ పాలనతో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజ లు నష్ట పోయారని, ప్రజాగ్రహానికి గురైన కాంగ్రెస్ ప్ర భుత్వం వచ్చే ఎన్నికల్లో కుప్పకూలి పోతుందని ఆయన అన్నారు. ఈ నెల 27న వరంగల్ జిల్లాలో జరిగే పార్టీ రజతోత్సవ మహాసభ సందర్భంగా మల్కాజిగిరిలోని ల క్ష్మి సాయి గార్డెన్స్‌లో ఆదివారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతూ తెలంగాణా ప్రజలు రేవంత్‌రెడ్డిలాంటి మోసపూరిత నేతను నమ్మి తీవ్రంగా మోసపోయారని,రాష్ట్రానికి చివరికి చేతిలో మిగిలింది చిప్పే అన్నారు. సిఎం హోదా లో రేవంత్‌రెడ్డి చెబుతున్న అవాస్తవ వాగ్దానాలు, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అసంబద్ధ హామీల వల్ల ప్రజా జీవితాలు సంక్షోభంలో పడ్డాయన్నారు.ఒక సారి మోసపోతే అది మోసగాడి తప్పవుతుంది కానీ పదే పదే మోసపోతే మాత్రం మన తప్పిదమే అవుతుందని పేర్కొంటూ మరో సారి మనం వంచనకు గురి కాకుండా అప్రమత్తంగా ఉండాలంటూ ప్రజలకు ఆయన సలహా ఇచ్చారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి అన్ని వేళలా నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూనే అవసరమైతే ప్రభుత్వంతో తనదైన శైలిలో పోరాటం చేస్తున్నాడని కెటిఆర్ అన్నారు. ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ గత 15 నెలలుగా నియోజకవర్గ సమస్యలపై పూర్తి అవగాహనతో పని చేస్తున్నామని, ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా కాపాడ గలిగానని, డిఫెన్స్, రైల్వే శాఖలతో సమన్వయంతో ఉంటూ రైల్వే సంబంధిత పనులు పూర్తి చేయిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శాంబీపూర్ రాజు, మాజీ యంబిసి చైర్మన్ నందికంటి శ్రీధర్, పార్టీ నేతలు రాగిడి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు సునీత, శాంతి, సబిత,మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, మంజుల గౌడ్, కరంచంద్, మాజీ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి, రావుల అంజయ్య, బద్దం పరశురాంరెడ్డి, వెంకన్న,మురుగేష్, అమీనుద్దీన్, రాము యాదవ్, ఖలీల్, చిన్నా, ఉపేందర్, రఫీక్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. మల్కాజిగిరి డివిజన్‌లోని కాంగ్రెస్,బిజెపికి చెందిన హేమంత్ పటేల్,గోపాల్‌సింగ్, ఆల్వాల్ డివిజన్ నుండి కాంగ్రెస్‌కు చెందిన అరవింద్,మౌలాలి డివిజన్‌లోని కాంగ్రెస్‌కు చెందిన సునందరావు, వినాయక నగర్ డివిజన్‌లోని బిజెపికి చెందిన రాము, గౌతంనగర్‌కు డివిజన్‌లోని బిజెపికి చెందిన రాము, సీతా శంకర్ యాదవ్ తదితరులు బిఆర్‌ఎస్‌లో చేరటంతో వారికి కెటిఆర్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

# ఆరోగ్యం

ఫోకస్




## వేగంగా విస్తరిస్తున్న 'డి' విటమిన్ లేమి సమస్య


దేశంలో సుమారు 76 శాతం ప్రజలు విటమిన్ 'డి' లోపంతో బాధపడుతున్నారన్న వార్త ఆందోళన కలిగిస్తున్నది. 'ది ఫెడరేషన్ ఆఫ్ ఆబ్స్ట్రెటిక్ అండ్ గైనకాలజికల్ సొసైటీస్ ఆఫ్ ఇండియా' ప్రకారం గతంలో నిర్వహించిన సర్వే ప్రకారం, 50 నుంచి 94 శాతం మంది మహిళల్లో విటమిన్ 'డి' లోపం కనిపిస్తోంది. సూర్యరశ్మిలో ఈ లభిస్తుందని మనందరికీ తెలుసు. వెలుగునిచ్చే సూర్యుడు మనిషిలో ఉత్సాహాన్ని కూడా నింపుతాడు. నూతన శక్తినిస్తాడు. సూర్యుని వల్ల పైసా ఖర్చు లేకుండా లభించే విటమిన్ 'డి' శరీర పోషణలో అత్యంత కీలక పాత్ర పోషిస్తుంది. శరీరంలో ఉండే ఇంటర్నల్ క్లాక్ వ్యవస్థకు ప్రతి రోజూ కొంత మోతాదులో సూర్యరశ్మి అవసరం. అప్పుడే అది బాహ్య ప్రపంచంలోని మార్పులను తనలో ఇముడ్చుకుంటుంది. సుమారు రెండుమూడు దశాబ్దాల క్రితం వరకూ మన దేశంలో 'డి' విటమిన్ లోపం గురించి ఎవరూ పెద్దగా ఆలోచించలేదు. సామాజిక, ఆర్థిక పరిస్థితులు కూడా తగినంత సూర్యరశ్మిని గ్రహించడానికి అనువుగా ఉండేవి. కానీ, క్రమంగా ఎండ అంటే ఏమిటో తెలియని పరిస్థితులు నెలకొంటున్నాయి. ఉద్యోగాలు, కుటుంబ పరిస్థితులు కూడా ఈ సమస్యను పెంచుతున్నాయి. ముఖ్యంగా మహిళల్లో 'డి' విటమిన్ లోపం ఎక్కువగా ఉంది. 18–30 ఏళ్ల మధ్య వయస్కుల్లో 82.5 శాతం మంది విటమిన్ 'డి' లోపంతో బాధపడుతున్నారంటే సమస్య తీవ్రత ఏ స్థాయిలో ఉందో స్పష్టమవుతున్నది. ఇతర వ్యాధుల కోసం చికిత్స తీసుకుంటున్న సమయంలో దీనిని గుర్తించడం వల్ల సరైన సమయానికి సరైన చికిత్స తీసుకోవడంలో కూడా ఆలస్యమవుతోందని వైద్య నిపుణులు అంటున్నారు. ఇటీవల కాలంలో పెరుగుతూ వస్తున్న నగరీకరణ, ఆధునిక జీవన శైలి సగటు తదితర అంశాలు ప్రజలను సూర్యరశ్మికి క్రమంగా దూరం చేస్తున్నాయి. దీనికి తోడు కాలుష్యం.. తీసుకునే ఆహారంలో మార్పులు.. ఇవి కూడా విటమిన్ 'డి' లోపానికి కారణాలే. రోగ నిరోధక శక్తి నుంచి ఎముకల పటుత్వం వరకూ... మానసిక ఆరోగ్యం నుంచి స్ఫూర్తిదాయకమైన చైతన్యం వరకూ.. అనేకానేక రకాలుగా మన దేహానికి విటమిన్ 'డి' అవసరమవుతుంది. దీని లోపం కారణంగా మానసిక కుంగుబాటుకు గురవుతారు. ఆందోళన పెరిగి, క్షణక్షణం మనిషి ఆలోచనలు మారిపోతాయి. కాగా, విటమిన్ 'డి'ని శరీరం పొందాలంటే ఎంత సేపు ఎండలో ఉండాలనే ప్రశ్న ఉదయించక మానదు. అయితే, దీనికి సరైన సమాధానం ఉండదు. ఎందుకంటే, ఒక్కో ప్రాంతంలో, ఒక్కో విధంగా సూర్యరశ్మి అవసరం ఉంటుంది. మన దేశం విషయానికి వస్తే ఉదయం, సాయంత్రపు ఎండ మంచిదన్నది వైద్య నిపుణుల సూచన. తెలుపు, గోధుమ వర్ణంలో చర్మం ఉండే వారు రోజు కనీసం 20 నిమిషాలు నేరుగా శరీరానికి సూర్యరశ్మి తగిలేలా చూసుకోవాలి. అలా వారంలో కనీసం 3 నుంచి 4 సార్లు ఎండలో ఉండటం ద్వారా శరీరానికి తగిన డి విటమిన్ లభిస్తుంది. అదే

**ఉదయం, సాయంత్రపు ఎండ మంచిదన్నది వైద్య నిపుణుల సూచన. తెలుపు, గోధుమ వర్ణంలో చర్మం ఉండే వారు రోజు కనీసం 20 నిమిషాలు నేరుగా శరీరానికి సూర్యరశ్మి తగిలేలా చూసుకోవాలి. అలా వారంలో కనీసం 3 నుంచి 4 సార్లు ఎండలో ఉండటం ద్వారా శరీరానికి తగిన 'డి'విటమిన్ లభిస్తుంది.**

నలుపు రంగు చర్మం వారు కనీసం 30 నుంచి 40 నిమిషాల పాటు వారంలో 3 నుంచి 4 రోజులు సూర్యరశ్మి నేరుగా శరీరానికి తగిలేలా చూసుకోవాలి. ముఖ్యంగా మోచేతులు, ముఖానికి నేరుగా ఎండ తగలాలి. ఆ సమయంలో ఎలాంటి సన్ స్కీన్ లోషన్లు పూసుకోకూడదు. అలాగే ముఖాన్ని వస్త్రంతో కప్పి ఉంచకూడదు. ఒకే చోట నిల్చుని ఉండకుండా అటూ ఇటూ తిరగడం మంచిది. ఎండలోంచి వచ్చిన తర్వాత అవసరం అనుకుంటే అలోవెరా వంటి లోషన్లు శరీరానికి రాసుకోవచ్చు. ఎండలోకి వెళ్లే పరిస్థితి లేనప్పుడు కనీసం పని చేసే చోటైనా సూర్యరశ్మి తగిలేలా చూసుకోవాలి. వీలైతే కిటికీ పక్కనే సూర్యరశ్మికి వ్యతిరేక దిశలో కూర్చోవాలి. విటమిన్ 'డి' కోసం సూర్యరశ్మికి ప్రత్యామ్నాయం దాదాపు లేదనే చెప్పాలి. మనం తీసుకునే ఆహార పదార్థాల వల్ల శరీరానికి కావాల్సిన విటమిన్స్ లభిస్తాయి. కానీ 'డి' విటమిన్ విషయానికి వస్తే ఆహార పదార్థాల ద్వారా శరీరానికి ఈ విటమిన్ చాలా తక్కువగా లభిస్తుంది. అదీగాక విటమిన్ 'డి' కలిగిన ఆహార పదార్థాలు కూడా చాలా తక్కువ. సాల్మన్, టూనా వంటి చేపల మాంసంలోనూ, ఫిష్ లివర్ ఆయిల్స్‌లోనూ విటమిన్ 'డి' చాలా కొద్ది మోతాదులో లభిస్తుంది. అలాగే బీఫ్ లివర్, చీజ్, కొన్ని రకాల పుట్టగొడుగుల్లో కూడా కొంత వరకు విటమిన్ 'డి' ఉంటుంది. కొన్ని మందులు ఇప్పుడు అందుబాటులోకి వచ్చాయి. కానీ, సూర్యరశ్మికి మించినది మరొకటి లేదనడంలో అనుమానం లేదు.

## తలకు గాయం.. ప్రమాదకరం





మనం దైనందిన జీవితంలో మనకు అప్పుడప్పుడు దెబ్బలు అవుతూనే ఉంటాయి, రక్తం కళ్ల చూడవలసి వస్తుంది. శరీర వివిధ భాగాలకు అయ్యే చిన్న, పెద్ద గాయాలకు తగు చికిత్సలు లేదా చిన్న గాయమైతే పసుపు రుద్దుకోవడం లేదా టించర్ అయోడిన్ వాడడం జరుగుతూనే ఉన్నది. శరీర కాళ్లు, చేతులు, ఇతర అవయవ భాగాలకు గాయం అయితే పెద్దగా ప్రాణాపాయం ఉండక పోవచ్చు. పుర్రె, తల చర్మం లేదా మెదడుకు గాయం లేదా నష్టం జరిగినపుడు తల గాయంగా పేర్కొంటారు. తలకు గాయం అయితే మాత్రం చాలా జాగ్రత్తలు తీసుకోవలసి వస్తుంది. తలకు గాయమైనపుడు మాత్రం విధిగా వైద్యులను సంప్రదించవలసిన అవసరం ఉంది. చిన్న గాయమేనని నిర్లక్ష్యం చేస్తే కోమాలోకా వెళ్లడంతో పాటు ప్రాణాంతకంగా కూడా మారవచ్చు. గ్రౌండ్‌లో ఆటలు ఆడుతున్నపుడు లేదా సైక్లింగ్/స్కేటింగ్/ట్రెక్కింగ్ చేస్తున్నపుడు కూడా తలకు గాయాలు కావచ్చు. క్రికెట్ బాల్ తలకు తగిలినపుడు కూడా ప్రాణాంతకం కావచ్చు. శారీరక దాడి, పేలుళ్ళు లేదా విస్ఫోటనాలు జరిగినపుడు కూడా తలకు పెద్ద గాయాలు కావచ్చు. రోడ్డు ప్రమాదాల్లో, ఎత్తైన ప్రాంతాల నుంచి కింద పడడం వల్ల. అత్యధికంగా తలకు గాయాలవుతాయి. శరీరంలో ఏ భాగంలోనూ లేనన్ని నాడులు తల భాగంలో ఉంటాయని, అత్యంత సున్నిత అవయవంగా తలకు పేరుంది. తలకు దెబ్బ తగిలి కూడా రక్తం రాకపోయినా ప్రమాదకరం కావచ్చని తెలుసుకోవాలి. తలపై చిన్న లేదా పెద్ద ప్రతి గాయానికి వైద్యులను సంప్రదించడా తప్పనిసరి. తగిలిన దెబ్బ మెదడు సమీపంలోకి వెళితే మరో ప్రమాదం కావచ్చు. మెదడు నాడులపై దెబ్బ ప్రభావం పడితే బ్రెయిన్ స్ట్రోక్, మెదడులో రక్తం గడ్డకట్టడం వంటి ప్రమాదకర పరిస్థితులు రావచ్చు. సాధారణంగా బైక్ ప్రయాణంలో తలకు దెబ్బ తగిలినపుడు వెంటనే ప్రథమ చికిత్స చేస్తూ సమీప ఆసుపత్రికి చేరడం క్షణాల్లో జరిగిపోవాలి. తలకు గాయం అయినపుడు ట్రామా వ్యాధి ప్రమాదం 30 నుంచి 40 శాతం ఎక్కువ కావచ్చు. ఎత్తయిన ప్రదేశాల నుంచి కింద పడడం, ప్రయాణంలో తీవ్ర స్థాయిలో తలకు గాయాలు కావడం వల్ల పుర్రె ఎముకల్లో పగుళ్ల ఏర్పడే ప్రమాదం ఉంది. తలకు గాయం అయినపుడు బొప్పి కట్టడం జరగవచ్చు. మెదడు నాడులకు గట్టి దెబ్బ తగిలితే పక్షవాతం, జ్ఞాపక శక్తి లోపం, కోమాలోకి వెళ్లడం, బ్రెయిన్ డెడ్ దుస్థితి కూడా జరగవచ్చు. తల గాయాలతో మెదడు కమిలిపోవడం, ఓ భాగం నుజ్జునుజ్జు కావడం జరిగితే ఆ మెదడు భాగాలను సర్జరీతో తొలగించే స్థితి రావచ్చు. ఒక వేళ మెదడులో రక్తం గడ్డకట్టినపుడు చిన్నవి కరిగి పోవచ్చు లేదా పెద్ద గడ్డలు అయితే సర్జరీ చేసి గడ్డలను తొలగిస్తారు. బైక్ నడిపినపుడు రైడర్‌తో పాటు పిలియన్ రైడర్ కూడా విధిగా హెల్మెట్ వాడాలి. కారులో ప్రయాణిస్తున్నపుడు ప్రతి ఒక్కరు సీట్ బెల్ట్‌ను పెట్టుకోవాలి. మద్యం సేవించి వాహనం నడపడం ప్రాణాంతకం అని గుర్తుంచుకోవాలి. తలకు గాయం అయినపుడు తలనొప్పి, వాంతులు లేదా వికారం, సమతుల్యత కోల్పోవడం, గందరగోళం, చెవులలో రింగింగ్, జ్ఞాపకశక్తి లోపం, మసక దృష్టి,మాటలు తడబడడం, అలసట, స్పందన కోల్పోవడం, చికాకు పడడం, మూర్ఛ, స్పృహ కోల్పోవడం లాంటి లక్షణాలు కనిపిస్తాయి. తల గాయాల నిర్మూలనకు బైక్ నడుపునపుడు విధిగా హెల్మెట్ ధరించడం, కారులో సీటు బెల్ట్ పెట్టుకోవడం, వాహన ప్రయాణ సమయంలో మద్యం లేదా మాదకద్రవ్యాలకు దూరంగా ఉండడం, సురక్షిత డ్రైవింగ్ చేయడం, రోడ్డు/ట్రాఫిక్ నియమాలు పాటించడం, తలకు చిన్న దెబ్బ తగిలినా వెంటనే వైద్యులను సంప్రదించడం జరిగి పోవాలి. తలకు తేలికపాటి నుంచి తీవ్రమైన స్థితి వరకు గాయాలు తగులవచ్చు. తలకు గాయం తగిలినపుడు ప్రథమ చికిత్స చేస్తూ సమీప ఆసుపత్రికి చేరడం, రక్తస్రావాన్ని అరికట్టడం, వైద్యుల సూచనలు పాటించడం జరగాలి. తల గాయంతో శ్వాస ఇబ్బంది జరిగితే సిపిఆర్ ప్రథమ చికిత్స కూడా చేయవచ్చు. తలకు గాయమైన 6 గంటల్లోపు ఆసుపత్రికి చేయడం మంచిదని తెలుసుకోవాలి. తల గాయాలు తగులకుండా జాగ్రత్త పడడం ఉత్తమ మార్గమని గమనిద్దాం, దురదృష్టవశాత్తు తలకు చిన్న లేదా పెద్ద దెబ్బ తగిలితే వెంటనే వైద్యులను సంప్రదిద్దాం. తల గాయాల కోరల్లో మన అమూల్యమైన ప్రాణాలు పోకుండా చూసుకుందాం.

## కడుపులో వేడికి కారణాలు

కొన్ని ఆహారపు అలవాట్లు.. వేసవిలో కడుపులో వేడిని పెంచేస్తాయి. వంటల్లో కారం ఎక్కువగా వాడటం, మాంసాహారం, ధూమపానంతోపాటు టీ, కాఫీలు అతిగా తీసుకోవడం, సరైన సమయంలో తినకపోవడంతోపాటు కొన్నిరకాల మందులు కూడా కడుపులో వేడి పెరగడానికి కారణం అవుతాయి.

**జాగ్రత్తలు..**

వేసవిలో ఆహారపు అలవాట్ల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. ఈ సీజన్‌లో తేలికగా జీర్ణమయ్యే ఆహారాన్ని తీసుకోవాలి. నూనెలో వేయించినవి, కారంగా ఉండే ఆహార పదార్థాలను తగ్గించాలి. పూర్తిగా మానేస్తే ఇంకా మంచిది. ఉదయం ఖాళీ కడుపుతోనే గోరువెచ్చని నీరు తాగాలి. నిద్రలేచిన 12 గంటల్లోపే అల్పాహారం తీసుకోవాలి. ఎక్కువ సమయంపాటు ఖాళీ కడుపుతో ఉండకూడదు. ఇక రోజంతా నీరు తాగుతూనే ఉండాలి.

**ఇవి తీసుకుంటే చాలు..**

**పుదీనా:** వేసవిలో పుష్కలంగా లభించే తాజా పుదీనాను ఆహారంలో భాగం చేసుకోవాలి. పుదీన నీళ్లు తాగినా.. కడుపులో ఆమ్లం ఇట్టే తగ్గిపోతుంది.

**తులసి ఆకులు:** బ్రష్ చేసిన వెంటనే.. రెండు మూడు తులసి ఆకులను నమిలి మింగేయాలి. ఖాళీ కడుపుతో తులసి ఆకులను నమలడం వల్ల కడుపులో నీటి పరిమాణం పెరుగుతుంది. కడుపులో ఆమ్లాన్ని తగ్గిస్తుంది. తులసి ఆకులతో టీ చేసుకొని తాగినా.. మంచి ఫలితాలు కనిపిస్తాయి.

సోంపు: కడుపును చల్లగా ఉంచడంలోనూ, వేడిని తగ్గించడంలో సోంపు సమర్థంగా పనిచేస్తుంది. భోజనం తర్వాత కాస్త సోంపు నమిలితే.. కడుపులో చికాకు తగ్గుతుంది. సోంపు నీటిని కూడా తాగవచ్చు.

**అరటిపండు:** వేసవిలో ప్రతిరోజూ ఒక అరటిపండు తినాలి. వీటిలో అధిక మొత్తంలో లభించే పొటాషియం.. కడుపులో ఆమ్లాన్ని నియంత్రించడంలో సహాయపడుతుంది. వేడి నుంచి ఉపశమనం కలిగిస్తుంది.

**పాలు:** వేసవిలో వేడి పాలు నచ్చకుంటే.. చల్లని పాలే తాగాలి. అల్పాహారంగా ప్రతిరోజూ ఒక కప్పు చల్లని పాలు తాగితే.. ఆరోగ్యానికి భరోసా దక్కుతుంది. ఇందులోని కాల్షియం.. కడుపు వేడిని తగ్గిస్తుంది. చల్లదనాన్ని అందిస్తుంది.

**ఈ శీర్షికన ఇచ్చిన సమాచారం కేవలం పాఠకుల అవగాహన కోసం మాత్రమే. ఆరోగ్య సమస్యలకు వైద్యులను సంప్రదించడం తప్పనిసరి**




## ఘనంగా సిపిఐ జెండావిష్కరణ



**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** సిపిఐపార్టీ వందశతాబ్ది ఉత్సవాల సందర్భంగా దోమలపెంటలో సిపిఐపార్టీ జెండాను నాగర్‌కర్నూల్ జిల్లా సిపిఐప్రధాన కార్యదర్శి బాల్‌నర్సింహ్మ ఎగరవేశారు. అనంతరం సిపిఐపార్టీ దోమలపెంటశాఖ నూతనంగా సమావేశం నాగిరెడ్డి అధ్యక్షతన ఈగలపెంటపార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈసమావేశమునకు ముఖ్య అతిథులుగా నాగర్‌కర్నూల్ జిల్లా సిపిఐ ప్రధాన కార్యదర్శి బాల్‌నర్సింహ్మ, సిపిఐజిల్లా కార్యవర్గసభ్యుడు కేశవులుగౌడ్, ఏఐటియూసి జిల్లాప్రధాన కార్యదర్శి శివశంకర్, అచ్చంపేట సిపిఐపార్టీ నాయకుడు గోపాల్, సున్నిపెంట పార్టీశాఖకార్యదర్శి పులిరాజు, అన్వర్‌భాష హాజరయ్యారు. ఈసందర్భంగా రాష్ట్రంలో పేదబడుగు బలహీనవర్గాల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తున్న సిపిఐపార్టీకి ఆకర్షితులై దోమలపెంట భవననిర్మాణ కార్మికసంఘం నుండి దాదాపు 15మంది పార్టీలోచేరారు. వారికి జిల్లా నాయకులు పార్టీకండువాలుకప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.అనంతరం దోమలపెంట శాఖ కార్యదర్శిగా కె.విష్ణు, సహాయ కార్యదర్శులుగా ఎం.నాగేశ్వరరావు, కె.ప్రసాద్‌తోపాటు తొమ్మిదిమందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

## యోగా శిక్షకులకు కనీస వేతనాలు అమలు చేయాలి

### ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.ఓమయ్య




**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** ఆయుష్మాన్ భారత్ యోగా శిక్షకులకు కనీస వేతనాలు అమలు చేయాలని, రూ. 26 వేలు వేతనం అమలు చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.ఓమయ్య అన్నారు. ఆదివారం స్థానిక ఏఐటియుసి నిజామాబాద్ జిల్లా కార్యాలయంలో యోగా శిక్షకుల సమావేశం పురుషోత్తం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరోగ్య మందిరాలలో పనిచేస్తున్న యోగా శిక్షకులకు పని భద్రత కల్పించాలన్నారు. రాష్ట్రంలో గత రెండు సంవత్సరాలుగా ప్రజలకు మంచి ఆరోగ్యాన్ని అందించడం కోసం కేంద్ర ప్రభుత్వ అధీనంలో యోగా శిక్షకులను నియామకం చేశారని, కానీ వారికి ప్రభుత్వం ప్రతినెల వేతనాలు చెల్లించకుండా చట్టప్రకారం వేతనాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. సమస్యల పరిష్కారానికి యోగా శిక్షకులందరు ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు టి.చక్రపాణి, శ్రీనివాస్, విజయేందర్, స్వాతి, నమ్రత యోగా శిక్షకులు పాల్గొన్నారు.

## జనాభా లెక్కలతో పాటు.. 'కుల' లెక్కలు తీయాల్సిందే

### బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు



**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి:** మండల్ కమిషన్ సిఫార్సుల మేరకు దేశ జానాభా లెక్కలతో పాటు కుల జనాభా లెక్కలు కలిపి తీయాలనీ బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు అన్నారు. వరంగల్ పోచంమైదాన్ లోని రైసింగ్ సన్ హైస్కూల్ లో వలబోజు వెంకన్న అధ్యక్షతన జరిగిన బీసీ హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లాస్థాయి రౌండ్ టేబుల్ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామితో పాటు ముఖ్య అతిథిగా పాల్గొన్నవెంకట్రాములు తొలుత బీపీ మండల్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1918 ఆగస్టు 25న ఉత్తర బీహార్ లో యాదవ కులంలో భూస్వామ్య కుటుంబంలో జన్మించిన బిందేశ్వరి ప్రసాద్ మండల్ ఉన్నత చదువు చదివి బీహార్ రాష్ట్రానికి తొలి బీసీ ముఖ్యమంత్రిగా పనిచేసిన బిపి మండల్, కేంద్ర మంత్రివర్గంలో కూడా పనిచేయడమే కాకుండా బీసీల అభ్యున్నతి కోసం ఎనలేని కృషి చేశాడని అన్నారు. 1978లో నాటి జనతా ప్రభుత్వం బీసీల సామాజిక, ఆర్థిక, రాజకీయ స్థితిగతులపై బీపీ మండల్ అధ్యక్షతన కమిషన్ వేయగా దేశవ్యాప్తంగా పర్యటించిన మండల కమిషన్ 1980లో కేంద్ర ప్రభుత్వానికి తమ నివేదికను సమర్పించారన్నారు. దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం జరపబోయే జనాభా లెక్కల తో పాటు బీసీ కులగనన కూడా చేసి బీసీలవాటాప్రకారంవారికి రిజర్వేషన్లు కల్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన చట్టంతో పాటు దేశవ్యాప్తంగా మోదీ ప్రభుత్వం కుల జన గణన చేసేంతవరకు బీసీల వాటా బీసీలకు ఇచ్చేంతవరకు బిజెపి ఎమ్మెల్యేలు,ఎంపీలు,జిల్లా అధ్యక్షుల మీదఒత్తిడి పెంచడం ఒక్కటే బిసిల ముందున్న కర్తవ్యమన్నారు. సభలో పలువురువక్తలు మాట్లాడుతూ బీసీలకు అర్థమయ్యే విధంగా మండల గ్రామ కేంద్రాలలో కూడా రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించి కమిటీలు వేయాలన్నారు.చీకటి ప్రకాష్, నల్ల తీగల కుమార్, మొటం కుమారస్వామి, రజని, చంద్రశేఖర్, పరికరాల రమేష్, మార్క్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన చట్టాల వల్ల కార్మికులకు ఇబ్బందులు

### ఎఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ




**ప్రజాపక్షం/మక్తల్:** కార్మిక వర్గంపోరాడి సాధించుకున్నఅనేకకార్మిక చట్టాలు హక్కులను కేంద్రంలోని నరేంద్రమోడి ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన కార్మిక చట్టాల వలన కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎఐటియుసి రాష్ట్రఉపప్రధానకార్యదర్శి ఎం.నరసింహ అన్నారు. స్థానిక మక్తల్ నియోజకవర్గ కేంద్రం ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌లో నారాయణపేట జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం, రెండవ జిల్లా మహాసభలు ఏర్పాటు చేశారు.ముఖ్య అతిథిగా ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ మాట్లాడుతూ దశాబ్దాలుగా ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్నభవన నిర్మాణకార్మిక సంక్షేమాన్ని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తున్నారు. కార్మికులు ఏళ్ల తరబడి పోరాటాలు చేసి 44 చట్టాలను సాధించుకున్నారు. ప్రస్తుతం మోడి ప్రభుత్వం వాటిని నాలుగుకోడ్లుగా విభజించి కార్మిక హక్కులను హరించేస్తుంది. ఈ విధంగానే వ్యవహరిస్తే రాబోయే కాలంలో ప్రభుత్వాలకు గుణపాఠం చెప్తామని వారన్నారు. భవన నిర్మాణ కార్మిక సంఘం నారాయణపేట జిల్లా సమితిని ఎన్నుకున్నారు. భవన నిర్మాణకార్మికసంఘంజిల్లాఅధ్యక్షులు టి.నర్సింలు, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ ఉప్పరి ఉపాధ్యక్షులు తాయప్ప, గోపి, రధనా, కార్యదర్శిగా ఈసారి రమేష్ సహాయ కార్యదర్శులుగా మల్లయ్య ఆంజనేయులు, నాగరాజు, వెంకటేశ్, కావాలి నారాయణపేట జిల్లా సమితి సభ్యులు చింతల దిన్నె వెంకటయ్య, నందిపాడు వెంకటేశ్, 21 మందితో కమిటీని ఎన్నుకున్నారు. నర్సింలు, బాలయ్య, ఎల్లప్ప, సరోజమ్మ, గౌసియా బేగం పాల్గొన్నారు.

## కళాకారులు, రచయితలు, మేధావులపై దాడులు ప్రతిఘటించండి

### అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దుడ్డు గంగాధర్



**ప్రజాపక్షం/మాక్లూర్:** మాక్లూర్ మండలం ఒడ్యాట్‌పల్లి గ్రామంలో కానూరి వెంకటేశ్వర్ తాత 10వ వర్ధంతి అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యం లో ఆదివారంనిర్వహించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దుడ్డు గంగాధర్ మాట్లాడుతూ ప్రజా కళాకారులు, రచయితలు, మేధావులపై జరుగుతున్న దాడులను ప్రతిఘటించాలన్నారు. అరుణోదయ వ్యవస్థాపకులు విప్లవ కళారంగ రథసారధి ప్రజాకళారంగ మహాశిఖరం కానూరి తాత జీవితాంతం నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేశాడని గుర్తుచేశారు.ప్రజా సమస్యలపై అంతులేని పాటలు రాసి పాడారని, ఒగ్గుకథ బుర్రకథ, జానపద కథల ద్వారా ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై ప్రదర్శనలు అనేకం చేశారన్నారు. మహేశ్, నవీన్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు భద్రత సౌకర్యాలు కల్పించాలి

### ఎఐటియుసి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు



**ప్రజాపక్షం/షాద్‌నగర్:** భవన నిర్మాణ కార్మికులకు భద్రత సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి, మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షులు పానుగంటి పర్వతాలు డిమాండ్ చేశారు. ఆదివారం షాద్‌నగర్‌లో మహాసభలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఏఐటియుసి జిల్లా కార్యదర్శి ఎం.శ్రీను ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో లక్షలాది కార్మికులు పని చేస్తున్నారని, వారికి రక్షణ, భద్రత సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులకు సేఫ్టీ పరికరాలు లేకుండా పై అంతస్తుల్లో పనులు చేస్తున్నారని, తక్కువ వేతనాలు ఇవ్వడంతోపాటు శ్రమ దోపిడికి గురి చేస్తున్నారని వివరించారు. కార్మికుల శ్రమదోపిడికి గురి చేస్తున్న కార్పొరేట్ బహుళ నిర్మాణ కంపెనీల యాజమాన్యాలపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వలస కార్మికులతో పని చేస్తున్న కంపెనీలు ప్రమాదాలకు గురై కార్మికులు మరణిస్తే ఎలాంటి నష్టపరిహాలు ఇవ్వకుండా రాత్రికి రాత్రి వారి సోంత స్థలాలకు తరలించడంలోపాటు ఎలాంటి నష్టపరిహారం ఇవ్వడం లేదని మండిపడ్డారు. అలాంటి కంపెనీలపై రానున్న రోజుల్లో ఏఐటియుసి ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఇప్పటికే షాద్‌నగర్‌లో భవన నిర్మాణ రంగ కార్మికులపై పోరాటాలు చేసిన చరిత్ర ఉందని గుర్తు చేశారు. ఏప్రిల్ 21, 22వ తేదిల్లో నిర్వహించనున్న రాష్ట్ర మహాసభలలో భవన నిర్మాణ రంగంలో ఎదురవుతున్న సమస్యలపై చర్చించి భవిష్యత్ పోరాటాలకు కార్యచరణ రూపొందించడం జరుగుతుందని తెలిపారు. ఈ మహాసభలను విజయవంతం చేసేందుకు భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఏఐటియుసి జిల్లా కార్యవర్గ సభ్యుడు చంద్రబాబు, సిపిఐ మండల కార్యదర్శి లింగం నాయక్, గోవింత్ నాయక్, గడ్డం జంగయ్య, నాయకులు రమేష్, రాజు నాయక్, శంకర్, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు పవన్ చౌహాన్, జిల్లా కార్యదర్శి ఆకాష్‌తోపాటు భవన నిర్మాణ రంగ కార్మికులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం దరఖాస్తు గడువు పెంచాలి

ప్రజాపక్షం/మర్రిగూడ: రాజీవ్ యువ వికాసం దరఖాస్తు చేసుకొనుటకు గడువు పెంచాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు బూడిద సురేష్ ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువత ఉపాధి కోసం ప్రవేశపెట్టిన యువ వికాసం పథకానికి వారం రోజుల నుండి నిరుద్యోగ యువత ఆన్‌లైన్ సెంటర్ల ,మీసేవ కేంద్రాల చుట్టూ తిరుగుతూ అప్లికేషన్ చేసుకునే ప్రయత్నం చేస్తున్న సందర్భంలో సర్వర్ పని చేయకపోవడం, వరసగా మూడు రోజు లు ప్రభుత్వ సెలవు దినాలు రావడంతో చాలామంది నిరుద్యోగులు యువకులు దరఖాస్తులు చేసుకోలేక పోయినందున ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని నిరుద్యోగ యువతకు మరో అవకాశం ఇవ్వాలని కోరారు.



## 15న రాష్ట్ర ఆహార కమిషన్ పర్యటన

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : క్షేత్రస్థాయిలో జాతీయ ఆహార భద్రత చట్టం 2013 అమలు పరిశీలన నిమిత్తం తెలంగాణ రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ ,సభ్యులు ఈనెల 15 న నల్లగొండ జిల్లా, కొండమల్లేపల్లి, దేవరకొండ మండలాలలో పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. రాష్ట్ర ఆహార కమిషన్ ఒకరోజు పర్యటనలో భాగంగా ఆరోజు ఉదయం 9:30 నుండి సాయంత్రం 4 గంటల వరకు కొండ మల్లేపల్లి, దేవరకొండ మండలాలలోని పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, చౌక ధర దుకాణాలు, అంగన్వాడి కేంద్రాలు, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసి జాతీయ ఆహార భద్రత చట్టం 2013 అమలు తీరును పరిశీలిస్తారని ఆమె తెలిపారు.రాష్ట్ర ఆహార కమిషన్ పర్యటన దృష్ట్యా సంబంధిత విద్య, వైద్య ఆరోగ్య ,పౌరసరఫరాలు ,ఫుడ్ సేఫ్టీ, మహిళా, శిశు సంక్షేమ, తదితర శాఖ ల అధికారులు కమిషన్ పర్యటనకు హాజరుకావాలని ఆమె ఆదేశించారు.



## ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యంతో వృద్ధురాలి మృతి

ప్రజాపక్షం/గుండాల : యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం వస్తాకొండూరు గ్రామంలో ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యంతో వృద్ధురాలు మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పెద్దపడిశాల గ్రామానికి చెందిన గైగుల రామక్క ఆదివారం శుభకార్యం నిమిత్తం దేవరప్పుల గ్రామానికి వెళ్లేందుకు రవాణా సౌకర్యం లేకపోవడంతో అటుగా ట్రాక్టర్ తీసుకొని వెళుతున్న ట్రాక్టర్ డ్రైవర్ ఉప్పల మల్లేష్ వృద్ధురాలిని తన ట్రాక్టర్‌లో ఎక్కించుకొని తీసుకువెళ్లే క్రమంలో అతి వేగంగా నిర్లక్ష్యంగా డ్రైవర్ మల్లేష్ ట్రాక్టర్‌ను నడపడంతో ట్రాక్టర్‌పై కూర్చున్న వృద్ధురాలు రామక్క ఒక్కసారిగా క్రింద పడడంతో అక్కడికక్కడే మృతి చెందగా ట్రాక్టర్ నడుపుతున్న మల్లేష్‌కు స్వల్పగాయాలయ్యాయి. పోస్టు మార్టం నిమిత్తం మృతదేహాన్ని జనగాం ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ సైదులు తెలిపారు.

## వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా రాజు, ధనుంజయనాయుడు





ప్రజాపక్షం/అనంతగిరి: ఇటీవల అనంతగిరి మండలం శాంతినగర్‌లో జరిగిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాల్గవ జిల్లా మహాసభలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా రెమిడాల రాజు, దూళిపాళ ధనుంజయనాయుడు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులకు, ఉపాధి కూలీలకు జీవిత భద్రతకై వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరంతరం పోరాటం చేస్తామని, సంవత్సరానికి 200 రోజుల పని విధానం కల్పించి రోజుకు 700 రూపాయల వేతనం చెల్లించాలని, రోజుకు రెండుసార్లు ఫోటో అప్‌లోడ్ చేసే విధానానికి స్వస్తి పలకాలని, గతంలో ప్రతి బడ్జెట్‌లో ఉపాధి పథకానికి కోతలు విధించిన ప్రభుత్వం ఇప్పటి వరకు ప్రతి బడ్జెట్‌లో ఉపాధి పథకానికి నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్లను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, మున్సిపల్ కేంద్రాల్లో కూడా ఉపాధిహామీ పనులు చేపట్టాలని కోరారు. తమ ఎన్నికలకు సహకరించిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్, సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, మహాసభల నిర్వహించిన బద్దం కృష్ణారెడ్డి, బత్తినేని హనుమంతరావు, లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## అస్వస్థతకు గురైన నెమలి

### అటవీ శాఖ అధికారులకు అప్పగించిన రైతులు



ప్రజాపక్షం/మోత్కూర్ : మోత్కూర్ మున్సిపాలిటీలో రైతులు అస్వస్థత గురైన నెమలిని చికిత్స చేయించి అటవీశాఖ అధికారులకు అందజేశారు. ఆదివారం ఉదయం అశోక్ రెడ్డి అనే రైతు తన పొలంలో నీరు పెట్టేందుకు వెళ్లగా ఆ సమయంలో అస్వస్థతకు గురై నేలపై కదలలేని స్థితిలో ఉన్న నెమలిని గమనించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించి స్వయంగా ఆ నెమలిని పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు. అక్కడ నుంచి సంబంధిత సిబ్బందిని సంప్రదించగా వెంటనే స్థానిక వెటర్నరీ ఆసుపత్రి తరలించి చికిత్స చేయించారు. చికిత్సానంతరం నెమలిని అటవీశాఖ అధికారులకు అప్పగించారు. ఈ సందర్భంగా బీట్ ఆఫీసర్ సూరారం కృష్ణయ్య మాట్లాడుతూ నెమలికి చికిత్స చేసి పూర్తిగా కోరుకున్న తర్వాత మళ్లీ యధాస్థితికి అడవిలో వదిలిపెడతామని తెలిపారు. అలాగే వేసవికాలంలో అడవి ప్రాంతాలకు అనుకోని పొలాలలో నీటి కోసం అడవి జంతువులు రావడం సహజమని, అటువంటి జంతువులకు హాని కలిగించకూడదని రైతులను కోరారు. ప్రమాదంలో ఉన్న అడవి జంతువులను కనిపించిన వెంటనే అటవి శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## గుండెపోటుతో హెడ్ కానిస్టేబుల్ మృతి

ప్రజాపక్షం/తిరుమలగిరి: విధి నిర్వహణలో హెడ్ కానిస్టేబుల్ గుండెపోటుతో మృతి చెందిన సంఘటన తిరుమలగిరి పోలీస్ స్టేషన్‌లో ఆదివారం చోటు చేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన రమేష్ రాథోడ్ తిరుమలగిరి పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పని చేస్తున్నాడు. ఆదివారం కావడంతో అతనికి తోడు మరోకరు స్టేషన్‌లో ఉన్నారు. మధ్యాహ్న సమయం కావడంతో భోజనం చేసేందుకు సిద్ధమవుతుండగా ఒక్కసారిగా గుండెపోటు వచ్చి కుప్పకూలిపోయాడు. దీంతో అతను మృతి చెందినట్లు గుర్తించారు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

## రైతుల గోస ఎవరికీ పట్టదు... అధికారులూ స్పందించరు!



ప్రజాపక్షం /హాలియా: రబీలో సన్నధాన్యాన్ని ఎక్కువ పండించండి అంటూ స్వయాన రాష్ట్ర ప్రభుత్వమే చెప్పి రైతులను ప్రోత్సహిస్తుంటే.... క్షేత్రస్థాయిలో అధికారులు రైతులు పండించిన సన్నరకం దాన్యాన్ని కొనుగోలు చేయడంలో నానా ఇబ్బందులు పూరి చేస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సుమారు పది లక్షల ఎకరాలలో వరి పంట సాగు చేశారు. అందులో ప్రధానంగా సన్న రకం ధాన్యాన్ని ఎక్కువ మొత్తంలో పండించారు. సన్నరకం ధాన్యానికి బోనస్ వస్తున్నాడంతో రైతులు వాటి వైపే ఎక్కువ మొగ్గు చూపి భారీగా పండించారు. తీరా పంట చేతికి వచ్చాక సన్నారకం ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో అధికారులు చేస్తున్న నిర్లక్ష్యం రైతులను ఇబ్బందులకు గురిచేస్తుంది. ఒకవైపు భానుడి భగభగ మరోవైపు వరుణ దేవుని ప్ర కోపం రైతులను ఉక్కిరి బిక్కిరి చేస్తుంది. అనుముల మండలంలో ఇటు డిఆర్డిఏ అటు పిఏసిఎస్ ఆధ్వర్యంలో 16 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. వీటిలో 14 దొడ్డు రకం ధాన్యాన్ని కొనుగోలు చేసే కేంద్రాలు కాగా రెండు మాత్రమే సన్నరకం దాన్యం కొనుగోలు చేసే కేంద్రాలను ప్రారంభించారు. సన్నరకం దాన్యం కొనుగోలు చేసే రెండు కేంద్రాలలోనూ ఇప్పటివరకు ఒక గింజ ధాన్యం కొనుగోలు చేయకపోవడం గమనార్హం. 15 రోజులుగా ధాన్యాన్ని ఆరబోసిన రైతులు అమ్మకానికి ఎదురుచూస్తున్నారు. తేమ శాతం వచ్చి వారం గడిచిన ఇప్పటివరకు ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో అధికారులు ఎందుకు జాప్యం చేస్తున్నారో తెలియక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు సన్న రకం ధాన్యాన్ని కొనుగోలు చేసేలా అధికారులు చర్యలు చేపట్టడంతో పాటు ఈ సన్న రకం ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు మరిన్ని కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# అకాల వర్షంతో ... అంతా నష్టం



సూర్యాపేట జిల్లాలో ఒక పక్క వర్షం... మరో పక్క ఈదురు గాలులు

తడిసిన వరి ధాన్యం.. ఎగిరిపోయిన ఇంటి పై కప్పులు

నేలకొరిగిన చెట్లు, విద్యుత్ స్తంభాలు

వడగండ్ల వానతో మోటకొండూరు మండలంలో రాలిపోయిన వడ్లు

ప్రభుత్వం ఆదుకోవాలని రైతుల వేడుకోలు





ప్రజాపక్షం/సూర్యాపేట ప్రతినిధి: అకాల వర్షంతో జిల్లాలో తీవ్ర నష్టం వాటిల్లింది. ఆదివారం సాయంత్రం నుండి రాత్రి పొద్దుపొయ్యేంత వరకు వర్షంతో కూడిన ఈదురు గాలులు విచాయి. దీంతో పంట పొలాలు నెలకు ఒరగగా నూర్పిడి చేసిన వరి ధాన్యం తడిసి ముద్దయ్యింది. ఈదురుగాలులతో ఇంటి పై కప్పులు లేచి పోగా రహదారుల వెంట ఉన్న చెట్లు నెలకొరిగాయి. విద్యుత్ స్తంభాలు గాలిదాటికి కుప్పకూలాయి. జిల్లాలోని తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ, హుజూర్‌నగర్



నియోజకవర్గాల్లో ఆదివారం సాయంత్రం ఈదురుగాలులతో కూడిన అకాల వర్షం కురిసింది. చేతికి వచ్చిన వందలాది ఎకరాల వరి పంట నెలకొరిగింది. కొంత మంది రైతులు నూర్పిడి చేసి ఆరబోసిన వరి ధాన్యం వర్షంతో తడిసి ముద్దయ్యింది. కొనుగోలు కేంద్రాల్లో అమ్మకానికి రైతులు తెచ్చిన ధాన్యం పూర్తిగా తడిసిపోయింది. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఇదిలా ఉండగా ఈదురు గాలులతో ఆయా ప్రాంతాల్లో రేకుల ఇండ్లపై కప్పులు ఎగిరిపోయాయి. రహదారుల వెంట ఉన్న చెట్లు నెలకొరిక విద్యుత్ తీగలపై పడడంతో విద్యుత్ స్తంబాలు కుప్పకూలడంతో విద్యుత్ సరఫరాలను అధికారులు నిలిపివేశారు. అక్కడక్కడ ప్ర హారి గోడలు కూలిపోయాయి. సూర్యాపేట జిల్లా కేం ద్రంలోని తహసీల్దార్ కార్యాలయం సమీపంలో ఇంట్లోని ఓ చెట్టు ఇరిగి ఇంటిపై పడడంతో పెను ప్రమాదం తప్పింది.

ప్రజాపక్షం/మోటకొండూరు : ఆరుగాలం కష్టపడి కంటికి రెప్పలా చూసుకున్న వరి పైరు కళ్ళముందే వడగండ్ల వానతో వడ్లు అన్నీ రాలిపోతుంటే కన్నీరు పర్యంతం అవుతున్న రైతులు తమను ప్రభుత్వమే ఆదుకోవాలని కోరుతున్నారు. ఆదివారం సాయంత్రం కురిసిన వడగండ్ల వాన మోటకొండూరు మండలంలోని తేర్యాల, చామాపూర్, చందపల్లి, చాడ, తదితర గ్రామాలలో వడగండ్ల వాన పడి పంటలు పూర్తిగా ద్వంసం అయినాయి. మండలంలో బావులలో, బోరులలో నీరు అందక పెట్టిన వరిపైరులు కొంత ఎండిపోగా మిగిలిన పంటలు చెతికి వచ్చే సమయానికి వడగండ్ల వానకు రాలిపోవడంతో దిక్కు తోచని రీతిలో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో సుమారు 40 నుండి 50 శాతం వరికోతలు కోయగా మిగిలిన పంటలు వడగండ్ల వానకు నేల రావడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం మండల స్థాయి అధికారులతో నష్టపోయిన పంటలను పరిశీలించి ఎకరాకు రూ.30 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించి రైతులను ఆదుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఇవే కాకుండా మామిడి తోటలలో మామిడి కాయలు గాలికి పూర్తిగా రాలిపోవడంతో మామిడి తోట రైతుల బాధలు వర్ణాతితం.

## రైతులను దగా చేస్తున్న ప్రభుత్వాలపై పోరాటాలు

### అఖిల భారత కిసాన్‌సభ 30వ జాతీయ మహాసభలను విజయవంతం చేయండి

### తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం కార్యదర్శి పశ్య పద్మ

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: రైతుల పట్ల వివక్షత చూపుతూ కార్పోరేట్ సంస్థలకు అమ్ముడుపోతున్న కేంద్ర ప్రభుత్వ విధానాలపై పోరాటాల ద్వారానే ఎండగట్టాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి పశ్య పద్మ పిలుపునిచ్చారు. ఆదివారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడలోని మున్సిపల్ కాంప్లెక్స్ వద్ద గల కార్మికుల అడ్డ వద్ద ఏర్పాటు చేసిన సభలో ఆమె పాల్గొని మాట్లాడారు. అఖిల భారత కిసాన్ సభ జాతీయ మహాసభలు తమిళనాడు రాష్ట్రం నాగ పట్టణంలో 2025 ఏప్రిల్ 15, 16, 17 తేదీల్లో జరుగుతున్నాయని తెలిపారు. కార్మికుల హక్కుల సాధన కోసం అఖిల భారత కిసాన్ సభష 1936 ఏప్రిల్ 11న లక్నోలో స్థాపించబడిందని నాటి నుంచి నేటి వరకు రైతాంతం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమిస్తూ పోరాడుతున్న అతి పెద్ద రైతు సంస్థ అఖిల భారత కిసాన్ సభకు గుర్తింపు పొందిందన్నారు. దేశ స్వాతంత్ర్యం సాధనకు, తెలంగాణ సాయుధ పోరాటంలో భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కీలక భూమిక పోషించిందన్నారు. పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో తెబాగ ఉద్యమంలో, కేరళ రాష్ట్రంలో పున్నప్రా రైతాంగ ఉద్యమంలో ఇతర అనేక రాష్ట్రాల్లో రైతాంగ సమస్యలపై జరిగిన ఉద్యమాల్లో, పోరాటాల్లో రైతులకు నాయకత్వం వహించిన ఘన ఈ సంఘానికి ఉందన్నారు. అఖిల భారత కిసాన్ సభ నినాదం దున్నే వాడికే భూమి కావాలని, రక్షిత కౌలుదారుల చట్టం కోసం పోరాడి సాధించిందనే విషయాన్ని చరిత్రలో మర్చిపోలేని సంఘటనగా అభివర్ణించారు. భూ సంస్కరణలు, భూసేకరణ 2013చట్టం, ఆహార భద్రత చట్టం, గ్రామీణ ఉపాధి హామీ పథకం, పంటలకు మద్దతు ధరలు సాదించడంలో జరిగిన పోరాటాల్లో అగ్రగామి పాత్రను అఖిల భారత కిసాన్ సభ నిర్వర్తించిందన్నారు. ఇటీవల బీజేపీ నేతృత్వం వహిస్తున్న ఎన్‌డీఏ పాలకులు తెచ్చిన మూడు రైతు వ్యతిరేక కేంద్ర చట్టాలను రద్దు చేయాలని సాగిన చారిత్రాత్మక ఉద్యమంలో అఖిల భారత కిసాన్ సభ కీలకమైన పాత్రను నిర్వహించిందన్నారు. అఖిల భారత కిసాన్ సభ 30వ మహాసభలను నాగపట్నంలో నిర్వహించుకుంటున్న సందర్భంగా కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు. మహాసభల చర్చల అనంతరం తీసుకుపోయే భవిష్యత్తు కార్యాచరణ దేశ రైతాంగానికి మార్గదర్శకం కానుందన్నారు. సమావేశంలో ఉపాధ్యక్షులు ప్రభు లింగం, సహాయ కార్యదర్శి సంధ్య, కోశాధికారి నరేంద్రప్రసాద్, మేడ్చల్ జిల్లా కార్యదర్శి నిమ్మల నరసింహా, సుభాన్‌రెడ్డి, సుధాకర్‌గౌడ్, రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి బిల్లా కనకయ్య, సీపీఐ మండల కార్యదర్శి ఎండి.సయిద్, డి.లింగానాయక్, జిల్లా యాదగిరి, అంజనపల్లి రామలింగం, దళిత హక్కుల పోరాట సమితి నాయకుల వల్లంటపల్ల వెంకన్న, రైతు సంఘం జిల్లా సమితి సభ్యులు ఎర్రబోతు పద్మ, మద్దిరాల వెంకట్‌రెడ్డి, శాంతాబాయి పాల్గొన్నారు.



## 30పోలీస్ యాక్ట్ అమలు

### పోలీస్ అనుమతులు లేకుండా సభలు, సమావేశాలు, ర్యాలీలు నిషేధం : జిల్లా ఎస్‌పి కె నర్సింహ

ప్రజాపక్షం/సూర్యాపేట: ప్రజల భద్రత, శాంతిభద్రతలను దృష్ట్యా సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా 30పోలీస్ యాక్టు అమలోకి తెచ్చినట్లు జిల్లా ఎస్‌పి కె నర్సింహ తెలిపారు. పోలీసుల అనుమతి లేకుండా సభలు, సమావేశాలు నిర్వహించవద్దని చెప్పారు. ఆదివారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. డిజె సౌండ్స్ నిషేదమని, పండుగలు, పెళ్లిలు, ఇతర సందర్భాల్లో వీటిని ఉపయోగించవద్దని చెప్పారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైన వ్యవహరిస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవడంతో పాటు డిజె వాహనాలను సీజ్ చేస్తామని తెలిపారు. ఎన్విరాన్మెంట్ యాక్టు కింద కేసులు నమోదు చేస్తామన్నారు.

**రోడ్డు ప్రమాదాల బారినపడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి**

నిత్యం రోడ్డు ప్రమాదాల బారినపడి అనేక మంది మృత్యువాతపడుతున్నారని వాహనదారులు రోడ్డుపై జాగ్రత్తలు పాటించాలని జిల్లా ఎస్‌పి కె నర్సింహ కోరారు. ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ ఎప్పటికప్పుడు వినూత్నంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ వాహనదారులను చైతన్యం చేస్తుందన్నారు. జిల్లాలో 255 కిలోమీటర్ల వరకు జాతీయ రహదారులు విస్తరించి ఉన్నాయని దీనిపై బ్లాక్ స్పాట్స్ గుర్తించి రోడ్డు భద్రత కమిటీల ఆధ్వర్యంలో ప్రమాద స్థలాల వద్ద నివారణ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ర్యాష్ డ్రైవింగ్, ఓవర్ లోడ్ డ్రైవింగ్, రాంగ్ రూట్, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయడం వల్ల రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. వాహనదారులు ప్రభుత్వ నిబంధనలకు లోబడి వాహనాలు నడపకుంటే చట్టరీత్య చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## యువత ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీలేని పోరాటాలు

### సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు

ప్రజాపక్షం/యాదగిరిగుట్ట : అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా రెండవ మహాసభలు నిర్వహణ కొరకు సన్నాక కమిటీ సమావేశం ఆదివారం జిల్లా అధ్యక్షుడు ఎల్లంకి మహేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు హాజరై మాట్లాడుతూ యాదగిరిగుట్ట పట్టణంలో ఈనెల 29న జరిగే రెండవ మహాసభలను జయప్రదం చేయాలని అన్నారు. ఈ దేశంలో పెరుగుతున్న మత ఛాందసవాదానికి వ్యతిరేకంగా లౌకిక శక్తుల ఐక్యత కొరకు యువత పనిచేయాలని ఈ దేశ సమగ్రత సమైక్యతను కాపాడు కొరకు యువత ఉద్యమాలు నిర్వహించాలని అన్నారు. యువత ఎదుర్కొంటున్న సమస్యల పైన రాజీలేని పోరాటాలు నిర్వహించడానికి మహాసభలు నాంది కావాలని యువతకు సూచించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్ళెం కృష్ణ, బండి జంగమ్మ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పేరబోయిన మహేందర్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు బబ్బూరి శ్రీధర్, మండల కార్యదర్శి కల్లెపెల్లి మహేందర్, మున్సిపల్ మాజీ సభ్యులు పేరబోయిన పెంటయ్య, బంగారు పట్టణ కార్యదర్శి గోపగాని రాజు, రాయగిరి బాలకిషన్, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎండి నయీమ్, జిల్లా కోశాధికారి మొగుళ్ళ శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.



## బ్రహ్మోత్సవాలను అడ్డుకుంటున్నారు

### ఆలయ ధర్మకర్త మూల రాజు, తదితరులు

ప్రజాపక్షం/యాదగిరిగుట్ట: దాతర్పల్లి గ్రామంలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి దేవాలయం బ్రహ్మోత్సవాలను గ్రామానికి చెందిన పలువురు అడ్డుకుంటున్నారని, ఆలయ ధర్మకర్త మూల రాజు. మరి కొంత మంది గ్రామస్థులు ఆదివారం విలేకరుల సమావేశంలో ఆరోపించారు. 2001 సంవత్సరంలో గ్రామస్థుల సహకారంతో తమ నాన్నగారు మూల రాజయ్య స్వంత డబ్బులు ఒక కోటి రూపాయలు ఖర్చు చేసి శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవాలయాన్ని పునర్నిర్మాణం చేశారన్నారు. ఆలయానికి దూపదీప నైవేద్యం, అర్చక స్వాముల జీతం, ఇస్తూ, ప్రతీయేటా బ్రహ్మోత్సవాలు జరిపిస్తూ మా పూర్వికులు వస్తున్నారన్నారు.. కానీ ఈ సంవత్సరం బ్రహ్మోత్సవాలు జరపనీయకుండా. గ్రామానికి చెందిన బత్తిని క్రిష్ణ, ప్రసాద్, నర్సింహా, బత్తిని బాలరాజ్, కాల్నె అయిలయ్య. అనే వ్యక్తులు దౌర్జన్యానికి పాల్పడుతూ, తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. నిరాధారణ కేసులు పెట్టి పోలీస్ స్టేషన్ల వద్దకు పిలిపించి, బ్రహ్మోత్సవాల ఏర్పాటుకు చేసిన ముహుర్తాలను ఆపారని తెలియజేశారు. తాము 25 సంవ్సరాలుగా స్వామివారికి సేవలు చేస్తూ వస్తున్నామని. తమరిని అవమానిస్తూ, చైర్మన్ పదవి కావాలని రాజకీయ కుట్రలు సాగిస్తున్నారని పేర్కొన్నారు. తమకు న్యాయం చేసి బ్రహ్మోత్సవాలు సజావుగా జరిగే విధంగా చూడాలని వారు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో మూల వేణుగోపాల్, బైరగాని పుల్లయ్య, బత్తిని ఆనంద్. ఉపేందర్ గౌడ్, వెంకటేశ్, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## 27న వరంగల్ సభకు తరలిరావాలి

### మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

ప్రజాపక్షం/నల్లగొండ ప్రతినిధి: బిఆర్ఎస్ 25 ఏళ్ల పండుగకు వెల్లువలా జనాలు తరలివచ్చేందుకు సన్నద్ధం అవుతున్నారు. సభలు పెట్టడంలో గిన్నిస్ రికార్డ్ మన సొం తం కానున్నదని మాజీ మంత్రి , సూర్యపేట ఎంఎల్‌ఏ జగదీష్ రెడ్డి అన్నారు. వరంగల్‌లో ఈ నెల 27న నిర్వహిస్తున్న బిఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతం కోసం నల్లగొండ నియోజకవర్గంలో కార్యకర్తల సన్నాహక సమావేశంలో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బిఆర్ఎస్ పార్టీ పెట్టినప్పుడు చంద్రబాబు లాంటి అతను అపార్టీ ఉండదు, మధ్యలోనే బంద్ అయితది అని శాపనార్థాలు పెట్టిండు. కానీ మొదటి వార్షికోత్సవ సభ నల్లగొండలో పెట్టి సూపర్ సక్సెస్ చేసినం అన్నారు. నాటి నుండి నేటి వరకు ఎన్నో మైలు రాళ్లను అధిరోహించినం,ఎంతో మంది రాక్షసులను తరిమికొట్టినం, కాంగ్రెస్ తెలంగాణ ఇస్తాం అని చెప్పి మోసం చేస్తే మన పిల్లలు ఆత్మబలిదానాలు చేసుకున్నారు. ఇక ఈజిల్లా మంత్రి కోమటిరెడ్డి కోతల మంత్రిగా మారిండు అని విమర్శించారు. ఎస్ఎల్ బిసి ని శాశ్వతంగా మూసి వేసే కుట్ర చేస్తున్నారు ఈ దద్దమ్మలు ఎస్ఎల్ బిసిని పూర్తి చేసే దమ్ము లేదు వీళ్లకు అందులో ప్రమాదం జరిగితే సహాయక చర్యలు చేసి బాధితులను వెలికితీసే దమ్ము, తెలివి ఈ కాంగ్రెస్ నాయకులకు లేదని ఎద్దేవా చేశారు. నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి అధ్యక్షత వహించిన ఈ సభలో ఎంఎల్ సి మంకేన కోటిరెడ్డి,జేడ్పీ మాజీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, రాష్ట్ర కార్పోరేషన్ మాజీ చైర్మన్ కటికం సత్తయ్య గౌడ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చకిలం అనిల్ కుమార్,జి వెంకటేశ్వర్లు, మాలే శరణ్య రెడ్డి,రేగట్ట మల్లికార్జున రెడ్డి,మున్సిపల్ మాజీ చైర్మన్ మండడి సైదిరెడ్డి, అభిమన్యు శ్రీనివాస్ ఉన్నారు.



# స్థానికం
REGIONAL NEWS
మహబూబ్‌నగర్, నారాయణపేట, వనపర్తి, నాగర్‌కర్నూల్

## ఆంజనేయ స్వామి రథోత్సవంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**ప్రజాపక్షం/ మక్తల్ :** మక్తల్ నియోజకవర్గం మాగనూర్ మండలం వర్కూరు గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మక్తల్ ఎమ్మెల్యే డా.వాకిటి శ్రీహరి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మారెడ్డి, కట్ట సురేష్ రాజప్ప గౌడ్, ఆనంద్ గౌడ్, కున్సి నాగేందర్, రాయ్ కోడి ఆనంద్, హేను సుదర్, నాగరాజ్, రాజేందర్ , ఒబ్లేష్, కల్లూరి గోవర్ధన్, కార్యకర్తలు, అభిమానులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా సిఎంఆర్ఎఫ్

**ప్రజాపక్షం/ఊర్కొండ :** కాంగ్రెస్‌ప్రభుత్వం పేదలకు అండగా ఉండి, ప్రతి పేదవాడికి వైద్యం అందించడానికి ఎంతో కృషి చేస్తుందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఆదివారం మండల కేంద్రానికి చెందిన ధారకోటమ్మకు రూ.48వేల సిఎంఆర్ఎఫ్ చెక్కును స్థానిక నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్‌ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతిపేదవాడికి అండగా ఉంటి సహాయ సహకారాలు అందిస్తున్న కాంగ్రెస్‌పార్టీని ప్రజలు ఆదరిస్తున్నారని అన్నారు. సిఎంఆర్ఎఫ్ చెక్కురావడానికి కృషిచేసిన ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అరిఫ్, కాంగ్రెస్ యువజనవిభాగం మండలఅధ్యక్షుడు ఆదినారాయణ, నాయకులు రాములు, గోపాల్, రమేష్, హరికృష్ణ, శ్రీశైలం, దయాకర్, రాజు, భాస్కర్ పాల్గొన్నారు.

## ఘనంగా మట్టల ఆదివారం



**ప్రజాపక్షం/జడ్చర్ల :** గుడ్ ఫ్రైడే, ఈస్టర్ ఆదివారంకి ముందు ప్రపంచవ్యాప్తంగా మట్టల అదివారం కార్యక్రమం నిర్వహిస్తారు జడ్చర్ల బేతని ఎం.బి.చర్చ్ సండే స్కూల్ వారి ఆధ్వర్యంలో పాస్టర్ కె.విలియం బూత్ ప్రార్థనతో ర్యాలీ ప్రారంభించారు. జడ్చర్ల పుర వీధుల గుండా క్రీస్తు జయ నినాదాలతో ఊరేగిస్తూ మట్టలు చేత పట్టుకుని, వస్త్రాలు కింద పరుస్తూ విజయ నాదాలు చేస్తూ వెళ్లిన సంఘటన గుర్తుచేస్తూ చిన్నారులు పాటలు పాడుతూ జడ్చర్ల పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు జి.సి.ఫిలమోనన్ సండే స్కూల్ సూపర్డెంట్ సౌమ్య, సుశాంత్, అసిస్టెంట్ సూపరిండెంట్ నవరత్న కుమారి, సండే స్కూల్ టీచర్లు హిమారాణి, సుస్వేత, వెన్నెల కృపాకర్, శ్రేష్ట, శైలజ, రీనా, పల్లవి, వనిత, పింకీ, టోనీ విల్సన్, క్రిష్టి, జాన్ ఆస్టిన్, అలెక్స్, జీవన్, సాంసన్, దయమని, శారా సామ్యూల్, యూత్ అధ్యక్షులు సుస్మిత్, కార్యదర్శి బన్నీ రాజ్, కోశాధికారి రాజు, సందీప్, అరుణ్, యాకోబు, జయరాజ్, డ్యాని, డేవిడ్, వినోద్ , వెంకటేష్, తేజ తదితరులు పాల్గొన్నారు.

## ఉచితంగా దుస్తుల పంపిణీ



**ప్రజాపక్షం/జడ్చర్ల :** జడ్చర్ల మండలంలోని బురెడ్డిపల్లి గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థులు అయినా శివకుమార్ సురేష్ విద్యార్థులకు సావిత్రి బాయి పూలే ఎడ్యుకేషన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉదయ్ టైలరింగ్ ఇన్స్టిట్యూట్ జల్లి ఉదయ్ కుమార్ తన సొంత ఖర్చులతో ఉచితంగా కుట్టిన దుస్తులను తనీష్ వెల్నెస్ సెంటర్ రిటైర్ట్ ప్రభుత్వ ఉద్యోగి బ్రహ్మయ్య గౌడ్ సతీమణి నీలమ్మ చేతుల మీదుగా డ్రెస్సులు అంజేయడం జరిగింది. ఉదయ్ కుమార్ మాట్లాడుతూ సమాజ సేవ చేయాలనే తలంపుతో తల్లిదండ్రులు లేని పిల్లలకు, దివ్యాంగ పిల్లలకు తనకు జీవసభృతిగానున్న టైలరింగ్ వృత్తి ద్వారా సామాజిక సేవ కార్యకర్తగా ఉచితంగా దుస్తు లు కుట్టిస్తానని ఎవరైనా క్లాత్ వచ్చిన లేదా కుటుంబం సభ్యుల పేరుతో జ్ఞాపకార్థంగా దాతలు క్లాత్ స్పాన్సర్ చేసిన ఉచితంగా దుస్తులు కుట్టిస్థానాన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో రేఖా దేవి. డాక్టర్ స్వప్న పాల్గొన్నారు.

## గాడ్స్ ఆన్ వారియర్స్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో సన్మానం



**ప్రజాపక్షం/కొత్తకోట :** కర్నూల్ పట్టణానికి చెందిన జగదీష్ కుమార్ కరాటే మాస్టర్ ఇటీవల దుబాయ్‌లో నిర్వహించిన ప్రపంచ కరాటే ఫెడరేషన్ న్యాయ నిర్ణీతల పరీక్షలో ఉత్తీర్ణత సాధించి భారత దేశంలో అతి చిన్న వయసులో మూడో వ్యక్తిగా నిలబడ్డారు. ఈ సందర్భంగా కర్నూల్ పట్టణానికి వెళ్లి మన కొత్తకోట గాడ్స్ ఆన్ వారియర్స్ షోతో ఖాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో ఫౌండర్ అబ్దుల్ నబీ సాధ్యంలో పాల్గొని వారికి శాలువలకు సన్మానం చేసి వారికి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా మన కొత్తకోట సీనియర్ కరాటే మాస్టర్ జాఫర్ సాదిక్ జి. హరీష్ యాదవ్ కూడా శాలువాలతో వారిని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎండి.బాసిత్ ఎస్కే బాబా ఆజ్మీర్, ఎస్‌కె. గౌస్ పాషా, షకీల్ అహ్మద్, ఉమర్‌లో పాల్గొన్నారు.

## ప్రసాద్ మండల్ 43వ వర్ధంతి



**ప్రజాపక్షం/జడ్చర్ల :** బీసీ రిజర్వేషన్ పితామహుడు బిందేశ్వరి ప్రసాద్ మండల్ 43వ వర్ధంతిని పురస్కరించుకొని మండల విద్యా వనరుల కేంద్రం ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుపల్లి కృష్ణ యాదవ్, గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు రమేష్ నాయక్, ఎఐడిఎం వ్యవస్థాపక జాతీయ పకీర్ జాంగిర్ పాషా, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పార్టీ జిల్లా అధ్యక్షులు బాగి కృష్ణయ్య సామాజిక వేత, వడ్లని శేఖర్ యాదవ్, బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ, 1979లో అప్పటి ప్రధాన మంత్రి మొరార్జీ దేశాయ్ నేతృత్వంలోని జనతా పార్టీ ప్రభుత్వం సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతులను గుర్తించాలన్న ఆదేశంతో భారత పార్లమెంటేరియన్ బి.పి.మండల్‌ను రెండవ వెనకబడిన తరగతులు కమిషన్ చైర్మన్‌గా నియమించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ జాగృతి సేన నాయకులు, బొల్లెమోని నిరంజన్, గొడుగు నర్సిములు, గోపాల్, శివరాములు, వెంకటేష్, చెన్నయ్య, గోనెల రాధాకృష్ణ, రంగయ్య మహారజ్, జహంగీర్ పాల్గొన్నారు.

# సహాయక చర్యలు వేగవంతం



**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** శ్రీశైలం ఎడమగట్టుకాల్వ ఎస్‌ఎల్‌బిసి సొరంగంలో జరిగిన ప్రమాదఘటన నేపథ్యంలో, ప్రమాదస్థలం సమీపంలోని పెద్దపెద్ద బండరాళ్లను ఎస్కవేటర్ సహాయంతో విచ్చిన్నంచేసి లోకోట్రైన్‌ద్వారా బయటికి తరలిస్తున్నట్లు ఎస్‌ఎల్‌బిసి టన్నెల్ ప్రత్యేకాధికారి శివశంకర్‌లోతేటి తెలిపారు. ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం దోమలపెంట గ్రామంలో గల ఎస్‌ఎల్‌బిసి టన్నెల్ ఇన్‌లెట్1 ఆఫీసు వద్ద సహాయక బృందాల ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా శివశంకర్‌లోతేటి మాట్లాడుతూ ఎస్‌ఎల్‌బిసి సొరంగ ప్రమాదంలో చిక్కుకున్న వారి ఆచూకి తెలుసుకునేందుకు చేపడుతున్న సహాయక చర్యలలో దినదినంగా పురోగతి సాధిస్తున్నట్లు తెలియజేశారు. సహాయకచర్యల్లో భాగంగా కన్వేయర్‌బెల్టు మరమ్మతులు, వెంటిలేషన్ పొడిగింపు, మట్టి తవ్వకాలు, టిబిఎంభాగాలను కత్తిరించే పనులు, స్టీలును బయటకు తరలించే పనులు, ఊటనీటిని బయటకుపంపిం గ్‌చేసే పనులు వేగంగా జరుగుతున్నాయని సహాయక బృందాలు నిర్విరామంగా టన్నెల్‌లోపల సహాయక చర్యలు కొనసాగిస్తున్నట్లు వివరించారు. ఎస్‌ఎల్‌బిసి సొరంగంలో సహాయక బృందాలు తమ సహాయక చర్యల ద్వారా మట్టి తవ్వకాలకు ఏర్పడే ఆటంకాలను నివారించేందుకు తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామని, సహాయక చర్యలు నిరాటంకంగా కొనసాగేలా ప్రతిచిన్న అంశంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని అన్నారు. ప్రమాద ప్రదేశానికి చేరుకునేమార్గాన్ని త్వరితగతిన పూర్తి చేయడం ద్వారా సహాయక చర్యలవేగం పెరిగే అవకాశం ఉందని తెలిపారు. టన్నెల్ లోపల సహాయక చర్యలు అత్యంత సమగ్రంగా, ప్రణాళికబద్ధంగా సాగుతున్నట్లు తెలిపారు. జియోగ్రాఫికల్ సర్వే ఆఫ్ ఇండియాకు చెందిన శాస్త్రవేత్తలు, నీటిపారుదల శాఖ నిపుణులు, టన్నెల్ నిర్మాణాల్లో అనుభవంకలిగిన ఇంజనీర్లు, ఇతర సంబంధితశాఖల నిపుణుల సూచనలు, సలహాలను అనుసరిస్తున్నామన్నారు. ప్రతి చిన్న అంశాన్నికూడా సాంకేతికంగా విశ్లేషిస్తూ, భద్రత ప్రమాణాలకు అనుగుణంగా సహాయక చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. ఈ సమీక్ష సమావేశంలో సింగరేణిమైన్స్‌రెస్క్యూ జనరల్‌మేనేజర్ బైద్య, ఎస్‌డిఆర్‌ఎఫ్ అధికారి గిరిధర్‌రెడ్డి, జేపికంపెనీ సీనియర్ ప్రాజెక్టు ఇంజనీర్ సంజయ్‌కుమార్‌సింగర్, హైడ్రా అధికారులు పాల్గొన్నారు.

## బావోజీ జాతరలో బందోబస్తును పరిశీలించిన డిఎస్‌పి లింగయ్య



**ప్రజాపక్షం/నారాయణపేట్ జిల్లా :** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఉత్తర్వుల మేరకు నారాయణపేట జిల్లా, కొత్తపల్లి మండలం, తిమ్మారెడ్డిపల్లి వద్ద బావోజి జాతర సందర్భంగా భద్రత ఏర్పాట్లను పరిశీలించిన డీఎస్పీ నల్లపు లింగయ్య పోలీస్ అధికారులకు భద్రత పరమైన సూచనలు చేయడం జరిగింది. తెల్లవారుజామున తేరు కార్యక్రమం ప్రశాంతంగా జరిగిందని, ఎలాంటి అవాంఛనీయ సంఘనటలు జరగకుండా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని డీఎస్పీ తెలిపారు. జాతరలో దొంగతనాలు ఈవ్ టీజింగ్ జరగకుండా మఫ్టీలో పోలీసులను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎమర్జెన్సీ సమయంలో ప్రజలకు భక్తులకు అందుబాటులో పోలీస్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100కి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోస్గి సీఐ సైదులు, మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో దీపస్తంభ ప్రతిష్ఠాపన

### ప్రత్యేక పూజల్లో మాజీ ఎమ్మెల్యే మర్రి
### వేలాదిగా తరలివచ్చిన భక్తులు



**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి/బిజినేపల్లి :** హనుమంతుడి దయ ఉంటే అన్ని ఉన్నట్లేనని నిత్యం కొలిస్తే హనుమంతుడు విశ్వసిస్తారని మత అన్నపూర్ణేశ్వరి కాశీ విశ్వనాథ పీఠం పీఠాధిపతి స్వామి దుర్గానంద పూరీ మహారాజ్ అన్నారు. శ్రీ సిరిసంపదల భక్తాంజనేస్వామివారి ఆలయ మహాసంప్రోక్షణ, నూతన గణపతి, నవగ్రహ, దత్తాత్రేయ, నాగ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొని భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. బహు బలశాలి హనుమంతుడు ఆరాధన, సేవాగుణానికి నిలువెత్తు సాక్ష్యం అని రాములు వారిని గుండెల్లో బంధించుకొని వానర సైన్యాన్ని కూడగట్టి వారధి నిర్మించిన అపర భక్తు డు ఆంజనేయ స్వామి అన్నారు. భవిష్యత్తులో స్వయంభుగా వెలసిన సిరిసంపదల భక్తాంజనేయస్వామి ఆలయం పుణ్యక్షేత్రంగా వెలుగొందుతుందని తెలిపారు.

శ్రీరామ నామస్మరణ తో దీపస్తంభ ప్రతిష్టాపన శ్రీ సిరి సంపదల భక్తాంజనేయస్వామి ఆలయంలో ఆదివారం అర్చకుల మంత్రోచ్చారణ, భక్తుల శ్రీరామనామ స్మరణ మధ్య దీపస్తంభ ప్రతిష్టాపన మహోత్సవం అత్యంత శక్తి శ్రద్ధలతో కొనసాగింది. శాస్త్రోక్తంగా నిర్వహించిన దీపస్తంభ ప్రతిష్టాపనలో వేలాది మంది భక్తులు హాజరై స్వామివారికి తమ మొక్కలను చెల్లించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి సిరిసంపదల భక్తాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు పాల్గొని ప్రతిష్టాపన అభిషేకములు అలంకారము ప్రాణ ప్రతిష్టాపనం మహా సంప్రోక్షణము కుంభాభిషేకము మహానైవేద్యం, తీర్థప్రసాద వినియోగము, మహదాశీర్వాదం బుత్విక్ సన్మానం కార్యక్రమాలను నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో సిరిసంపదల భక్తాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, శ్రీ ఆనందగిరి గోదా సమేత లక్ష్మీ వెంకటేశ్వర స్వామి, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి, శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి, శ్రీ రామలింగేశ్వర స్వామి, శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు. భక్తులకు జున్నా శేఖర్ రెడ్డి అన్న ప్రసాదాన్ని అందించారు. మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, నెల్లికంటి మహేశ్వర్ రెడ్డి, దుస్స సైదులు, ఇండ్ల శ్రీనివాస్ పులేందర్ రెడ్డి, చిన్నారెడ్డి, హిందూ వాహిని యువజన సభ్యులు గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు. అయ్యప్ప స్వామి, ఆంజనేయస్వామి, వెంకటేశ్వర స్వామి, మాలాదరణ భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని పాల్గొని భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేశారు.

## హరినామ సంకీర్తన నిర్వహించాలి



**ప్రజాపక్షం/వీపనగండ్ల :** తిరుమల తిరుపతి దేవస్థానంలో ప్రతి రోజు జరిగే హరినామ సంకీర్తన మాదిరి గానే తెలంగాణలోని యాదగిరిగుట్ట లక్ష్మీ నర్సింహ స్వామి ఆలయంలో ప్రతి రోజు హరినామ సంకీర్తన జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని భజన మండలి సభ్యులు కోరారు. వచ్చే నెల 7వ తేదీన హైదరాబాద్‌లో ఇంద్ర పార్క్ దగ్గర శ్రీ విజయ శంకర స్వామి ఆధ్వర్యంలో తెలంగాణ కవులు కళాకారులతో యాదగిరిగుట్టలో హరినామ సంకీర్తన జరిపేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలంటూ ధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం నిరంతరం హరినామ సంకీర్తన జరుగుతున్నది, తెలంగాణలో కూడా ఇలాంటి కార్యక్రమాలు జరగాలని యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నర్సింహస్వామి సన్నిధిలో హరినామ సంకీర్తన నిరంతరం జరగాలని, అదేవిధంగా భజన సభ్యులకు ఏ గుడికి వెళ్లిన ఉచిత దర్శనం, ప్రసాదం అందించాలని, భజనపరులకు గుర్తింపు కార్డు ఇవ్వాలని, శ్రీ విజయశంకర స్వామి ఆధ్వర్యంలో ధర్నా చేయడానికి నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించి గోడ పత్రికను జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి గుడిలో గోడ పత్రిక విడుదల చేశారు. కార్యక్రమంలో భజన మండలి సభ్యులు రాములు, టి.వెంకట్రాములు, వై.నాగేష్ యాదవ్, చిన్నారెడ్డి, బాల్ రెడ్డి, వామనాచారి, కురుమయ్య, శ్రీశైలం, సురేష్, మాధవరెడ్డి పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి ఉత్సవాల పోస్టర్ విడుదల



**ప్రజాపక్షం/కొత్తకోట:** ప్రపంచ మేధావి నవభారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని జనంపల్లి కిరణ్ అన్నారు. ఆదివారం కొత్తకోట మున్సిపల్ అంబేద్కర్ విగ్రహం ముందు పోస్టర్ జనంపల్లి కిరణ్ ఆధ్వర్యంలో విడుదల చేశారు. ప్రపంచ మేధావి నవభారత రాజ్యాంగ నిర్మాత భారత రత్న, బాబా సాహెబ్ డా.బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలను సోమవారం ఉదయం 10 గంటలకు వనపర్తి జిల్లాలోని దాచే లక్ష్మ య్య, ఫంక్షన్ హాల్లో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గట్టయ్య, ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ, మహనీయుల ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు మాల మహనాడు మాదరి బొజరాజు, గద్వాల కృష్ణ, ఎంఈఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు కె.రమేష్, కో కన్వీనర్ మాల మహనాడు, కొత్తకోట మండల బేడ బుడగ జంగం అధ్యక్షులు సిరిగిరి ఈశ్వర్ కొత్తకోట యువ నాయకులు పాల్గొన్నారు.

## 1274 జిఒను ఉపసహరించుకోవాలి



**ప్రజాపక్షం/మక్తల్ :** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో సోషల్ వెల్ఫేర్‌లో పనిచేస్తున్నటువంటి పార్ట్ టైం ఉద్యోగులందరూ సమావేశమై ఇచ్చినటువంటి 1274 జీవో ను వెంబడే ఉపసంహరించుకోవాలి పార్ట్ టైం ఉద్యోగులకు సిఆర్టిగా అవకాశం ఇవ్వాలి ఎంటిఎస్ ఇవ్వాలి, ఉద్యోగ భద్రత కల్పించి 12 నెలల జీతాన్ని ఇవ్వాలి మిగతా సొసైటీలతో పాటుగా సరైన సమయంలో వేతనాలు అందించాలి. దయచేసి సోషల్ వెల్ఫేర్ సెక్రెటరీ అలుగు వర్షిని ఇచ్చినటువంటి జీవోను తక్షణమే ఉపసంహరించుకోవాలి ఎందుకంటే దాదాపు సోషల్ వెల్ఫేర్లు 4500 మంది నిరుద్యోగులు పనిచేస్తున్నారు. వారి కుటుంబాలు రోడ్డున పడుతాయి. ఇప్పటికే సరైన సమయంలో జీతాలు అందక ఇంటి రెంటు కట్టుకోలేక కుటుంబం గడవక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దయచేసి ఇప్పకైన సెక్రటరీ మరి ఉన్నత అధికారులు స్పందించి జీవోను ఉపసంహరించుకోవాలి. ఈ కార్యక్రమంలో స్టేట్ ప్రెసిడెంట్ ఈశ్వర్, నారాయణపేట సెక్రటరీ ఆంజనేయులు, రవికుమార్, రాజకుమార్, ప్రకాష్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిమాపకశాఖ కరపత్రాలు విడుదల



**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** అగ్నిమాపకశాఖ వారోత్సవాల్లో భాగంగా ఈనెల 14నుంచి 20వరకు నిర్వహించబోయే అన్నిరకాల కార్యక్రమాల గురించి కరపత్రాలను ఆదివారం అదనపు కలెక్టర్ అమరేందర్ విడుదల చేశారు. ఈవారోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 14న అగ్నిమాపకశాఖలో పని చేస్తూ చనిపోయినవారికి మౌనం పాటించడం జరుగుతుంది. అదేవిధంగా అగ్నిమాపకశాఖ యొక్కస్టాల్స్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుంది. 15న బహిరంగ ప్రదేశాలలో బస్టాండు, రైల్వేస్టేషన్, సినిమా థియేటర్లలో అవగాహన కార్యక్రమం ఉంటుందన్నారు. 16న నివాసగృహ సముదాయాల దగ్గర అవగాహన కార్యక్రమం, 17న ఇండస్ట్రీస్ అనగా ఎల్‌పిజిగౌడౌన్స్,పెట్రోల్ పంపు వంటి వాటి దగ్గర అవగాహన కార్యక్రమం, 18న హాస్పిటల్స్ నందు ఫస్ట్‌ఎయిడ్‌గురించి అవగాహన కార్యక్రమం, 19న పాఠశాలలు, కళాశాలలయందు విద్యార్థులకు అగ్నిమాపకశాఖపైన అవాహన కల్పించి వ్యాసరచన పోటీలు నిర్వహించి వారికి బహుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. 20న చివరిరోజు వారంమొత్తం జరిగినటువంటి కార్యక్రమాల గురించి ప్రెస్‌మీట్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## ఎరుకల కులస్తులను ప్రభుత్వం ఆదుకోవాలి

### తెలంగాణ ఆదివాసీ ఎరుకల సంఘం కార్యదర్శి సాల గోపాల్



**ప్రజాపక్షం/నారాయణపేట జిల్లా :** నారాయణపేట జిల్లా మద్దూరు మండలం దోరేపల్లి గ్రామానికి చెందిన ఎరుకల ఎల్లమ్మ ఎరుకల కులవృత్తి అయిన చిపుర్లు, బుట్టలు అల్లుకుని జీవనం కొనసాగించే క్రమంలో ఆదివారం రోజు ఈత కొమ్మలు తీసుకురావడానికి అడవికి వెళ్లింది. ఈతకొమ్మలు కోస్తున్న క్రమంలో పొదల నుంచి విష సర్పం వచ్చి పలుమార్లు కాటు వేసింది. వెంటనే నారాయణపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రికి తరలించగా వైద్యులు చనిపోయినట్లుగా గుర్తించారు. ఈ సందర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కళాభవన్‌లో తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం నారాయణపేట జిల్లా అధ్యక్షులు నరసింహ ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి సాల గోపాల్ మాట్లాడుతూ అడవి పై ఆధారపడి జీవిస్తున్న ఎస్టి తెగకు చెందిన ఆదివాసి ఎరుకల కులస్తులకు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలలో మొదటి ప్రాధాన్యత కల్పించాలని కోరుతూ అదే విధంగా ఈత కోసం వెళ్లి మృతి చెందిన ఎరుకలి ఎల్లమ్మ కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని 10 లక్షల ఆర్థిక సహాయం అందించి ఆమె ముగ్గురు పిల్లలకు మెరుగైన విద్యను అందించుటకు ప్రభుత్వం మరియు జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపించాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు వై.రాములు, జిల్లా నాయకులు, రామకృష్ణ, వెంకటయ్య, రవి, అశోక్, బసప్ప, పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి దేవాలయానికి 150 వాట్ల ఎల్ఇడి లైట్ వితరణ



**ప్రజాపక్షం/పెబ్బేరు :** పెబ్బేరు మండల పరిధిలోని తిప్పయిపల్లె గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయానికి గుమ్మడం గ్రామానికి చెందిన టిజి. శ్రీనివాస్ 150 వాట్ల ఎల్ఈడి లైట్‌ను వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానం కమిటీ అధ్యక్షులు కుమ్మరి రాముడు మాట్లాడుతూ శ్రీనివాస్ అందించిన ఈ వెలుగు కానుక దేవాలయ ప్రాంగణానికి మరింత శోభను చేకూరుస్తుందని అన్నారు. భక్తులకు వెలుతురు సౌకర్యం మెరుగుపడుతుందని ఆయన తెలిపారు. కోశాధికారి కొండారెడ్డి మాట్లాడుతూ, దాతల సహకారంతోనే దేవాలయ అభివృద్ధి సాధ్యమవుతుందని, శ్రీనివాస్ ఉదారతను కొనియాడారు. టిజి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆంజనేయ స్వామి వారి సేవలో తమవంతు సహాయం అందించడం సంతోషంగా ఉందని తెలిపారు. గ్రామస్తులు భక్తుల సౌకర్యార్థం మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వరంగల్ సభకు భారీగా తరలిరండి

### మాజీ ఎమ్మెల్యే చిట్టెం పిలుపు



**ప్రజాపక్షం/నారాయణపేట్ జిల్లా/మక్తల్ :** ఏడాదిన్నర కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల దృష్టికి తీసుకు పోవాలని మక్తల్ మాజీ శాసనసభ్యుడు చిట్టెం రామ్మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈనెల 27న వరంగల్లో జరిగే బిఆర్ఎస్ వారి నివాసంలో నిర్వహించిన నియోజకవర్గం స్థాయి సనహాక సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ప్రజా సభకు ప్రతి పల్లె నుంచి భారీగా తరలి రావాల్సిందిగా ఆయన కోరారు. బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రం సాధించిన పార్టీ అని అన్నారు. పదేళ్లలో కేసీఆర్ పాలనలో బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకపోగా నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయకుండా మామమాటలు చెప్పి తప్పించుకోవాలని చూస్తుందని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులను అధికారులను గ్రామాలలో ఎక్కడికక్కడ నిలదీయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ప్రభుత్వ హయాంలో అవినీతికి అదుపు లేకుండా పోయిందని ఎవరికి దిరికినంత వాళ్లు దోచుకోవడం జరుగుతుందని ఆయన విమర్శించారు. ఒకవైపు నియోజకవర్గంలో పంటలు ఎండిపోయి రైతులు అనేక బాధను ఎవరికి చెప్పుకోవాలి అర్థం కాక ఇబ్బంది పాలవుతున్నారని చెప్పారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్‌లు పి.నరసింహ గౌడ్, కే.రాజేష్ గైడ్, రాజేందర్ సింగ్, ఎస్సే రాజు, మాజీ జెడ్పిటిసిలు అశోక్ కుమార్ గౌడ్, అరవిందు, మాజీ ఎంపీపీ జయరాములు, సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఏ. మహిపాల్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, రమేష్, రవికుమార్ యాదవ్, లక్ష్మారెడ్డి, ఎల్లారెడ్డి , శివరాజ్, పటేల్ మాజీ మక్తల్ పట్టణ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చిన్న హనుమంతు, పార్టీ మాజీ సర్పంచులు ప్రతాప రెడ్డి కొత్త, కాపు గోవర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి , మధుసూదన్ రెడ్డి, సాయిలు గౌడ్, అన్వర్ హుస్సేన్ , జగ్గలి రాములు, శివా రెడ్డి, కొత్త గార్లపల్లి నరసింహ రెడ్డి, గాలి రెడ్డి , అమ్రేఘ పేట నరసింహులు , శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడ

# అదరగొట్టిన ఆర్సీబీ ఓపెనర్లు..



రాజస్థాన్ రాయల్స్‌పై 9 వికెట్ల తేడాతో ఘన విజయం

ఐపిఎల్ 2025 సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు( ఆర్‌సీబీ) మరో విజయాన్నందుకుంది. సొంతగడ్డపై తడబడుతున్నఆర్‌సీబీ.. ప్రత్యర్థి వేదికలపై తమ జైత్రయాత్రను కొనసాగిస్తోంది. రాజస్థాన్ రాయల్స్‌తో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన ఆర్‌సీబీ 9 వికెట్ల తేడాతో గెలుపొందింది. పర్యావరణ పరిరక్షణ క్యాంపెయిన్‌లో భాగంగా ఈ మ్యాచ్‌ను గ్రీన్ జెర్సీలో ఆడిన ఆర్‌సీబీ.. తమ రికార్డ్‌ను మెరుగు పరుచుకుంది. గ్రీన్ జెర్సీలో ఐదో విజయాన్ని ఖాతాలో వేసుకుంది. మరోవైపు చెత్త ఫీల్డింగ్‌తో రాజస్థాన్ రాయల్స్ విజయవకాశాలను చేజార్చుకుంది. 6 క్యాచ్‌లతో పాటు ఒక రనౌట్ అవకాశాన్ని చేజార్చుకొని మూల్యం చెల్లించుకుంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లకు 173 పరుగులు చేసింది. యశస్వి జైస్వాల్(47 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్స్‌లతో 75) హాఫ్ సెంచరీతో రాణించగా.. రియాన్ పరాగ్(22 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 30), ధ్రువ్ జురెల్(23 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 35 నాటౌట్) కీలక ఇన్నింగ్స్ ఆడారు. ఆర్‌సీబీ బౌలర్లలో భువనేశ్వర్ కుమార్, యశ్ దయాల్, జోష్ హాజెల్ వుడ్ కృనాల్ పాండ్యా తలో వికెట్ తీసారు. అనంతరం ఆర్‌సీబీ 17.3 ఓవర్లలో వికెట్ నష్టానికి 175 పరుగులు చేసి గెలుపొందింది. విరాట్ కోహ్లీ(45 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 62 నాటౌట్), ఫిల్ సాల్ట్(33 బంతుల్లో 5 ఫోర్లు, 6 సిక్స్‌లతో 65) హాఫ్ సెంచరీలతో రాణించారు. దేవదత్ పడిక్కల్(28 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 40 నాటౌట్) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. రాజస్థాన్ రాయల్స్ బౌలర్లలో కుమార్ కార్తీకేయ ఒక్కడే వికెట్ తీసాడు.

**కొంపముంచిన రియాన్ పరాగ్..**

లక్ష్యచేధనలో ఆర్‌సీబీకి ఓపెనర్లు ఫిల్ సాల్ట్, విరాట్ కోహ్లీ అదిరిపోయే ఆరంభాన్ని అందించారు. తొలి ఓవర్‌లోనే సిక్స్ బాది ఫిల్ సాల్ట్ తన దూకుడు మొదలు పెట్టాడు. అయితే జోఫ్రా ఆర్చర్‌లో అతను ఇచ్చిన కష్టతరమైన క్యాచ్‌ను బౌండరీ లైన్ వద్ద హెట్‌మైర్ అందుకోలేకపోయాడు. సందీప్ శర్మ వేసిన మరుసటి ఓవర్‌లో కోహ్లీ ఇచ్చిన సునాయస క్యాచ్‌ను రియాన్ పరాగ్ నేలపాలు చేశాడు. అప్పటికీ విరాట్ కోహ్లీ చేసింది 7 పరుగులు మాత్రమే. ఈ క్యాచ్ డ్రాప్ మ్యాచ్‌కు టర్నింగ్ పాయింట్‌గా నిలిచింది.

**ఫిల్ సాల్ట్ విధ్వంసం..**

హసరంగా బౌలింగ్‌లో బౌండరీ బాది ఫిల్ సాల్ట్ 28 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఆ మరుసటి ఓవర్‌లోనే ఫిల్ సాల్ట్‌ను కార్తీకేయ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చి తొలి వికెట్‌కు నమోదైన 92 పరుగుల భాగస్వామ్యానికి తెరదించాడు. క్రీజులోకి వచ్చిన పడిక్కల్ సాయంతో కోహ్లీ ఆచితూచి ఆడాడు. పిచ్ కండిషన్స్‌కు తగ్గట్లు బ్యాటింగ్ చేసిన కోహ్లీ.. హసరంగా బౌలింగ్‌లో సిక్స్ బాది 39 బంతుల్లో హాఫ్ సెంచరీ అందుకున్నాడు. పడిక్కల్ ఇచ్చిన క్యాచ్‌ను తీక్షణ నేలపాలు చేశాడు. ఈ అవకాశంతో చెలరేగిన అతను సందీప్ శర్మ బౌలింగ్‌లో బౌండరీ బాది ఆర్‌సీబీ విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు.

**జిడ్డు బ్యాటింగ్..**

అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన రాజస్థాన్ రాయల్స్ తమ ఇన్నింగ్స్‌ను నెమ్మదిగా ప్రారంభించింది. పిచ్ బౌలింగ్‌కు అనుకూలంగా ఉండటంతో రాజస్థాన్ ఓపెనర్లు సంజూ శాంసన్, యశస్వి జైస్వాల్ ఆచితూచి ఆడారు. యశస్వి దూకుడుగా ఆడినా.. సంజూ తీవ్రంగా తడబడ్డాడు. దాంతో పవర్ ప్లేలో రాజస్థాన్ వికెట్ నష్టపోకుండా 45 పరుగులే చేసింది. పవర్ ప్లే ముగిసిన వెంటనే స్పిన్నర్ కృనాల్ పాండ్యాను రంగంలోకి దించిన రజత్ పటీదార్.. ఆశించిన ఫలితాన్ని రాబట్టాడు. సంజూ శాంసన్‌ను కృనాల్ స్టంపౌట్‌గా పెవిలియన్ చేర్చాడు. క్రీజులోకి వచ్చిన రియాన్ పరాగ్‌తో కలిసి యశస్వి తన దూకుడు కొనసాగించాడు.

**చెలరేగిన ధ్రువ్ జురెల్**

సూపర్ మ్యాన్‌లా గాల్లోకి ఎగిరి బంతిని పట్టి గ్రౌండ్‌లోకి విసిరేసాడు. దాంతో సిక్సర్ కాస్త సింగిల్‌గా మారింది. రియాన్ పరాగ్(30)ను యశ్ దయాల్ ఔట్ చేయగా.. జైస్వాల్ ఇచ్చిన మరో కష్టతరమైన క్యాచ్‌ను లివింగ్ స్టోన్ వదిలేసాడు. జైస్వాల్‌ను హాజెల్ వుడ్ ఎల్బీగా పెవిలియన్ చేర్చగా.. 11 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద ధ్రువ్ జురెల్ ఇచ్చిన సునాయస క్యాచ్‌ను విరాట్ కోహ్లీ చేజార్చాడు. ఈ అవకాశంతో అతను చెలరేగాడు. భారీ షాట్లతో 35 పరుగులతో అజేయంగా నిలిచి జట్టుకు 173 పరుగుల పోరాడే లక్ష్యాన్ని అందించాడు.

## తెలుగోడి విధ్వంసం!



ఐపిఎల్ 2025 సీజన్‌లో ముంబై ఇండియన్స్ స్టార్ బ్యాటర్, తెలుగు తేజం తిలక్ వర్మ తన జోరును కొనసాగిస్తున్నాడు. ఢిల్లీ క్యాపిటల్స్‌తో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో తిలక్ వర్మ(33 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్స్‌లతో 59) హాఫ్ సెంచరీతో చెలరేగాడు. దాంతో ముందుగా బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 205 పరుగుల భారీ స్కోర్ చేసింది. తిలక్ వర్మతో పాటు ర్యాన్ రికెల్టన్(25 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లతో 41), సూర్యకుమార్ యాదవ్(28 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లతో 40), నమన్ ధీర్(17 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 38 నాటౌట్) దూకుడుగా ఆడారు. ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లలో కుల్దీప్ యాదవ్(2/23), విప్రజ్ నిగమ్(2/41) రెండేసి వికెట్లు తీయగా.. ముఖేష్ కుమార్‌కు ఓ వికెట్ దక్కింది.

**రోహిత్ విఫలం..**

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ముంబై ఇండియన్స్‌కు ఆశించిన శుభారంభం దక్కలేదు. ఓపెనర్ రోహిత్ శర్మ(12 బంతుల్లో 2 ఫోర్లు, సిక్స్‌తో 18) మరోసారి నిరాశపరిచాడు. విప్రజ్ నిగమ్ బౌలింగ్‌లో ఎల్బీగా వెనుదిరిగాడు. సూర్యతో కలిసి ర్యాన్ రికెల్టన్ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. ఈ ఇద్దరూ దూకుడుగా ఆడటంతో పవర్ ప్లేలో ముంబై వికెట్ నష్టానికి 59 పరుగులు చేసింది. పవర్ ప్లే అనంతరం రంగంలోకి దిగిన కుల్దీప్ యాదవ్.. స్టన్నింగ్ డెలివరీతో ర్యాన్ రికెల్టన్‌ను క్లీన్ బౌల్డ్ చేశాడు. దాంతో రికెల్టన్ హాఫ్ సెంచరీ చేసుకోకుండానే వెనుదిరిగాడు.

**సూర్య మెరుపులు..**

తిలక్ వర్మతో జత కలిసిన సూర్య తనదైన శైలిలో చెలరగాడు. విప్రజ్ నిగమ్ బౌలింగ్‌లో వరుసగా 6, 4 బాదాడు. క్రీజులో సెట్ అయిన సూర్యకుమార్ యాదవ్‌ను కుల్దీప్ యాదవ్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. దాంతో మూడో వికెట్‌కు నమోదైన 60 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. క్రీజులోకి వచ్చిన హార్దిక్ పాండ్యా(2) తీవ్రంగా నిరాశపరిచాడు. విప్రజ్ నిగమ్ బౌలింగ్‌లో క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేరాడు.

## రీల్

# 'స్పిరిట్'లో మరో స్టార్ హీరో?



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ స్టార్ లైనప్‌లో భారీ అంచనాలు ఉన్న సినిమా 'స్పిరిట్'. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమా ఓ పవర్ ఫుల్ కాప్ స్టోరీగా రాబోతుంది. ఇప్పటికే ఈ సినిమా స్క్రిప్ట్ పూర్తి అయింది. ప్రస్తుతం కీలక నటీనటుల వెతుకులాట మొదలు పెట్టారు. అన్నట్టు ఈ సినిమాలో కొరియన్, అమెరికన్ యాక్టర్స్ కూడా నటించబోతున్నట్లు తెలుస్తోంది. ఇదే క్రమంలో ఇతర భాషలకు సంబంధించిన స్టార్స్ ను కూడా తీసుకునే ఆలోచనలో మేకర్స్ ఉన్నారట. ప్రస్తుతం మలయాళ మెగాస్టార్ మమ్ముట్టిని ఈ సినిమాలో ఓ కీలక పాత్ర కోసం తీసుకుంటారట. కాగా మ్యూజిక్ డైరెక్టర్ హర్షవర్ధన్ రామేశ్వర్‌తో సందీప్ రెడ్డి మ్యూజిక్ సిట్టింగ్స్ కూడా పూర్తి చేశాడు. ఆ మధ్య హర్షవర్ధన్ రామేశ్వర్ ఈ చిత్రం గురించి మాట్లాడుతూ.. 'ప్రభాస్ తో చేసిన సినిమాలకు విజిల్ సౌండ్ సెంటిమెంట్ అని, దాన్ని కొనసాగిస్తానని హర్షవర్ధన్ రామేశ్వర్ పేర్కొన్నారు. ఇక స్పిరిట్ సినిమా విషయానికి వస్తే..ఈ చిత్రాన్ని టిసిరీస్ మరియు భద్రకాళి పిక్చర్స్ భారీ స్థాయిలో నిర్మించనున్నాయి. అన్నట్టు 'స్పిరిట్' మెయిన్ కథాంశమే చాలా కొత్తగా ఉంటుందని.. సందీప్ రెడ్డి వంగా నుంచి మరో వినూత్న సినిమా రాబోతుందని తెలుస్తోంది.

## ప్రేమలో అనుపమ ?



ఒకప్పుడు పద్ధతిగా ఉండే అనుపమ.. ఇప్పుడు రూటు మార్చింది. సినిమాలలో కూడా రెచ్చిపోయి నటిస్తుంది. లిప్ లాక్‌ల విషయంలో కూడా తగ్గేదే లే అంటుంది. అయితే అనుపమకి సంబంధించిన ఓ వార్త ఇప్పుడు ఇంటర్నెట్ షేక్ చేస్తుంది. అనుపమ.. ఇప్పుడు విక్రమ్ తనయుడితో ధ్రువ్ తో డేటింగ్‌లో ఉందా అంటూ కొందరు నెట్టింట జోరుగా ప్రచారాలు చేస్తున్నారు. అందుకు కారణం ప్రస్తుతం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న ఫోటోలో అనుపమ లాగా కనిపించే ఒక అమ్మాయి, ధ్రువ్ లాగా కనిపించే వ్యక్తిని ముద్దు పెట్టుకుంటున్నట్లు కనిపిస్తోంది. ఇది నిజంగా అనుపమ, ధృవ్‌నేనా అని కొందరు కామెంట్ చేస్తుండాగా, మరి కొందరు ఈ ఫొటో సినిమాలోనిదని అంటున్నారు. ధ్రువ్, అనుపమ కలిసి 'బైసన్' సినిమాలో నటిస్తున్నారు. ఈ సినిమాలో అనుపమ.. ధ్రువ్‌కి ప్రేయసిగా నటిస్తోంది. ఈ క్రమంలోనే సినిమాకి సంబంధించిన ఫొటో లీక్ అయి ఉండవచ్చని అంటున్నారు. మరి ఈ విషయంపై అనుపమ, ధ్రువ్, మూవీ టీం కానీ ఇంకా ఎలాంటి ప్రకటన చేయలేదు. కాగా, అనుపమ పరమేశ్వరన్ తెలుగు చిత్ర సినిమాకు ఎంతో సుపరిచితం. తన రింగు రింగుల జుట్టుతో తెలుగు ప్రేక్షకులను మనసు దోచుకున్న ఈ మలయాళ ముద్దుగుమ్మ అ..ఆ.. సినిమాతో తెలుగు ప్రేక్షకలని ఎంతగానో ఆకట్టుకుంది.

## 'బన్నీ– అట్లీ' సినిమాలో ఇద్దరు హీరోయిన్స్?





'ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, స్టార్ డైరెక్టర్ అట్లీ' సినిమా ఎప్పుడు స్టార్ట్ అవుతుంది ?, ఎప్పుడు రిలీజ్ కాబోతుంది ? అంటూ ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు ఈ సినిమా గురించి మరో క్రేజీ అప్‌డేట్ వచ్చింది. ఈ సినిమాలో ఇద్దరు హీరోయిన్స్ ఉంటారని, వారిలో ఒక హీరోయిన్‌గా కియారా అద్వానీ నటించబోతుందని తెలుస్తోంది. బన్నీ సరసన కియారా అద్వానీ అంటే.. కాంబినేషన్ బాగుంటుంది. ఇక మరో హీరోయిన్ గా జాన్వీ కపూర్ ను తీసుకుంటారట. ఇక బన్నీ కోసం అట్లీ ఓ పవర్ ఫుల్ స్క్రిప్ట్ ను పూర్తి చేశాడని తెలుస్తోంది. మాఫియా బ్యాక్ డ్రాప్ లో ఓ డాన్ చుట్టూ ఈ కథా నేపథ్యం సాగుతుందట. ఈ సినిమా మెయిన్ కథాంశమే చాలా కొత్తగా ఉంటుందని.. మొత్తానికి బన్నీ – అట్లీ నుంచి ఓ పవర్ ఫుల్ యాక్షన్ అండ్ ఎమోషనల్ డ్రామా రాబోతుందని వార్తలు వినిపిస్తున్నాయి. అన్నట్టు సన్ పిక్చర్స్ వారు ఈ ప్రాజెక్టును నిర్మిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమా షూట్ ను స్టార్ట్ చేసే ప్లాన్ లో ఉన్నారు మేకర్స్. అట్లీ సినిమా తర్వాత బన్నీతో త్రివిక్రమ్ మూవీ ఉంటుందని తెలుస్తోంది.

## శివశక్తి అనేది ఓ పెద్ద బాధ్యత

– తమన్నా

శివశక్తిగా తమన్నా నటించిన సినిమా 'ఓదెల 2'. 'ఓదెల రైల్వేస్టేషన్'కు సీక్వెల్‌గా దర్శకుడు అశోక్ తేజ తెరకెక్కించారు. ఈ మూవీ ఈ నెల 17న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా చిత్ర బృందం వేముల వాడ రాజన్న సన్నిధిలో ఉండే శివశక్తి మహిళలతో ఇంటర్వ్యూ నిర్వహించింది. ఓ మహిళ అడిగిన ప్రశ్నకు తమన్నా ఈవిధంగా సమాధానం చెప్పారు.



### కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

# రైతుల పక్షపాత ప్రభుత్వం

ఉద్యానవన పంటలవైపు రైతులు మొగ్గుచూపాలి: కోదండరెడ్డి



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని, రైతులందరూ ధైర్యంగా ఉండాలని వ్యవసాయ, రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి అన్నారు. నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో అగ్రిహార్టికల్చర్ సోసైటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ రైతు మహోత్సవం 2025 ప్రదర్శనను ఆదివారం కోదండరెడ్డి తిలకించారు. మూడో రోజు కొనసాగుతున్న రైతు మహోత్సవంలో వందలాది మంది రైతులతోపాటు హైదరాబాద్ నగర ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులతో ముచ్చటించిన వ్యవసాయ, రైతు కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి సాగు చేసిన పంటల వివరాలను, వాతావరణ పరిస్థితులు, ప్రభుత్వ పనితీరు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతుల పక్షపాతి అని, వారిసంక్షేమం దృష్టిలో పెట్టుకొని పాలన సాగిస్తున్నారన్నారు. ఇప్పటి వరకు చేపట్టిన పథకాల్లో రైతులకు ఎక్కువగా ప్రాధాన్యత ఇచ్చిన విషయాన్నీ గుర్తుచేశారు. వ్యవసాయంలో యాంత్రికరణను జోడించాలని పురుగు మందులు, రసాయనాల వాడకం తగ్గించి పంటలు సేంద్రియ పద్ధతుల్లో సాగుచేయాలని సూచించారు. రైతులకు ఏకకంలో రూ.2 లక్షల రుణమాఫీ, సన్నాలకు క్వింటాల్‌కు రూ.500లబోనస్, రైతు భరోసా, ఆత్మీయ భరోసా లాంటి పథకాలు అన్నదాత కోసమే తీసుకువచ్చామన్నారు. భూసార పరీక్షలు చేసిన తర్వాతే దానికి తగ్గట్టుగా పంటలు సాగు చేయాలని, వాణిజ్య పంటలు కాకుండా ఎక్కువగా ఉద్యానవన పంటలవైపు రైతులు మొగ్గచూపాలని చైర్మన్ కోదండరెడ్డి రైతులకు సూచించారు.

# డిండితోనే మునుగోడు సస్యశామలం



కలిసికట్టుగా అభివృద్ధి చేసుకుందాం

ఎంఎల్‌సి, సిపిఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం

**ప్రజాపక్షం/చండూరు:** డిండి ప్రాజెకటుతోనే మునుగోడు. దేవరకొండ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని ఎంఎల్‌సి, సిపిఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. ఆదివారం చండూరులోని మార్కెట్ యార్డు ప్రాంగణంలో చండూరు మార్కెట్ కమిటీ నూతన పాలక వర్గం పదవి ప్రమాణస్వీకారానికి ముఖ్య ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి సత్యం మాట్లాడుతూ చండూరు మార్కెట్ కమిటీ నూతన పాలక వర్గానికి అభినందనలు తెలిపారు. చైర్మన్ దోటి నారాయణ, వైస్ చైర్మన్ పోలు వెంకట్‌రెడ్డి , డైరెక్టర్లు సిపిఐకి చెందిన నల్పరాజు రామలింగయ్య, బొమ్మరబోయిన మంగమ్మలకు అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ కమ్యూనిస్టు పార్టీలు ఈ పాలక మండలిలో ఉండటం చాలా సంతోషం అని అన్నారు. శాసన సభ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ మాట నిలబెట్టుకొని సిపిఐకి ఎంఎల్‌సి ఇవ్వడం పట్ల ఆ పార్టీ అధిష్టానానికి ,ఎంఎల్‌ఏ రాజగోపాల్‌రెడడికి కృతజ్ఞతలు తెలిపారు. మునుగోడు, దేవరకొండ నియోజకర్గ ప్రాంతాలు సస్యాశామలం కావాలంటే డిండి ప్రాజెక్టు ద్వారనే సాధ్యం అని అన్నారు. రాబోయే రోజుల్లో కలిసి కట్టుగా ఉండి అభివృద్ధి చేసుకుందామని అన్నారు. అనేక సంవత్సరాల నుండి ఫ్లోరైడ్ తో బాధాపడుతున్నమని 10సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో మునుగోడు ప్రాతాన్ని అధోగతి పాలు చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం డిండి ప్రాజెక్టుకు డిపిఆర్ నిర్ధారించి ప్రాజెక్టు నిర్మాణానికి 18వందల కోట్లు నిధులు కేటాయించడం జరిగిందని అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఇద్దరం కలిసి సాగునీరు వచ్చేదాక ప్రయత్నం చేద్దామని అన్నారు. డిండి ప్రాజెక్టు పూర్తి అయ్యితే మనుగోడు నియోజవర్గంలో లక్ష ఎకరాలకు సాగు నీరు అందుతుందని అన్నారు. డిండి ప్రాజెక్టు పోరాటంలో సిపిఐ పాత్ర మరువలేనిదని అన్నారు. రానున్న రోజుల్లో డిండి ప్రాజెక్టును పూర్తి చేసి మునుగోడు ప్రాంతాన్ని సస్యాశామలం చేయడానికి కలిసి పని చేద్దాం అని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఏ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బొల్గూరి నర్సింహ్మా, సిపిఐ మండల కార్యదర్శులు నర్రాజు రామలింగయ్య, చాపల శ్రీను, ఈదుల భిక్షం రెడ్డి, పల్లె యాదయ్య, బొడ్డు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొరిమి ఓవకారం, పట్టణ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దోటి వెంకటేశ్ యాదవ్, డాక్టర్ కోడి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ పోరాటం ప్రపంచానికి ఆదర్శం: సిఎం

**ప్రజాపక్షం/హైదరాబాద్:** బడుగు, బలహీన వర్గాలు, మహిళల సాధికారతకు బి.ఆర్.అంబేద్కర్ అవిశ్రాంతంగా కృషి చేశారని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కొనియాడారు. ప్రజల హక్కుల కోసం అంబేద్కర్ చేసిన పోరాటం ప్రపంచానికి ఆదర్శమని, ఆయన ఆశయాలను సాకారం చేయడానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి (ఏప్రిల్ 14న సోమవారం) సందర్భంగా అంబేద్కర్‌కు సిఎం నివాళ్లు అర్పించారు. అణగారిన వర్గాల సంక్షేమానికి అంబేద్కర్ చేసిన కృషిని ఆయన కొనియాడారు. దీర్ఘ దృష్టితో దేశ భవిష్యత్తును ఊహించి, దార్శనికతతో రాజ్యాంగాన్ని రూపొందించిన అంబేద్కర్ భావి తరాలకు స్ఫూర్తిగా నిలిచారని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కలను సాధ్యం చేసింది కూడా ఆయన రాసిన రాజ్యాంగమేనని సిఎం గుర్తుచేశారు. అంబేద్కర్ స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ వర్గాల అభ్యున్నతి కోసం కట్టుబడి పనిచేస్తోందని, దళితుల అభ్యున్నతిలో తెలంగాణ రాష్ట్రం దేశానికి మార్గదర్శకంగా నిలవాలనే లక్ష్యంగా పెట్టుకున్నామని సిఎం స్పష్టం చేశారు. అంబేద్కర్ ఆలోచనల నుంచి ప్రేరణ పొంది, ప్రజా ప్రభుత్వం ఎస్‌సి వర్గీకరణ, బిసి రిజర్వేషన్ల పెంపు వంటి కీలక నిర్ణయాలతో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. అట్టడుగు వర్గాలకు అవకాశాల కోసం అంబేద్కర్ పేరుతో నాలెడ్జ్ సెంటర్లను, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ద్వారా నాణ్యమైన విద్య, రాజీవ్ యువ శక్తి పథకం ద్వారా యువతకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామని సిఎం వివరించారు.

### ఉర్దూ భాషా, సాహిత్యం, సంస్కృతిని

# ప్రభుత్వం పరిరక్షిస్తుంది

మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి



**ప్రజాపక్షం / హైదరాబాద్ :** తెలంగాణలో ఉర్దూ భాష, సాహిత్యం, సంస్కృతిని పరిరక్షించడంతో పాటు ప్రోత్సహానికి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని చర్యలను తీసుకుంటుందని నీటిపారుదల ,పౌర సరఫరాల మంత్రి కెప్టెన్ ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మల్లెపల్లిలోని అన్వర్‌ఉల్‌ఉలూమ్ కళాశాలలో శనివారం అన్వర్‌ఉల్‌ఉలూమ్ ఎడ్యుకేషనల్ అసోసియేషన్ నిర్వహించిన 8వ నవాబ్ షా ఆలం ఖాన్ స్మారకోత్సవ కార్యక్రమంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఉర్దూ భాషా. సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడటానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, 'ప్రత్యేక నియామక డ్రైవ్ ద్వారా అన్ని ఉర్దూ ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయనున్నమన్నారు. ఉర్దూకు పూర్తి గౌరవం, గుర్తింపు సంస్థాగత మద్దతు ఇవ్వడానికి మా ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని తెలిపారు. ఉర్దూ భాషతో తనకున్న వ్యక్తిగత బంధాన్ని గుర్తు చేసుకుంటూ తను హైదరాబాద్ పాత నగరంలో జన్మించానని, నా తల్లిదండ్రులు పూర్తిగా ఉర్దూ మాధ్యమంలో చదువుకున్నారని వారు ఇంట్లో ఆ భాషనే మాట్లాడే వారని, ఉర్దూ తన పెంపకం, నా భావోద్వేగాలు, తన సంస్కృతికి ప్రతీక అని చెప్పారు.

ఉర్దూ భాషను ప్రోత్సహించడానికి అన్వర్‌ఉల్‌ఉలూమ్ ఎడ్యుకేషనల్ అసోసియేషన్ వార్షిక ముషైరాను నిరంతరం నిర్వహిస్తుండడం ప్రశంసనీయమన్నారు. ఇది హైదరాబాద్ స్ఫూర్తిని సజీవంగా ఉంచే గొప్ప సాంస్కృతిక లక్ష్యం అని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు.






### వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా

# ముస్లిం సంఘాల భారీ ర్యాలీ

**ప్రజాపక్షం/హైదరాబాద్:** ఇటీవల కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో చట్టం చేసిన వక్ఫ్ బిల్లును దేశవ్యాప్తంగా ముస్లింలు, ముస్లిం సంఘాలు వ్యతిరేకిస్తున్నాయి. ఇందులో భాగంగా ఆదివారం మధ్యాహ్నం హైదరాబాద్ ముస్లిం సంఘాలు భారీ ర్యాలీ నిర్వహించాయి. ఈ భారీ ర్యాలీ హిమాయత్ నగర్, లిబర్టీ మీదుగా ట్యాంక్ బండ్ మీదుగా కొనసాగింది. అక్కడి నుంచి అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకొని భారీ ధర్నా నిర్వహించారు.ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద వక్ఫ్ బోర్డు బిల్లుకు వ్యతిరేకంగా ముస్లిం సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షకు టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపి ఇమ్రాన్ మసూద్ , ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్ల హుస్సేన్, టిజిఎంఆర్ఇఐఎస్ చైర్మెన్ ఫయిం ఖురేషి, మైనార్టీ ఫైనాన్స్ చైర్మెన్ ఒబెదుల్లా కొత్వాల్, హెచ్ కమిటీ చైర్మెన్ సయ్యద్ కుష్రవ్ పాషా,ఫుడ్ కార్పొరేషన్ చైర్మెన్ ఫయిం, షేక్ అక్బర్, ఉస్మాన్ హల్ అజ్రీలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. వక్ఫ్ చట్టంతో వక్ఫ్ ఆస్తులను నాశనం చేయడానికి, వక్ఫ్ ఆస్తులను హిందూ సంఘాలకు కట్టబెట్టడానికి మోడీ కుట్ర చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.వెంటనే ఈ బిల్లును విరమించుకోవాలని వారు డిమాండ్ చేశారు. అయితే కేంద్రం తీసుకొచ్చిన ఈ చట్టానికి వ్యతిరేకంగా ఇప్పటికే కేరళ, తమిళనాడు, కర్ణాటక, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా బెంగాల్ లో జరుగుతున్న నిరసనలు హింసాకాండకు దారితీయగా... కేంద్ర బలగాలతో పరిస్థితులను అదుపు చేయాలని కలకత్తా హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at D.No 1- 6-75, Suravaram Venkataram Reddy Bhavan, Subhashnagar, Mahabubnagar - 509001, Telangana State, RNI TELTEL /2018/76758 **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com